# మౌలానా ఆజాద్ చరిత్రము

(ఆయన జీవితకథ, సిద్ధాంతాలు, సాంఘికమైత్రి
జాతీయోద్యమకృషి సహా)

కో॥ శఠకోపం.

ప్రకాశకుడు :
కో॥ శఠకోపం, వకీలు, కాకినాడ.

2 వ ముద్రణ
1948 సం॥

కాకినాడ ముద్రాక్షరశాల
కాకినాడ.

వెల రూపాయి.

# పీఠిక.

మౌలానా ఆజాదు మహాపురుషులలో నొకడు. సాంఘికప్రేమయు శాంతత్వమును ఉదారధార్మికతయు ఆయనలో మూర్తీభవించినవి.

ఈయన చేసిన జాతీయసేవ అపారము. 25 ఏండ్ల క్రిందనే జాతీయమహాసభ కధ్యక్షు డాయెను. అప్పటినుండి కాంగ్రెసు కార్యసమితి సభ్యుడు, రాజ్యపుకర్ణధారులలో నొకరు; గాంధీమహాత్ముడు మన కిచ్చిన అంత్యసందేశమగు సాంఘికసఖ్యము నమలుజరుపుట కీయన కంకణం కట్టుకొన్నాడు. ఈయన జీవితమంతయు, జాతీయతకు హిందూ ముస్లిం మైత్రికి తార్కాణము.

బహుమతయుతమగు భారతరాజ్యంలో సంఘర్షం పోగొట్టి పరస్పరమైత్రి స్థాపించుటలు, ధార్మికసమన్వయం జరిగించుటకు, భారతరాజ్యమునొకకు సత్వరప్రగతి గల్గించుటకును ఆయన చాల సహాకారి. భారతవిద్యామంత్రి, కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు త్రిమూర్తులలో నొకడు, రాజ్యాంగనిర్మాణ పరిషత్తులో ప్రముఖుడు, స్వాతంత్ర్యసంపాదకులలో నొకడు అగు ఆజాదుగారు ఈ కష్టార్జితమగు 'ఆజాదీ'ని నిల్పుకొని వృద్ధిపొందుటకును మనకు మార్గదర్శకు డగును. గాంధిమహాత్మ పాలించిన రాజ్యద్వయసమ్మేళనద్వారా మరల అఖండ భారతరాజ్యస్థాపనకును ఆయన సహాకారి యగును

1940 సం॥లో ఈయన మరల కాంగ్రెసు అధ్యక్షు లైనప్పుడు ఈయన చరిత్ర ఆంధ్రంలో వ్రాసితిని. దాదాపు ఆ రేండ్ల క్లిష్టకాలలో 'సదారత్' వహించిన ఈ మహనీయునిదరిమిలా జాతీయసేవనుగూడ చేర్చి, సవరించి వృద్ధిచేసినాను. హిందూ మహమ్మదీయులకు తక్కిన 'అల్పసంఖ్యాకులకును' ఈయన జీవితప్రవృత్తి అనుసరణీయము.

ఆంధ్రులో ఇట్టి వీరాగ్రణి జీవితచరిత్ర పాఠకుల ఆమోదంపొందగలదని ఆశించుచున్నాను.

కాకినాడ }
25-3-48 }

కొ॥ శరకోపం

# విషయసూచిక.


| విషయం. | | | పుటసంఖ్య. |
|---|---|---|---|
| 1. ఆజాద్ వంశము | ... | ... | 1 |
| 2. బాల్యం | ... | ... | 4 |
| 3. సాహిత్యకృషి | ... | ... | 5 |
| 4. కైరో విశ్వవిద్యాలయం | ... | ... | 8 |
| 5. జాతీయోత్సాహం | ... | ... | 9 |
| 6. రాజకీయరంగం | ... | ... | 12 |
| 7. అల్ హిలాలు | ... | ... | 16 |
| 8. ఖిలాఫతు ఉద్యమం | ... | ... | 22 |
| 9. అసహాయోద్యమం | ... | ... | 24 |
| 10. ఢిల్లీ కాంగ్రెసు అధ్యక్షత | ... | ... | 29 |
| 11. సత్యాగ్రహము, జైలు | ... | ... | 32 |
| 12. కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు | | ... | 38 |
| 13. యుద్ధారంభం | ... | ... | 43 |
| 14 రాష్ట్రపతిత్వం | ... | ... | 48 |
| 15. రామగఢ్ కాంగ్రెసు | ... | ... | 51 |
| 16. అధ్యక్షవక్తృత | ... | ... | 58 |
| 17. సంఘర్షం | ... | ... | 71 |
| 18. అఖరుజైలు నివాసం | ... | ... | 80 |
| 19. విడుదల | ... | ... | 82 |
| 20. రాజీసంప్రతింపులు | ... | ... | 84 |

| | | | |
|---|---|---|---|
| తాత్కాలికప్రభుత్వం | ... | ... | 90 |
| విభజనప్రాప్తి | ... | ... | 96 |
| స్వతంత్రప్రభుత్వం | ... | ... | 98 |
| విద్యామంత్రిత్వం | ... | ... | 101 |
| ఆజాదు తత్వం, వ్యక్తిత్వం | ... | ... | 107 |
| ఆజాదు, జిన్నా | ... | ... | 109 |
| జాతీయసేవ | ... | ... | 116 |
| ధార్మిక సేవ | ... | ... | 119 |
| రాజకీయదృక్పథం. | ... | ... | 123 |



మౌలానా ఆజాద్ రామగఢ్‌లో పటేలు, కృపళానీ,

రాజేంద్రప్రసాదుగార్లతో.

# సారే జహాఁన్ సే అచ్ఛా హిందోస్తాన్ హమారా.

సారే జహాఁన్ సే అచ్ఛా హిందోస్తాన్ హమారా
హమ్ బుల్ బులే హైఁ ఉస్కీ, వహ్ బోస్తాన్ హమారా
గురబత్ మేఁ హో అగర్ హమ్ రహతా హై దిల్ వతన్ మేఁ
సమఝో వహీం హమే భీ దిల్ హో జహాఁ హమారా
పరబత్ వో సబసే ఊంచా హమసాయా ఆసమాన్ కా
వో సంతరీ హమారా, వో పాసబాం హమారా
గోదీ మేఁ ఖేలతీ హైఁ ఉస్కీ హజారో నదియాం
గుల్‌శన్ హై జిస్కే దమ్ సే రశ్కే జినా హమారా
అయ్ ఆబరోదే గంగా! వో దిన్ హై యాద్ తుఝకో
ఉతరా తేరే కినారే జబ్ కారవాన్ హమారా
మజహాబ్ నహీం సిఖాతా ఆపస్ మే వైర్ రఖనా
హిందీ హైఁ హామ్, వతన్ హై హిందోస్తాన్ హమారా
యునానో, మిసరో రూమా, సబ్ మిట్ గయే జహాఁ సే
అబ్ తక్ మగర్ హై బాకీ నామో నిశాం హమారా
కుఛ్ బాత్ హై కీ హస్తీ మిటతీ నహీం హమారీ
సదియోం రహా హై దుశ్మన్ ద్వారే జమా హమారా
ఇక్ బాల్ ! కోయి మహరమ్ అపనా నహీం జహాఁ మే
మాలూమ్ క్యా కిసీ కో దర్ద్ నిహాం హమారా।

— డాక్టరు మహమ్మద్ ఇక్‌బాల్.



# ఆజాద్ వంశము.

"ఆజాద్" అనగా (హిందీలో) స్వతంత్రుడు. ఈయన పూర్వీకులందరూ "ఉలేమాలు", అనగా ముస్లింధర్మ శాస్త్రములందు విద్వాంసులు. వీరు హిందువుల ఋషులవలె ముస్లిములలో చాల ఆదరపాత్రులై యుండిరి. వీరు 'షేక్' శాఖీయులు; అనగా హిందువులలో పూర్వపు బ్రాహ్మణుల వంటి వారు.

వీరిలో షేక్ 'జమాలుద్దీన్' (ఢిల్లీ వాసి) అరబ్బీ పారసీలలో ఉద్దండ పండితుడే గాక ముస్లిం ధార్మికాచార్యుడుగ నుండెను. ఈయన రచనలలో కొన్ని నేటికిని ముస్లింలోకమంతటికి ప్రమాణములు. ఆయన (16 వ శతాబ్దిలో) అక్బరు చక్రవర్తి కాస్థానపండితుడు. అక్బరు మొగలు చక్రవర్తులందరిలో చాల ఘనుడు ఉదారుడు, ధీరుడు హిందూ ముస్లిం సఖ్యమునకు, సాంఘికోన్నతికిని ఆయన యెంతో కృషిచేసి, భారతీయైక్యమునకు పునాదివేసెను కాని, ముస్లింమత విషయాలలో అక్బరునే సర్వాధికారిగ ఒప్పుకొంటూ (అక్బరు సంతుష్టికై) ముస్లింప్రముఖు లప్పుడొక దస్తావేజు వ్రాసి సంతకం చేసిరి. అందుపై షేక్ జమాలుద్దీనుమాత్రం దస్కతుచేయ నిరాకరించెను. ఆయన అక్బరుతో పరస్పర ప్రేమయే. కాని, భౌతికాధికారి యోగ్యుడైనను ధార్మికాధిపత్యం వహించుట సవ్యం కాదని ఆయన భావన

అట్లు కలతనేర్పడి జమాలుద్దీనుగారీ దేశమును విడచి అరేబియాకు వెళ్ళిరి; ఆయన సంతతిలోని షేక్ మహమ్మదు గారు ముస్లింమతపు సూఫీ (వేదాంతరీతిది) సిద్ధాంతమందు గొప్ప విద్వాంసుడై, జహంగీరు చక్రవర్తి ఆస్థానపండితుడై ఖ్యాతిగాంచెను. కాని, ఈయనయు స్వతంత్రుడే; ముస్లిము లందరూ, హిందువులు సాష్టాంగంగా పడినట్లు ప్రార్థన సమయం లో మోకాళ్ళు నేలకంటునట్లువంగి, ఈశ్వరుని ధ్యానింతురు; జహంగీరు చక్రవర్తికి సభాస్థానములో ముస్లింలందరు అట్లే మోకరించి నమస్కరించవలెనని దర్బారుప్రముఖులుకొందరు ప్రచారం చేయగా, చాలమంది సమ్మతించిరి. కాని, అట్టి వందనము దేవునికేగాని, ఎంతటివాడైనను నరునికి కూడదని చెప్పి, షేక్ మహమ్మదు అట్లు మొక్కుటకు నిరాకరించెను. ఇది ప్రభుధిక్కరణగ భావించి, ఆయనకు నాలుగేండ్లు శిక్ష వేసి గ్వాలియరు కోటలో బంధించెను. ఇట్లు "అజాదు" పూర్వీకులును స్వాతంత్ర్యప్రియులై సత్యాగ్రహపరులైరి; కనుక, వారు మరల మొగలు చక్రవర్తుల నుండి గౌరవము పొందుచునే యుండిరి. వారి ప్రతిభ, ధార్మికత అట్టివి.

ఆజాదు తండ్రి 'మౌలానా ఖైరుద్దీను" కూడ విద్వాంసుడు, ధర్మగురువును, సూఫీ. ఆయనకు మనదేశమందన్నిదిశలనేగాక యితర ముస్లిందేశాలలోను వేలకొలది శిష్యులుండిరి. ఆయన అరబ్బీ పారసీలలో చాల గ్రంథములు రచించెను.

కాని ఆయన సాధువు, మితభాషి, నిరాడంబరుడు. యేకాంత ప్రియుడునై ఢిల్లీలో ఋషివలె ఆశ్రమమేర్పర్చుకొనియుండెను

ఈస్థితిలో 1857 సం॥లో బ్రిటీషు కంపెనీ వారిపైన సిపాయిల యుద్ధము సాగినది. అందులో కొందరు విప్లవకారులు మొదట కొంత హింసాచర్యలు చేసిరి; కాని, పిమ్మట బ్రిటిషు వారంతకు పదిరెట్లు ఘాతుకచర్య సాగించుటేగాక, ఢిల్లీలో నిరపరాధులైన శాంతపౌరులను వేలకొలదిగ చంపి, ఆస్తులు దోచుకొని, అక్కడి సంఘజీవనమును దుస్సహముగ జేసిరి. ఈదారుణమును చూడలేక, ఖైరుద్దీను గారి దేశమును వదలి అప్పుడు పశ్చిమయాత్ర వెళ్ళిరి.

మౌలానా ఖైరుద్దీను ముస్లింధర్మము లోను అరబిక్కు వాఙ్మయము లోను ప్రఖ్యాత పండితుడు; కనుక, ఆయన నప్పటి ముస్లింరాజ్యాలలో ప్రధానముగు టర్కీ సుల్తానుగారు వెంటనే తమ యాస్థాన విద్వాంసుడుగ జేసుకొనిరి. ఇట్లు తురుష్క రాజధాని కాన్స్టాంటినోపిలులో కొంతకాలముండి ముస్లిమతం గూర్చి కొన్ని ప్రమాణగ్రంథముల ఖైరుద్దీనుగారు వ్రాసిరి. కాని, ఆ స్వేచ్ఛాపరుడు త్వరలో రాజాశ్రియం వదలి అరేబియా చేరెను. అక్కడ అరబు వాఙ్మయమును వృద్ధిచేయుటే గాక, ప్రజాసామాన్యపు క్షేమకార్యముల జేసెను. ముస్లింలోకమంతటి ధార్మికరాజధాని, అరేబియా ముఖ్యనగరము నగు "మెక్కా"కు మంచి జలవసతినిచ్చు గొప్ప కాలువ నాయన

11 లక్షల రూపాయలతో స్వయంగా 1872 సం॥లో పునరుద్ధ రింప జేసెను.

భారతదేశంలో తుది మొగలు రాజులకు విద్యామంత్రిగ నుండిన విద్వాంసుడు మౌలానా మునవరుద్దీనుగారును ఇక్లే బ్రిటిషు ఆధిపత్యాన్ని హెచ్చి, మాతృదేశపు స్వాతంత్ర్యము హరించెనని ఖిన్నుండై, అరేబియాకు సకుటుంబముగా వెళ్ళెను ఈయన కుటుంబములోను అందరూ గొప్ప విద్వాంసులే. ఈయనకొమార్తె విదుషీమణి. ఆమె నరేబియాలో మౌలానా ఖైరుద్దీను వివాహమాడెను. ఈ విద్వదంపతులకు మక్కా క్షేత్రములో 1888 సం॥లో మన అబుల్ కలాం జనించెను.

---

## బాల్యం.

"ఆజాద్" అసలు పేరు అహమ్మద్ అబుల్ కలాం. ముస్లిం మతస్థాపకుడగు మహమ్మదు జెహో యను జతిలో మక్కాలో జనించి ఆయనాగరిక జనుల నాగరికుల జేసి, వారి కైకమత్యం, ధార్మికత, ప్రేమ, భావం, పౌరుషం, కార్యదీక్ష గల్గించి, అరేబియా లోనే మృతినొందెను. ముస్లింమతపు వేద మగు 'కురాను' దాని ముఖ్య వ్యాఖ్యాదులును అరబ్బీలో నున్నవి. (హిందూమత మూలగ్రంథాలు సంస్కృతములో నున్నట్లే). కనుక, ముస్లిములకు "అరబ్బీ" పవిత్రభాష యైనది. మరియు, మక్కా ముస్లిములందరికి తీర్థయాత్రాస్థల మైనది.

అబుల్ కలాంబాల్య మిల్లు మక్కా ప్రాంతంలో గడచినది. అతనికి పాండిత్యము ధార్మికవిజ్ఞానమును వారసత్వపు పరంపరగ లభించినవి. తల్లిదండ్రులవలె మేధావి, శ్రద్ధాపరుడు గూడ, కనుక, అతడు తల్లిభాష అరబ్బిలో తండ్రిభాష ఉర్దులో గూడ పదేండ్లలోనే మంచి విద్వాంసుడాయెను. ఉర్దూకు అరబ్బీసంబంధము ఆధునికాంధ్రముకు సంస్కృతంతో సంబంధమువంటిది. ఇంతలో బొంబాయి, కలకత్తావగైరాల నుండి యాత్రకు వెళ్లిన ముస్లింశిష్యులు తండ్రిగారి వేలకొలది శిష్య బృందముల నుద్ధరించుటకు మరల భారతదేశంరమ్మని ప్రార్థించగా, ఖైరుద్దీను సకుటుంబంగా మరలవచ్చి 1898 సంIIలో కలకత్తాలో వాసమేర్పరచుకొనెను. అనుయాయులనురాగంతో ఆదరము చూపుచుండిరి.

---

## సాహిత్యకృషి

బాల్యమునుండి అబుల్ కలాం ప్రతిభతో ఉర్దూలో చక్కనిగీతములను పద్యములను వ్యాసములను వ్రాయుచు ఆయాపత్రికలకు పంపుచుండెను. వాటి శైలిపటుత్వం, భావోన్నతి, అర్థగాంభీర్యం గమనించి, కలకత్తా, అలీఘర్, లాహూరు మున్నగు ఉర్దూకేంద్రాలలో విద్వాంసులు మెచ్చుకొని, ప్రసిద్ధ పత్రికలలో వాటినిపరిమరించిరి. అతడు వాటిని తన అసలు

పేరుతోగాక, ఆజాద్ (=స్వతంత్రుడు) అను మారుపేరుతో పంపుచుండెను. అప్పటినుండి ఆయనకు 'ఆజాద్' అనుపేరు వచ్చినది. అతడాశుకవిత్వంలో సమస్యా పూరణలోను దిట్ట యగు బాలుడనియు పేరొందెను. 14 ఏండ్లవయస్సునే పత్రికల ప్రచురణమారంభించి, త్వరలో 1902 నుండి అసనుల్ సిద్క్ అనుపేరుతో స్వయంగా గొప్పమాసపత్రికను ఆతడు సాగించెను. అందులో ఇతర యువకవుల రచనలకు ప్రోత్సాహమిచ్చెను, సాహిత్య, ధార్మిక, సంస్కృతివిషయములగూర్చి కూలంకష చర్చతో వ్యాసములను విమర్శలను తాను వ్రాయుచుండెను. పాదపూరణలలో ఆశుకవిత్వంలోను, పేరుగనెను. ఆసమస్యా పూరణము ఆయనవ్యాసములు పాండిత్యభరితములు, ఉదారములు; శైలిపటుత్వము, ఓజోవంతము, భావగర్భితము; ధోరణి స్వతంత్రము; మౌలానా శిబ్లివంటి మహావిద్వాంసులతోను ఆయనపత్రికలలో చక్కని సాహిత్యచర్చల జేయుచుండెను. ఉర్దూలో సిద్ధహస్తులైన ఖ్యాత విద్వాంసులు వృద్ధకవులును 'ఆజాదు'గారి ఉన్నతాదర్శపు సాహసవిమర్శలకు గురియైరి; ధార్మికాది చర్చలలోను ఆయన గంభీరపాండిత్యమునకు పటువగు హేతువాదమునకు ప్రత్యర్థులు చకితులైరి. ఇట్లు 'ఆజాదు' ఉర్దూవాఙ్మయ ప్రపంచంలో, 1904 సం నాటికి ప్రముఖుడైనాడు; కలకత్తాప్రాంతపు ఉర్దూవిద్వద్గోష్టిలో ఆయనకు ముఖ్యస్థానమిచ్చుచుండిరి.

సుప్రసిద్ధ ఉర్దూకవి 'హాలీ'గారు సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్' జీవితచరిత్ర నప్పుడు ప్రచురించి, విఖ్యాతపత్రికయని 'లిసానుల్ సిదీక్'కుకు విమర్శకంపిరి; అప్పటికీగ్రంధము నితరపత్రికలలో విద్వాంసులు వేనోళ్ల పొగడిరి. కాని, ఈపత్రికలో ఆజాదుగారి, ఉన్నతాదర్శపు స్వతంత్రవిమర్శనుగని అందరూ తెల్లబోయిరి. (ఈ అహమ్మద్ ఖానుగారినిగూర్చి ముందు గమనింతుము). లాహోరు పంజాబుకు ముఖ్యనగరము, ముస్లింప్రాబల్యపుకేంద్రము. 'అక్కడ ముస్లింసంస్కృతికి ముఖ్యపోషకసంస్థ (హిందువుల భారతధర్మమహామండలివంటిది) వార్షికసభ 1904 సాలాఖరున జరిగినది. 'అసానుల్ సిదీక్' సంపాదకునికి ప్రత్యేకాహ్వానమువచ్చెను. సమావేశ మారంభించినది; ఉర్దూలో కవిశిరోమణిహాలి గద్యనిర్మాత నాజిర్ అహమ్మద్, ప్రకాండపండితుడు తత్త్వజ్ఞుడగు ఇక్బాలు ఇట్టి ఉద్దాయుగప్రముఖులా సభావేదికపై హాజరైరి. అప్పుడు 'మతముకు తార్కికాధారము' అనువిషయమునుగూర్చి ప్రసంగించుటకు 'ఆజాదు'ను పిల్చిరి. ఒకమూలనుండి 16 ఏండ్లబాలుడువచ్చెను. మొదట ఆతను ఆజాదుగారికొడుకనుకొనిరి. కాని ఆతడుపన్యాసమారంభించగా, అందరూ వెలవెలబోయిరి. ఈశ్వరాస్తిత్వము, జీవేశ్వరులసంబంధము, విశ్వసృష్టి, ఈశ్వరకర్తృత్వము, భక్తిజ్ఞానముల సంబంధము; గూర్చి శాస్త్రకారికల నుదహరించి ఆజాదు కార్యకారణచర్యతో నిరూపించుచు పాం

డిత్య మెలుకు అద్భుతాశ్చర్యాలనిచ్చెను. అంతటితో ప్రముఖ విద్వాంసులందరును విభ్రాంతులై, ఆపుట్టుజన్మసిద్ధముగా, ఇట్టి బాల్యప్రతిభ నెక్కడను చూడలేదని ప్రశంసించిరి. శంకర, రామతీర్థ, వివేకానంద, ఠాగూరు, రామానుజం, ఇత్యాదులకును బాల్యప్రతిభ యుండెను గదా! మౌలానాశిబ్లి, సర్ అబ్దుల్ ఖాదరు మున్నగు ఉన్నత విద్వాంసులందరూ ఆజాదు రచనలు మెప్పుతో తమ పత్రికలలో ప్రచురించసాగిరి.

---

## కైరో విశ్వవిద్యాలయం.

కాని, ఆజాదు గురించి తండ్రిగారికి ఇంకను తృప్తి కాలేదు. 'ఫత్తాహిద్ హ్యాత్ హరాజయున్' కదా! కనుక ఆయన కొడుకు పాండిత్యమింకను పూర్తి చేయదలచెను. ముస్లిం లోకమందంతట భారీ కవిద్యాకేంద్రము మిశ్రి (= ఈజిప్టు) దేశపురాజధానియగు 'కైరో'పురమందున్నది. అది, మనప్రాచీన దేశపు తక్షశిల, నలాందా, కాశీలవలె, విద్వాంసులకావాసముగ పేరొందినది అందలి 'అల్ అజ్హర్' విశ్వవిద్యాలయమును ఖైరుద్దీను స్వంతఖర్చుతో నిజపుత్రుని బంపెను అందు 1905లో చేరె. బాలుడగు ఆజాదు రెండేండ్లలోనే ఇతరులు పదేండ్లలో చదువు ఉన్నతవిద్యనంతను పూర్తిచేసి, ప్రముఖులతో చర్చలుసాగించుచు తనగురువులనుగూడ ఆశ్చ

ర్యపరవశులజేసెను; అరబ్బిభాషద్వారా సకలశాస్త్రముల నక్కడనేర్చెను, అక్కడి ప్రణాళికప్రకారం ధార్మికతత్వతర్క శాస్త్రముల కెక్కువప్రాముఖ్యమున్నది; అప్పుడందులో పూర్ణ పండితుడై, పరిశోధనతో చారిత్రికవిశేషములను సంప్రదాయ ములనుగూడ అబుల్‌కలాం పూర్తిగ అవగాహనచేసుకొని, ఆయధికారులను తనచర్చలతో మెప్పించెను. ఇట్లు విద్యాద్బి రుదం 2 ఏండ్లలోనేపొంది, ఆబాలసరస్వతి అంతటటర్కీ, పర్షి యామున్నగు ముస్లిందేశాలలో తిరిగి, 'స్నాతకు'డై, ప్రముఖుల పరిచయంచేసుకొని, స్వదేశముచేరెను. ఈజిప్టు ఇత్యాదులలోను వార్తాపత్రికలుగూడ పఠించుచు, లోకజ్ఞానంగూడకల్గించుకొని తానుస్వయంగా పత్రికలకు వ్రాయుచుండెను. ఈజిప్టు ఇత్యా దుల స్వాతంత్ర్యమును బ్రిటిషుసామ్రాజ్యవాదరరికట్టుట, క్రియలో ఆర్థికంగాను, రాజకీయంగాను, బ్రిటిషువారాదేశా లను పీడించుచుం ట, దేశస్వాతంత్ర్యముకై, అక్కడి ప్రజానాయకులుజరుపు కృషినిగూడ పరిశీలించి, 1907 సాలుకు ఆజాదు స్వదేశం చేరుకొనెను.

---

## 5 జాతీయోత్సాహం.

1905 ఆఖరుకు రష్యా జపానుయుద్ధము పూర్తియైనది. జపాను విజయముతో, వైస్రాయి కర్జనుగారి "వంగభంగం"

తో, నౌరోజీ అధ్యక్షతను కలకత్తా కాంగ్రెసుతో, మనదేశములో ఆశాంతి జాతీయోత్సాహము నేర్పడినవి. అప్పటికీ దేశపు రాజధాని కలకత్తా. అది యీ అశాంతికి, ఆందోళనకు బ్రిటిషువారిపైన ద్వేషజ్వాలలకును కేంద్రమయినది. యూరపు యువకుల అరాజకతత్వ మీ దేశమునకును వ్యాపించినది. "మన బంధకారకులు బ్రిటిషు అధికారులు, వారి అనుచరులును; కనుక వారిని హత్యచేస్తే దాస్యమోక్షము కలుగును." అని, అందుకు యువక విప్లవకరులు రహస్యచర్యలారంభించిరి; పోలీసుల పిస్తోలులను, రివాల్వరులను హరించిరి; దుర్గకూటములలో బాంబు ఫాక్టరీలు పెట్టిరి; యువకులను చేరదీసి ఉద్రేకం కల్గించిరి. (1857 వ నాటి) సిపాయి విప్లవమునకు స్వర్ణజయంతియగు 1907 లో 'మారో ఫరంగీకో!' అను రహస్య నినాదములు ప్రసరించినవి. స్వాతంత్ర్యాకాంక్షి అబుల్ కలాం 19 ఏండ్ల కుమారంలో యీ క్రాంతితత్వముతో ప్రభావితుడాయెను. ఆకుట్రదారులతో యీయనకు స్నేహ సంభాషణ లేర్పడినవి. విప్లవతత్వంలో హిందూస్థానముకు దాస్యపు విముక్తి కావలెనని తహతహ; కాని అందుకు బాంబు పిస్తోలుపద్ధతి సాధకమగునా? అని సందేహము.

అప్పటికి దేశంలో మితవాదులు జాతీయవాదులమధ్య సూరతు కాంగ్రెసు (1907 డిశెంబరు)లో చీలిక గల్గినది. 1908 నుండి బ్రిటిషుసర్కారు మితవాదులను చేరదీసి తిలకు మున్నగు

'అతివాదు' లను అణచసాగిరి. కాక, 'మంత్రాలవల్ల చింతకాయలు రాలవు'. వట్టి తీవ్రోపన్యాసాలతో స్వరాజ్యము రాదు. అప్పటికి గాంధిమహాత్ముడింకను దక్షిణాఫ్రికాలో నుండెను. అహింసాసిద్ధాంతమింకను రాజకీయరంగమునకురాలేదు. అయితే హత్యాపద్ధతివల్ల కొందరు బ్రిటిషువారిని కొట్టినను, సాహసులై, ఖండాంతరాలలోను పాదుకొనుచున్న బ్రిటిషువారు భీతులై వదలుదురా? అని ఆజాదు హృదయములో ఆందోళన కలిగినది. ఈలోగా సర్కారు 'పత్తేదారు' గూఢచారులు లోలోన యీ క్రాంతిపరులతో స్నేహానటన చేసి, అనుభవం లేని ఉద్రేకపరులగు యువక సంఘముల మోసగించి, వారి కుట్రల గనిపెట్టిరి. వెంటనే పోలీసు లీవిప్లవనాయకుల నరెస్టు చేసి, రహస్యపు ఉత్తరాలు, బాంబులఫాక్టరి, ఆయుధాలను బాడ పట్టుకోసాగిరి. కలకత్తాలో అరవిందాది విద్వాంసులు అరెస్టు అయిరి. తుదకు విముదలయైనను, ఆయన యీ రణరంగము విడచి, పుదుకోటలో ఆధ్యాత్మికకృషి దీక్షితుడాయెను. మౌలానా ఆజాదును బ్రిటిషుపోలీసు లనుమానించి గూఢచారుల నిఘాపెట్టిరి. కాని, ఆయన నప్పుడరెస్టుచేయుటకాధారము దొరకలేదు. ఈ బాంబుపద్ధతి ఫలప్రదము కాదని గ్రహించి, ఆజాదు ఆ విప్లవకారులతో సంబంధము వదలుకొనెను, యువకుడైనను భక్తుడు నిదానంగల విద్వాంసుడు, కనుక ప్రజాక్షేమకరమగు కార్యక్రమమే కోరెను. ఈస్థితిలో 1908 సం॥

ఆఖరున తండ్రి ఖైరుద్దీను మరణించెను. ఇక తానే కుటుంబపు పెద్ద; ముస్లిముల ఆచార్యుడు; వేలకొలది శిష్యబృందము; వారు తండ్రివలె తానును అనువంశిక గురువుగ తమ్ము నేలుకొమ్మని ప్రార్థించిరి. శిష్యపరిపాలన ఖ్యాతి గౌరవకరము, ప్రమాదము లేనిది, ద్రవ్యలబ్ధికరము, శాంతిజీవితకరమును. కాని, ఆజాదు వాటిని కోరలేదు. అప్పటికే తాను గొప్ప "మౌలానా" యే గాక, ఇమాం (అనగా గొప్పమసీదుల ముఖ్య స్థానాచార్యుడు) ఇంకను ముస్లిం ధార్మికరంగంలో నిస్సందేహంగా అద్వితీయుడగు అధికారికావచ్చు. కాని ఆజాదు ఆపేరుప్రతిష్ఠలకు ప్రాకులాడక, పదవీవ్యామోహం వదలుకొని, ముస్లిములకు ఉన్నతమగు ధార్మికసేవ చేయుచునే జాతీయసేవను చేయదొడగెను. బ్రిటిషువారు ముస్లిం 'జోహుకుము'లు పెట్టినఆశలకు లోబడక, దీక్షతో జాతీయసేవకే జీవిత మర్పింపదొడగెను. ఈ బాల విద్వాంసుని ఔదార్యఘునతలవల్ల కౌమారంలోనే "అమీర్-ఏ-హింద్" అని ఆయనకు బిరుదేర్పడెను.

---

## 6 రాజకీయరంగం.

తండ్రికాలలలో ఇంగ్లీషు నేర్వకున్నను, ప్రస్తుతకాలములో ఆంగ్లపరిజ్ఞాన మవసరమని కనిపెట్టి, మన యువకుడు ఇంటివద్ద స్వయంకృషితోనే ఇంగ్లీషు నేర్చుకొనెను; కాని, టాగూరు వలె మాతృభాషద్వారానే భాషా జాతీయసేవలు

జేసెను. అయితే టాగూరు బాంబుతత్వమును ప్రతిఘటించి, అప్పుడు సాహిత్యరచనలో నేమగ్నుడైతే, ఆజాదు క్రమముగా శుద్ధసాహిత్యమునుండిమరలి, జాతీయరణరంగమందే నిమగ్నుడై, తన లేఖినిని శస్త్రముగ వినియోగించెను.

మనజాతీయోద్యమము నణచుటకు మనలో విభేదాలు హెచ్చించుటకు బ్రిటిషు అధికారులప్పుడు గట్టిగాపూనుకొనిరి. బెంగాలు విభజించి, ముస్లిములకు ప్రత్యేక సౌకర్యాలచ్చిరి. మనరాజ్యాంగంలో కొత్తసంస్కరణలని కొన్నిశాసనసభ లేర్పర్చి, అందుల ప్రజాప్రతినిధుల యెన్నికలో హిందూవోటరులే ఎన్నుకొను హిందూప్రతినిధులు, ముసింవోటరులే ఎన్నుకొను ముస్లిప్రతినిధులు నుండునట్లు, సాంఘికభేదంద్వారా ప్రత్యేకప్రాతినిధ్యంపెట్టిరి. ఈపాచిక బాగుగపారి, సాంఘిక విభేదాలు పెరుగుచుండెను ముస్లింసంఘంలో తనకర్తవ్యమును అబుల్ కలాం నిర్ణయించుకోవలె. అప్పటి ముస్లిముల పూర్వస్థితినిక్కడ గ్రహింపవలె. హిందువులలోవలె ముస్లిములలోగూడ మధ్యకాలమందు అనేక దురాచారములు వ్యాపించినవి. వాటినికొందరు శాస్త్రగ్రంథముల అపార్థాలతో సమర్థించిరి; సంస్కర్తల నాయకుడు సర్ సయ్యద్ అహమ్మదు (మనలో రామమోహనదయానంద వీరేశలింగంగార్లవలె) సంఘసంస్కరణకు విద్యావ్యాప్తికి కృషిచేసెను; ముస్లింసంఘమును బ్రిటిషువారి కాప్తులుగను, రాజభక్తులుగను ఆయన

తయారుజేయబూనెను, ముస్లిములందరు ఆంగ్లవిద్య ఆంగ్లా చారాలు నేర్చి, బ్రిటిషు అభిమానులు కాగోరెను. "హిందువులు విరోధులు, బ్రిషువారే మనమిత్రులు, వారిసాయంతోనే ముస్లింసంఘము వృద్ధికావలె" అని ప్రచారంచేసి, ప్రఖ్యాతమగు ఆలీఘరు ముస్లింకళాశాలాదుల నిందుకే ఉపయోగించెను. సాంఘికరాజకీయాలలో ముస్లిములందీ సంకుచితత్వమను అల్పధోరణిని ప్రతిఘటించి, నిర్మూలించి, ముస్లిములను దేశభక్తులు, జాతీయపరులు, యధార్థధార్మికులుగ జేయ, ఆజాదు కంకణం కట్టికొని, తనయావచ్ఛక్తి నందుకుపయోగించినాడు.

1885 సం. లో అ॥ భా॥ జాతీయమహాసభ 'కాంగ్రెసు' అను పేరుతో ఆరంభించి, సాలీనా సమావేశాలలో ప్రజల హక్కులకై తీర్మానాలు చేయుచుండెనుగదా! ఇందులో బదురుద్దీన్ త్యాబ్జి, శాయానీమున్నగు ముస్లిమునాయకులునుండిరి. కాని, క్రమశః బ్రిటిషు అధికారుల సూచనపైన, సర్ సయ్యద్ అహమ్మదుగారు 'ముస్లిములు కాంగ్రెసులో పాల్గొంటే తమసంఘముకు లాభము లేదు, తాము ప్రత్యేక సంస్థద్వారా, స్వసంఘక్షేమమే చూచుకోవలె' అని అప్పటి ముస్లింయువకులను ప్రముఖులను ఒప్పించెను. అ॥ భా॥ ముస్లింలీగు 1906 లో స్థాపితమై ఈఉద్దేశంతో బ్రిటిషులపై రాజభక్తి జూపుచు, వారిసాయంతో స్వసంఘాభివృద్ధికి కృషిచేయదొడగెను. సర్ సయ్యదు అహమ్మద్ (సంయుక్తరాష్ట్రపు) అలీఘ

రులో స్థాపించిన ముస్లింకళాశాలలో ఆంగ్ల అధ్యాపకుల అజమాయిషీలో ముస్లింయువకవర్గము ఈఉద్దేశాలతోనే ప్రభావితులైరి. అందులో కొందరు సర్కారునౌకరీలో చేరగా, మరికొందరు సాంఘికరాజకయరంగాలలో ముస్లిముల ప్రత్యేకపుహక్కులకని పోరసాగిరి. దీనిప్రతిఘటనకని హిందువుల హక్కులరక్షణకని కాశిలో స్థాపించిన హిందూకళాశాలలోను ఇట్టిసాంఘికతత్వముకు బ్రిటిషువారు ప్రోత్సాహమిచ్చిరి. కలకత్తా, మద్రాసు ఇత్యాదులలోను ముస్లిముల మదరిసాలు, హిందూసంస్కృతికి ప్రాముఖ్యమిచ్చు విద్యాలయాలును, ప్రభుత్వాదరణతో బయలుదేరినవి. క్రమంగా, 1916,17 నాటికి కాశీలో హిందూవిశ్వవిద్యాలయం, అలిఘురులో ముస్లింవిశ్వవిద్యాలయంగూడ బ్రిటీషువారభిమానంతో ప్రసాదించి, మనలో సాంఘిక విభేదము పెరుగుటకు తోడ్పడినారు.

ఇట్లు విభజించి పాలించు బ్రిటిషువలలో కొందరు ధీమంతులును చిక్కుకొనిరి. మహమ్మదాలీ షౌకదాలీ ఇత్యాదులు ముస్లింలీగులోను, సావర్కరు భాయిపరమానందు ఇత్యాదులు (విప్లవరంగంవదలి) హిందూమహాసభలోను నాయకులైనారు. ఈస్థితిలో, ఈసాంఘిక విభేదము జాతీయోద్యమముకు హానికరమని, భారతైక్యముకు భంగకరమని, మన కుశాగ్రబుద్ధికనిపెట్టి, ఈభేదతత్వపు భూతమునెట్లైన నిర్మూలించి, జనులందరికీ 'ఆజాదీ'ని సాధింపబూనెను.

# 7 అల్ హిలాలు.

ముఖ్యంగా ముస్లిములు ఉర్దూపత్రికలు చదువుదురు. ముస్లిములనడుపు అప్పటి ఉర్దూపత్రికలు అలీఘరు మనస్తత్వంతో బ్రిటిషుభక్తిని, సాంఘిక స్వార్థమునే బోధించుచుండెను. ఈదృక్పథంవల్ల గల్గుజాతీయహానిని పోగొట్టి, ముఖ్యంగా స్వమతస్థులలో జాతీయదృక్పథం ప్రసరింపజేయుటకు, ఆజాదు 'అల్ హిలాల్' అనుపేర కలకత్తాలో ఒకవారపత్రికను స్వయంగా స్థాపించి, తానేసంపాదకుడుగ సాగించెను. సంకుచితభావాలను తనపిశాలవైదుష్యంతో ఖండించి, మహమ్మదీయమతమును హిందూమతంవలె ప్రజలందరి క్షేమమునే కోరునని ఆతడప్పుడు నిరూపించెను. మహమ్మదువారి జీవితం నుండి అరబుసంప్రదాయ రచనలనుండి ఈప్రతిభాశాలియిచ్చిన ఉదాహరణములు మార్మికచర్చలు అద్భుతములు. జాతీయ స్వాతంత్ర్యముకై కృషిచేయుట, దేశదాస్యం ధ్వంసపర్చుట, ప్రేమతత్వము, పరస్పరసహనము, మైత్రి, శాంతభావము ఇస్లాంమతపు సిద్ధాంతములలోనివేనని, ఆజాదుచక్కగనిరూపించెను. అల్ హిలాల్ అనగచంద్రుడు అని శబ్దార్థం; దాని వ్యాసములు గంభీరభావములు ఉత్తరప్రాంతపు జనులలో (ముఖ్యముగ మహమ్మదీయుల హృదయములో) నవ్యకాంతిని ప్రసరింపజేసెను; ప్రేమను జాతీయోత్సాహమును అంకురింపజేసినవి. ఆయనకు ఇస్లాంధర్మ శాస్త్రములందును అరబు

సంప్రదాయగ్రంథములందును గలపాండిత్యమఖండము. కులత త్వాదులు స్వార్థపరులు కూపకూర్మదృష్టితో చేయు సంకు చిత కుయుక్తివాదముల నాయన శాస్త్రీయముగ విమర్శించి, ప్రామాణికంగాసత్య సిద్ధాంతములస్థాపించుచుండెను అప్పుడా పత్రిక కద్భుతముగ చందాదార్ల సంఖ్య 20,000 పైకి పోగినది, అది మనదేశమందున్న ప్రాంతాలలోను విదేశములందును వ్యాపించినది. ఆపత్రిక రూపంలోను నవ్యతయుండెను. క్లిష్ట మగు పాత ఉర్దూ వ్రాతపుకు బదులు పారసీకాదులలో వాడు కొత్తరకపుటైపును వాడిరి; నవ్యనాయకుల సుందరచారిత్రిక దృశ్యముల చిత్రపటముల జేర్చిరి; భావగర్భితమగు బొమ్మలు విజ్ఞానదమగుగాథలు, విశాలజాతీయోద్యమాల వివరములు చిత్రించి, పత్రిక సన్నివేశముల నాకర్షకంచేసిరి; అది ఉర్దూపత్రికా సంచాలనలో విప్లవం కల్గించినది.

ఈజాతీయప్రచారము జూచి బ్రిటిషువారు 'గాభరా' పడిరి. అది సహజమే. ఉద్యోగుల తీవ్రదృష్టి దీనిపైబడినది. ప్రెసుఆక్టు క్రింద ధరావతు తీసుకొని దానిని జప్తుచేసిరి. 'జబ ర్దస్తీ'తో ఆపత్రికను 1915 లో అణచివేసిరి. కాని, అబుల్ కలాం దృఢసంకల్పుడు; కనుక వెంటనే, ఆయన 'ఆల్ బలాగ్' అనుపేర ఇంకొక ఉర్దూవారపత్రిక నారంభించెను; ఇంతలో 1914 లో జర్మనుయుద్ధమారంభించినది ఆయుద్ధములో మస్లిం దేశములలో ముఖ్యమైన టర్కీసుల్తాను జర్మనుల పక్షము

వహించెను. తురుష్కుల మిత్రులమంచునే టర్కీ నణచుటకు బ్రిటిషువారు తీవ్రముగ దాడిసాగించి, టర్కీసామ్రాజ్యపు అరేబియాసిరియాపాలస్తీనువగైరాలలో విప్లవము లేవదీసిరి.† బ్రిటిషువారి చర్యలను కూటనీతిని ఆజాదు తీవ్రముగ విమర్శించి, ముస్లిములకు స్వాతంత్ర్యేచ్ఛను బోధించెను. అప్పటి వరకు కేవలం సాంఘికతత్వాంశాలనుండిన షౌకతు మహమ్మదాలీలుఇత్యాదు లెందరో ఆజాదుననుసరించిరి.

ముస్లిముల పుణ్యక్షేత్రముల రక్షణకై తుర్కీసుల్తాను 'ఖలీఫా'గనుండుట అన్ని దేశాల ముస్లిములకు నవసరమని అయనయు 'ఆలీ'సోదరులును నిరూపించిరి. అజాదుగారు బ్రిటిషుపాలకుల సామ్రాజ్య దురాశను నిరంకుశత్వమును నిరసించెను. అంతట, ఈపత్రికకును 'ఆల్‌హిలాల్'కు పట్టినగతియే కలిగినది. అయినను అబుల్‌కలాము జాతీయప్రచారం మానలేదు; ఆయన దేశమందాయాప్రాంతములందు సంచరించి, జనులకు (ముఖ్యంగా మహమ్మదీయులకు) స్వేచ్ఛను ఉదారతను బోధింపసాగెను. ఆయన అద్భుతవాగ్ధాటిని అమృతరసప్రవాహమునుగ్రోలి యానందించుటకు జనులు వేవవేలుగ వచ్చుచుండిరి. సర్కారువారాయనను ఢిల్లీకి, పంజాబుకు మద్రాసుప్రాంతముకుగూడ పోకూడదని నిషేధించిరి.

---

† ఈసంవత్సరమునే అరబియావగైరాలలో లారెన్సుగారి చాణక్య చర్యలు లోకప్రసిద్ధమైనది.

యుద్ధకాలమందు భారతరక్షచట్టమనుపేర క్రొత్తనిబంధనను సర్కారువారు జారీచేసి, దానిక్రింద రకరకాల నిరంకుశాజ్ఞల జారీచేసిరి. తుదకాయన తన బెంగాలునే వదలి పోవలెనని హుకుము జారీయైనది. ఇంకెక్కడకు పోవుట! అప్పుడాయన బీహారులోని 'రాంచి' యను చల్లని గిరిపురిలో మకాం పెట్టు కొనెను. కాని, ప్రభుత్వపు శనిదృష్టి వదలలేదు; త్వరలోనే ఆయన నాపురమందే నిరోధించి, పిమ్మట నిర్బంధించిరి. ఇట్లు ఆయన 1916 నుండి 1919 డిసెంబరువరకు ఖైదులోనుండెను. ఇట్లే తుర్కీచర్యను సమర్థించి, ముస్లిం యోధులు తుర్కీతో పోరాడకూడదన్నందుకు కప్పను ఆలీసోదరులును బంధింపబడిరి.

ఇన్నికష్టములు గల్గినను అబుల్ కలాము జంకలేదు. ధీరుడు, కార్యపరుడు, ప్రజాసేవకుడు, విద్యావినోదికనుక నిరోధమందున్నను ఆయన సాహిత్యవ్యాసంగమును మానలేదు. మహనీయుల తేజస్సు అంతరాయములలక్ష్యపెట్టదుగదా! తిలకు గారు 1908 నుండి 1914 వరకు మాండలేజైలులోనే గీతా భాష్యమురచించి కర్మవీరబిరుదము సార్థకము చేసుకొన్నాడు. దరిమిలాను జవాహర్లాలును ఖైదులోనే ప్రపంచ చరిత్రాంశ లను రచించెను. ఆజాదును ఈ నిర్బంధకాలములో ఆధ్యాత్మి కాదిరచనలకు తనకాలము వినియోగించెను. ముస్లిముల ధార్మిక వాఙ్మయములో అగాధపరిశ్రమ జేసినాడు, కనుక రాంచిలో దీక్షతో ముస్లిముల వేదగ్రంథమగు 'ఖురాను' నాయన

అరబ్బీనుండి చక్కగ హిందుస్తానీ కనువదించెను; (పీఠికతో) గంభీరమగు భాష్యమును గూడరచించెను. ఇది "తర్జుమనుల్-కురాన్" అను అమూల్యరత్నము మూడు సంపుటములుగ తరువాత ప్రచురింపబడి, మహమ్మదీయ విద్వాంసు లందరిలోను గొప్ప సంచలనము కలిగించినది. (మహమ్మదు ఈశ్వరచోదన ద్వారా చెప్పినబోధల సంగ్రహమే ఖురాను. అది ముస్లిం వేదము. మహమ్మదుగారి యితర రచనలు హాదిసు అనబడును)

అప్పుడు ఆజాదుగారు 'తజ్కియా' అనుపేర ఆత్మకథను గూడ రచించిరి. ఇది మూడువందలపుటలు దాటిన గ్రంథము. ఇందు చాలభాగము ధార్మికవిషయములకు, తమ పూర్వికులకు, అప్పటి దేశకాల పరిస్థితులకుసంబంధించును. తుది అధ్యాయం ఆజాదుగారి బాల్యజీవితపు విశేషముల దెలుపును ఇదియు ఉర్దూలో జగిగలమనోహరశైలిలోవ్రాయబడినది 27-12-1919 తేదీనాటికి ఆయనరాంచినుంచివిడుదలయైరి (అప్పటికిఆలీసోదరులును విడుదలయైరి.) వెంటనే ఆజాదుగారు కలకత్తాచేరిరి; అక్కడ తన వాఙ్మయకృషిని మరల అందుకొనెను; ఇదివరలో ఆయన హిందూస్తానీలో కొన్ని సాహిత్యగ్రంథముల రచించెను; ఇందు ముఖ్యమైనవి ముస్లింశాస్త్రముల సంస్కృతియు అహింసా సత్యవాదాలను జాతీయ స్వాతంత్ర్య

* దీనికే లోకమాన్యుడు "కర్మయోగశాస్త్రం" అని పేరు బెట్టెను.

మును ప్రోత్సహించునని ప్రామాణికముగ కనుపర్చినవి. రాంచిలో యీగ్రంథము లచ్చువేయించుటకు సర్కారు నిరోధమువల్లసాగలేదు. అక్కడ తగు ఉర్దూలిపి అచ్చుకూటమును లేదు. కలకత్తా చేరులోగా ఆగ్రంథముల వ్రాతప్రతులన్నిటిని పోలీసు వారు సోదాలో తీసుకొనిపోయిరి. ఆ రచనగ్రంథము లేమైనవో! సర్కారుతో చాలచర్చజరిగి, సుమారు 1½ సం॥లకు ఒక పెద్ద తుక్కుకాగితములమూట ఆయన కొప్పజెప్పబడెను. విప్పి చూడగా ఆయనగ్రంథములన్నియు ఛిన్నభిన్నమై చెల్లాచెదరై ఉన్నకాగితాలు తారుమారైనవి. తుదకాయన వాటిని సరిచేయ సాధ్యపడక, వాటినన్నిటిని మరలవ్రాసి రచించుకొనెను. ధీమంతులు వ్రాసిన గ్రంథమును మరల వ్రాయబూనుట చాల శ్రమకరముగదా.

ఈలోగా రాజకీయరంగము మరల తీవ్రమైనది ఇంతవరకు ఆజాదు స్వతంత్రభావముగల్గి ధార్మికోద్ధరణకు జాతీయైక్యమునకు ప్రత్యేకకృషి చేసెను. అరబ్బీ పారసీ రచనల ద్వారా ముస్లిముల దేశము లన్నిటిలో స్వాతంత్ర్య దీక్షను జాతీయపరిణామమును గల్గించుచుండెను; ఇక్కడ ముస్లిములలో స్వతంత్రకృషి చేయవలసివచ్చినది. 1919 నుండి గాంధిగారి దేశంలో రాజకీయరంగలోకి దిగిరి. 1920 సం॥నుండి వారి యిద్దరికి సమన్వయము కలిగినది.

1921 లో గాంధిగారారంభించిన ఆసహాయోద్యమములో అబుల్‌కలాం పూర్తిగ పాల్గొనెను.

# 8 ఖిలాఫతు ఉద్యమము.

అప్పుడు అసహాయోద్యమంతో ఖిలాఫతు ఉద్యమము కలసినది. దానిభావముకొనిప్పుడు సూక్ష్మముగ పరిశీలింతము; క్రీ. శ. 7 వ శతాబ్దిలో మహమ్మదు ప్రవక్త తన నవ్యమతమును బోధించి, బెడోయినులను అనాగరిక సంఘమును మహాజాతిగ జేసి, వారికి ఐక్యవిజ్ఞానాపేక్ష, ధార్మికవీరత్వమును గలిగించెను. ఆయన ముస్లింనాయకుడై "ఖాలీఫా" అనిపించుకొనెను. ఆయన అనంతరం, ముస్లింప్రపంచపు ముఖ్యపాలకు డొకడు "ఖాలీఫా" అగుచుండెను. ఖలీఫా బలీయుడై ముస్లిముల తీర్థక్షేత్రముల కాపాడవలె. 15 వ శతాబ్దినుండి ముస్లింరాజ్యములలో ప్రబలమైన టర్కీసుల్తాను అరేబియా పాలస్తీనులందలి పుణ్యక్షేత్రముల రక్షకుడైనాడు; ఇట్టి ముస్లిం సంస్కృతి రక్షణకు "ఖలాఫత్" అని పేరు వచ్చినది. 1914 నుండి జరిగిన యూరపు మహాయుద్ధంలో టర్కీ జర్మనులపక్షమై ఆంగ్లేయులతో విరోధియయినది. యుద్ధమధ్యమందు ముస్లింరాజ్యాల సానుభూతిని సంపాదించుట తమ యుద్ధజయమున కావశ్యకమని గ్రహించి, 1916 సం॥రం బ్రిటిషుప్రధాని లాయిడు జార్జిగారు ముస్లిముల 'ఖలాఫతు'నకు నష్టము రానీయక టర్కీనాదరింతుమని ప్రచురించిరి; అంతట అరబ్బులు, పారసీకులు మున్నగు ముస్లిములు ఆంగ్లులకు తోడ్పడిరి. కాని యుద్ధంలో టర్కీ జర్మనీకి తోడ్పడెననుకోపమున బ్రిటిషు మిత్రమండలివారు యుద్ధాంతమందు

టర్కీసామ్రాజ్యము నణచిరి. ఈజిప్టును తమ 'సామ్రాజ్య రక్షణ' లో చేర్చుకొనిరి. తుదకు టర్కీసుల్తానును వారు కీలుబొమ్మగజేసి, తురుష్కుల కవమానకరమగు సంధిపైన సంతకము పెట్టించిరి. టర్కీయువకు లందుకొప్పుకోక, 'కమాల్ పాషా' అను వీరుని నాయకత్వమున తిరుగబడి, ఆసియా టర్కీలో స్వతంత్రరాజ్యము స్థాపించుకొనిరి, వారిపై బడిన మిత్రమండలి గ్రీకు సేనల నోడించిరి టర్కీసుల్తాను బ్రిటిషు వారి దాసుడాయెను. ఇట్లు ఖలీఫా ఆధిపత్యముకు ముప్పుకుర్గతి కలిగెను. ముస్లిములు ఒక ఖలీఫా ద్వారా తమ పుణ్యక్షేత్రములు రక్షించుకోవలె, అ రక్షణకని ముస్లిందేశీయు లందరు గొప్పప్రచార మారంభించిరి మొత్తంభారత దేశంలో హిందువులే హెచ్చుమందియైనను అందు లో 8 కోట్లకైగా ముస్లిము లు ఉన్నందున, అప్పుడు 'ఖలాఫతు' ఉద్యమమిక్కడను వ్యాపించినది. దీని ముఖ్యనాయకులుగ మహమ్మదాలీ షౌకతాలీసోదరులు దీనిని కేవలం సాంఘిక ద్వేషం రేపుచు సాగించదొడగిరి. అప్పుడు "ఖలాఫత్తు అనగా ముస్లిముల జాతీయస్వాతంత్ర్య రక్షణ విదేశీయుల అక్రమాధిపత్యం తొలగించుటయు" అని నవ్యదృక్పథమిచ్చి, ఆజాదుగారు అట్లు ఖురాన్ ప్రమాణాలతో వ్యాఖ్యానించిరి. దానిని గాంధీగారొప్పుకొని ఈ 'ఖిలాఫత్తు'ను గూడ మన జాతీయస్వాతంత్ర్యోద్యమపు సమస్యలలో జేర్చిరి. "పరాధీనత గలిగించిన బ్రిటిషుఅధికారపు భారతీయ సేనలలో

ముస్లిములెవరూ చేరకూడదు." అను తీర్మానము ఆజాదు అధ్యక్షతను కలకత్తా, లాహోరు, ఢిల్లీలలో ఖిలాఫతు మహా సభవా రంగీకరించి ప్రచారంచేసిరి. ఆతీర్మానమే దరిమిలాను కరాచీలో చేసి ప్రచురించినందుకని 'ఆలీ' సోదరులను సర్కారువారు జైలులో నుంచిరి. ఇట్లు ఖిలాఫతు ఉద్యమమును జాతీయదృక్పథమిచ్చి, మన స్వాతంత్ర్యోద్యమంతో మేళవించి అప్పటికి మతసాంఘిక దృష్టితోనే యున్న ముస్లిం సోదరులకు మౌలానా ఆజాదు దారి చూపెను.

---

# 9. అసహాయోద్యమము.

1920–22 సం॥లలో అసహాయోద్యమము సాగించునప్పటినుండి ఆజాదుకు గాంధిఇత్యాదులతో సఖ్యమును కాంగ్రెసులో ప్రాముఖ్యమునుగల్గెను. సత్యాగ్రహసభ స్థాపితమైనది. అందుల నలుగురు సభ్యులలో ఆజాదుగారుండి ముఖ్యంగా తురకలలో జాతీయోద్యమవ్యాప్తికి తోడ్పడినారు. వేలకొలది విద్యార్థులు సర్కారువారు ప్రాబల్యమిచ్చు ప్రభుత్వపు ఉద్యోగములు, కోర్టులు, కళాశాలలుబడులు, శాసనసభలుకూడ విడచి వాటిని బహిష్కరించిరి. దేశమందాందోళనము హెచ్చినది. ప్రభుత్వపుపరపతి పునరుద్ధరించుటకు సర్కారువారప్పుడీదేశమందు బ్రిటిషుయువరాజుచే సంచారముచేయించిరి.1921 నవంబరులో ఆయన బొంబాయిలోదిగెను. ఈచర్యను బ్రిటిషువారి

ఆధిపత్యమును బలపర్చుట కుద్దేశించిరి; కనుక, అందుపాల్గొనక, ఆయుత్సవములను భారతీయులు బహిష్కరించవలెనని కాంగ్రెసువారు నిశ్చయించిరి. యువరాజు దయచేసిన ప్రతి నగరపువీథులును ఆరోజున నిర్జనములైనవి. డిసెంబరులో బ్రిటిషు యువరాజు కలకత్తాకు దయచేసెను. అక్కడ శ్రీదాసు సుభాసుగార్లతోబాటు అబుల్ కలామును తీవ్రప్రచారముచేసి బహిష్కారమును పూర్తిగసాగించెను. సర్కారువారు కోపోద్దీపితులై, ఆజాదును 10-12-1921 తేదీని అరెస్టుచేసిరి. యువరాజబహిష్కారమును శాంతముగ సాగించుటకు కాంగ్రెసువారు 1921 లో 'వాలంటీరు' (స్వయంసేవకు)లను బోగుచేసిరి. ఆజాదు అనేక ముస్లిములగూడ వీటిలోని కాకర్షించెను. ఈ వాలంటీరుదళములు అక్రమసంఘములని సర్కారువారు నిషేధించిరి. ఆజాదు ఆసంఘములో స్వయంగా సభ్యుడై ఇతరులను ప్రోత్సహించెను. ఈనేరము కాయనను కోర్టువారు విచారణ చేసిరి. ఆయన విచారణలో పాల్గొనక, ఒక స్టేటుమెంటును మాత్రము కలకత్తాప్రెసిడెన్సీ మెజస్ట్రేటుయొద్ద దాఖలుచేసెను. ఈ స్టేటుమెంటులో ఆయన బ్రిటీషుసామ్రాజ్యపద్ధతి లోకులకు కల్గించుబాధలును అన్యాయములును వివరించిరి. ముస్లింమతస్థులందరును దేశీయస్వాతంత్ర్యమునకై కృషిచేసి తమదేశమునుద్ధరించవలెనని మతము ప్రబోధించుచున్నదనిగూడ ఆయన కురానుమున్నగు మతగ్రంథములనుండి స్పష్టప్రమాణములతో

నిరూపించెను. ఈ స్టేటుమెంటు విపులమై అద్భుతమై, యంగు ఇండియాలో గాంధిమహాత్ముని ప్రత్యేక ప్రశంసబొందినది. అంతట (1922 ఫిబ్రవరిలో) ఆయనకొకఏడాది కఠినశిక్ష విధించిరి. వెనుకటివలె ఆయన జైలులో నూలువడకుచు సాహిత్యకృషి చేయుచునుండెను. ఆజాదు మరల విడుదలయగునప్పటికి దేశస్థితి కొంతమారినది. అసహాయోద్యమపు ఉత్సాహము పన్నగిలినది. జాతీయోద్యమము సామాన్యజనులలో నింకను సరిగా పాదుకోలేదు. కొన్నిచోట్ల జనులలో అల్లరులు దొమ్మి జరిగినవి. అహింసాయుద్ధమునకు భంగమేర్పడినది. కోర్టులు కాలేజీల మాటయటుండ శాసనసభల సమస్యవచ్చినది.

'మాంటెఫర్డు' సంస్కరణాలప్రకారం, 1920లో క్రొత్త శాసనసభలకెన్నికలు జరిగెను; వాటిని కాంగ్రెసువారు బహిష్కరించగా, మితవాదులు కుంతలస్వరులు వాటిలో సభ్యులై కొందరుమంత్రులై దుష్టపరిపాలనకు తోడ్పడిరి. పాలకచర్యలను అసహ్యించుకొని 1922 ఫిబ్రవరిలో అక్కడక్కడ జనులు దొమ్మిచేసి పోలీసులను బాధించిరి.

ఇట్లు జనులలో హింసాప్రకోపముకలైనని, శాసనధిక్కారోద్యమమును గాంధిగారు 1922 ఫిబ్రవరిలో తత్కాలముకు నిల్పుచేసిరి. అంతటగాంధిగారును అరెస్టుఅయి, జైలులో నుంచబడిరి. పిమ్మట కాంగ్రెసులో రెండుపక్షములేర్పడినవి. 1922 ఆఖరున గయలో కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ చిత్త

ంజనదాసు కాంగ్రెసువారు శాసనసభల యెన్నికలలో పాల్గొని ఆసభలలో ప్రతిష్టంభన చేయవలెనని సూచించిరి. మోతీలాలు నెహ్రూగారు నీపక్షముచేరి, దానికి 'స్వరాజ్య' పక్షమని పేరుపెట్టిరి. వీరికిని సభాబహిష్కార వాదులకును సంఘర్షణ కలిగినది. ఇందుకుతోడు దేశములో కొందరు హిందువులకు ముస్లిములకుమధ్యను కొట్లాటలు దొమ్మిజరిగినవి. 1922, 1923 లో కొన్నిప్రాంతాలలో, హత్యలుజరిగినవి.

ఈసాంఘికహింస నానాటికి హెచ్చుచుండె. ఇదివరలో ముస్లింనాయకులను కాంగ్రెసుకాకర్షించిన ఖిలాఫత్తు ఉద్యమము తనంతట క్షీణించినది. అప్పటికి ఖలీఫా యైన తుర్కీ సుల్తాను బ్రిటిషువారికిలోబడెను. కనుక, ఆయనను తుర్కీ ప్రజలధికారమునుండి తొలగించిరి. టర్కీలో ప్రజాతంత్రము కధ్యక్షుడగు కెమాల్ పాషాగారు తాను ఖలీఫాగనుండ నిరాకరించుటేగాక, ఖిలాఫతుసంస్థనే తొలగించివేసిరి. ఈచర్య నితరముస్లింరాజ్యములు నంగీకరించినవి. పాలస్తిను అరేబియా వగైరాలపైన అధికారమును టర్కీవారు వదలుకొనిరి † ఇట్లు ఆఖిలాఫత్తు ఉద్యమము చల్లబడిపోయినది. అవి స్వతంత్రమగు ముస్లిందేశాలన్నిటిలోను పోయినను, మనదేశంలో కొందరు

† తుర్కీరాజ్యప్రతినిధులవిజయమై 1921 సాలాఖరున లాసానలో బ్రిటిషుప్రతినిధులు తుర్కీప్రతినిధులు సమావేశమై కొన్నినగరములు నిర్ణయించుకొని ఇక తగవులేకుండ సంధిచేసికొనిరి.

ముసల్మానులు ఖిలాఫతునుగూర్చి ఆందోళన చేయుచునేవచ్చిరి. పరాధీనజనుల మనోభావములు వికృతినొందునుగదా!

* క్రమముగా మనదేశపు ఖిలాఫతుసంస్థలు సాంఘిక దృష్టిలోబడి, జాతీయ కృషికంతకు వ్యతిరేకించెను. టర్కీవారు ఫెజ్‌టోపీ, అరబికు సంప్రదాయము, పారసీలిపి వగైరాలను, బహిష్కరించిరి. కాని, ఇవి ముస్లింమతపువని అందులోనే ముస్లిముమతపుఘనత యున్నదని, ఇక్కడి ఖిలాఫతుసంస్థలు తలచిరి. మసీదులయెదుట సంగీతము, ముస్లిముల గోహింస, శుద్ధిసంఘములు, ఇట్టివానిగూర్చి తగవులుగలైను; ఒకప్పుడు దొమ్మి గల్లుమండెను

అప్పుడు అబుల్‌కలాంగారు కాంగ్రెసులో ఆయాసంఘములమధ్యను హిందూముస్లిం సంఘములమధ్యను సమన్వయము చేసి, సఖ్యముగల్పించుటకన్నివిధములను తమశక్తినంతను వినియోగించి కృషిచేసిరి.

---

* హైదరాబాదు నిజాముగారిని ఖిలీఫాగ జేయుటకు కొంతప్రయత్నము జరిగినది. (ఆయన పూర్వపుసుల్తానుతో వియ్యమొందెను) కాని ఆసూచన కితరముస్లిందేశాల వారొప్పుకోలేదు.

# 10 ఢిల్లీ కాంగ్రెసు అధ్యక్షత.

1923 లో ఆయారాష్ట్రములందు శాసనసభల యెన్నికలు జరుగనుండెను. అందుకు స్వరాజ్యకక్షీయులు పోటీచేయుచుండే, తక్కిన కాంగ్రెసునాయకులడ్డుకొనిరి. ఇట్లు కాంగ్రెసు అంతర్భేదములవల్ల విచ్ఛిన్నమగుచుండెను. ఈప్రమాదము తప్పించుటకు కాంగ్రెసుకు ప్రత్యేకమహావేశము జరుప అఖిలభారతకాంగ్రెసు కమిటీవారు 1923 జూనులో నిశ్చయించిరి; 3-8-1923 తేదిని విశాఖపట్టణములో మరల దీనినాకమిటీవారు ఖాయపర్చిరి. అంతట ఆసాలు సెప్టెంబరు 3 వ వారములో కాంగ్రెసు ప్రత్యేకమహాసభ ఢిల్లీనగరములో జరిగినది. ఆయాసంఘములమధ్య సమాఖ్యచేయుట కందరిలోను అర్హులైన మౌలానాఆజాదుగారే మహాసభ కధ్యక్షులుగ ఎన్నుకోబడి, ఆకార్యక్రమము నంతయు యుక్తితో జరిపి, కాంగ్రెసులో ఉభయపక్షములకును మైత్రికై కొన్నిసూచనలజేసిరి. "రాజకీయములలో కాంగ్రెసులో కొందరు శాసనసభలకు వెళ్ళదలచిన, వారు అట్లుచేయవచ్చును; అందుకు తక్కిన కాంగ్రెసుసభ్యులెవరును వ్యతిరేకప్రచారము చేయకూడదు" అని మౌలానా ఆజాదు జవాహర్లాలుగారు చేసినసమాఖ్య నాసభవారు అంగీకరించి ఖాయపర్చిరి; అందుమీదట శాసనసభల ఎన్నికలలో చాలమంది స్వరాజ్యకక్షీయులు పోటీచేసి, గెల్చి, సభ్యులైరి.

కేంద్రసభలో ఈస్వరాజ్యపక్షముకు శ్రీ మోతీలాలు నెహ్రూ
గారు బెంగాలులో దాసుగారును నాయకులైరి. మన మద్రాసు
రాష్ట్రమందు అప్పటి కాంగ్రెసు నాయకులందరును 'నోఛేం
జరు'లే, అనగా వారాసభల బహిష్కరించువారే;

ఇట్లు రెండుపక్షములమధ్యను సంఘర్షము లేకుండుటకు
మౌలానాగారు తోడ్పడిరి. కాని ఆయనమాత్రం ఏశాసనసభ
లోను సభ్యతకు యత్నించనే లేదు. ఈ 'మెంబరీకి' ఆయన ప్రకృ
తికి వ్యతిరేకము. అప్పటి ద్వంద్వప్రభుత్వమును ప్రతిఘటించి
నిర్మూలించుటే ఆస్వరాజ్యపక్షముల ఆశయము. ఇట్టివినాశక
కార్యక్రమమాయనకు గిట్టదు. కనుక ఆయన కేవలం గాంధి
పక్షీయుడుగనేయుండి, జాతీయబోధలోను, సాంఘికమైత్రి మొ
దలగు నిర్మాణకార్యక్రమమందును మగ్నుడైనాడు.

ముఖ్యంగా, ఆయా మతములమధ్య పరస్పరసంఘర్ష
మున్నదని, హిందూమతముకు ముస్లింమతము కేవలము వ్యతి
రిక్తమని జనులూహించుట వట్టి పొరపాటని, ఆయన శాస్త్ర
చర్చద్వారాను మహమ్మదు నజారా పవిత్రుల జీవితముల
నుండి నిదర్శనములిచ్చియు, చక్కగ రుజువుపర్చినాడు. ప్రేమ
సత్యపరత్వము, భక్తి ఇతరుల ద్రవ్యమపేక్షింపకుండుట, పరిశు
ద్ధత, నిగ్రహమును ధర్మమూలములని, వాటి నవలంబించుటే
నిజమైన మతమని మనుస్మృతి భగవద్గీత మొదలగు హిందూ
ధర్మపు గ్రంథములేగాక, ముస్లిముల వేదమగు కురానును

దామిలా ధార్మిక వేత్తల బోధలును బోధించుచున్నవని ఆయన స్పష్టపర్చిరి. మహాత్ముడు ఆలీ సోదరులు మొదలగు పత్రికర్తల జీవితములందియు పరస్పరప్రేమయు సహనమును, త్యాగమును అందరి నిశ్శ్రేయసము కవసరమని, విశదమగును. దరిమిలాను ముస్లింవీరులు అన్నిదిశలనుజరిపిన దండయాత్రలబట్టియూ మనదేశమందలి కొందరు ముస్లింపాలకులు కేవలం వినాశకము దుష్టచర్యల జరిగించినట్లు ఆంగ్లచారిత్రకులు వ్రాసిన అసత్యరచనల జదివియు, చాలమందికి ముస్లిం సరిస్కృతిని గూర్చి భ్రమ కలిగినది. ముస్లింసంస్కృతిలోని యధార్థతని విశేషములను వివరించి, ముస్లింధర్మమును హిందూధర్మమును ఒకే సూత్రములపై నాధారపడినవని కనపర్చుటకీ దేశమంత త్రిలోను మౌలానా ఆజాదుగారే చాల కృషిచేసినారు. తన అసమానమైన ధార్మిక పాండిత్యము నుపయోగించి, ఆజాదుగారు చాలమంది మౌలానాలను తృప్తిపర్చినారు. అఖిలభారత ముస్లింధర్మమహామండలియగు 'జమయతుల్ ఉలేమాహిందు' వారును ఆయన ననుసరించి యిట్టిభావము చే తెల్పి, భారతజాతీయతకు హిందూముస్లిం సామరస్యముకు అనుకూలురైనారు. ముస్లింలీగువారు హానికరమగు సాంఘి విభేదమును అన్యమతస్థులపైన ద్వేషమును బోధించుచున్నను, ఈధోరణిని జమయతుల్ ఉలేమా ముస్లగువారు నిరసించిరి. ముస్లిములలో నిట్టి ఉదారధోరణి జాతీయాభావ్యము, ధార్మికవిశాలత వ్యాపింప

జేయుటకు మౌలానా ఆజాదుగారి కురానుభాష్యము మున్నగు మతగ్రంథములును ఉర్దు వ్యాసములును చాలవరకు కారణమైనవి. ఆయన వ్యాఖ్యానమును అన్నిదేశములలోను ఉదారులగు ముస్లిములు ప్రమాణముగ అంగీకరించినారు. ఆయన అరబ్బీ భాషలోను గొప్ప మతగ్రంథములు రచించినారు.

---

## 11 సత్యాగ్రహము, జైలు.

1923 డిసెంబరులో కాకినాడ కాంగ్రెసులోను శాసనసభాప్రవేశ మంగీకరింపబడినది, అంతట నిర్మాణకార్యక్రమం వెనుకబడినది. ఆజాదుభావములు మహమ్మదాలీ అధ్యక్షోపన్యాసంలో ఆమోదించెను.

దేశమందు సాంఘికతత్వపరులు శాసనసభలందు అధికారముకై ప్రయత్నించిరి. మద్రాసులో "జస్టిసుపక్షము" మంత్రిత్వము వహించినది. తక్కినచోట్లను కులతత్వవాదులు సాంఘిక ద్వేషమును జనులకు బోధించిరి. బ్రిటిషుప్రభుత్వము వారి దేశపు రాజ్యాంగములో ఆయా మతములబట్టి ప్రత్యేక నియోజకవర్గము లేర్పర్చిరిగదా! ఇట్టి వర్గపద్ధతివల్ల విభేదములు వైమనస్యములు హెచ్చి పరస్పరవిశ్వాస మడుగంటి కలతలు వృద్ధియైనవి. ముస్లిములలో చాలమంది 'నాయకులు' ప్రత్యేకనియోజకవర్గములనే కోరిరనిచెప్పి సర్కారనుఅందురు

ప్రోత్సాహమిచ్చి, జనులలో అన్యోన్యత చెడగొట్టిరి. కాని అబుల్ కలాం అన్సారీ మున్నగు జాతీయముస్లిములు సమిష్టి నియోజకవర్గము లుండుటే దేశమునకు ఆయా సంఘములకు గూడ లాభకరమని నిరూపించిరి. అయితే వారి యుద్బోధనను ఆంగ్లరాష్ట్రకారువారు పెడచెవిని బెట్టిరి.

భారతీయ రాజ్యాంగమును పరీక్షించి చట్టము సవరించుటకు బ్రిటిషు ప్రభుత్వమువారు "సైమన్ సంఘ" మేర్పర్చిరి. ఇందలి సభ్యులందరును ఆంగ్లేయులు, మన జాతీయాశయములకు వ్యతిరేకులు; సాంఘికవాదులైన కొందరు ముస్లిములీ సంఘమునకు సహాకారము చేసిరి. కాని, అబుల్ కలాంగారు ఆ సభవారి చర్యలన్నిటిని బహిష్కరించి తీవ్రముగా ఖండించిరి; ఆయన భారతీయ ముస్లిముల సంస్కృతిని సంస్కరించి, శాంతముగ జనులలో జాతీయతను నీతిని ధార్మికతను తన లేఖల ద్వారా వృద్ధిచేయుచుండెను.

బ్రిటిషుప్రభుత్వమువారు భారతీయులకు తమంతట స్వపరిపాలనమిచ్చుటలేనందున 1929 సం॥రం నాటికిస్వరాజ్యపక్షీయులును విసుగుజెంది, ఆసభల వదలి వచ్చిరి. ఆ సాలాఖరున లాహోరుకాంగ్రెసులో సంపూర్ణస్వాతంత్ర్యమే భారతీయుల ఆశయము గమ్యమని తీర్మానించి, దేశమంతటను సమిష్టి సత్యాగ్రహము జరుప నిశ్చయించిరి. గాంధీమహాత్ముని నాయకత్వమున దేశమంతట తీవ్రసత్యాగ్రహము జరిగినది కొందరు

ఉప్పుచేసియు, కొందరు విదేశపు వస్త్రాదుల కొట్లవద్ద నిరోధము చేసియు, సర్కారువారిచే అరెస్టు అయినారు. నియంతయగు గాంధిగారరెస్టు అయినతరువాత, వారిస్థానే క్రొత్తనియంతలు వరుసగా నేర్పడి అరెస్టు అగుచు వచ్చిరి, మౌలానా ఆజాదు గారు జాతీయనాయకులు, కాంగ్రెసు కార్యనిర్వాహకులలో నొకరు, నియంత,ఆయనయు "అక్రిమసంఘ"సభ్యుడుగ నేర్పడి; సత్యాగ్రహము సాగించిరి. అందువల్ల 1930 సం॥లో ఆయన కును సర్కారువారు శిక్షవిధించి, ఆయనను మీరట జైలులో నుంచిరి. ఇట్లు తీవ్రసత్యాగ్రహము సాగినమీదట, ప్రభుత్వం వారు రాజీసూచనల జేసిరి; 1931 జనవరి ఆఖరున మరికొం దరు నాయకులతోసహా ఆజాదును విడుదల చేయబడిరి. 1931 మార్చి 5 వ తేదీని గాంధి ఇర్విను సమాఖ్య జరిగినందున, తక్కిన సత్యాగ్రహులును జైలునుండి వదలబడిరి.

సదరు సమాఖ్యప్రకారం, ముందు రాజ్యాంగము నిర్ణ యింప లండనులో జరుగు మహాసభకు కాంగ్రెసువారి ఏకైక ప్రతినిధి గాంధిగారితో బాటు జాతీయముస్లిము ప్రతినిధి నొకరి నాహ్వానింతుమని ఇర్వినుప్రభువుగా రొప్పుకొని యుండిరి, కాని జిన్నాగారడ్డువచ్చిరని క్రియలో అట్లు చేయలేదు.

అప్పటి సర్కారువారు యీదేశపు సంస్థానాధిపులు, వారిమంత్రులు, జమీందార్లు, విదేశవ్యాపారస్తులు, యంత్ర యజమానులు, అయాజాతుల కులతత్వపరులు, ఇట్టివారితో

పాటు ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు. ఇట్టి వేర్వేరు సంఘములతరపున కేవలం స్వకులాభిమానులగు స్వార్థపరులనే రప్పించిరి. ఆసభకు ఉదారపక్షమునవారిని పిలువక, కులతత్వపు మూర్ఖులనే పిలిపించి వారితోనే సంప్రదించుటవల్ల భారతీయు లందరూ ముఖ్యంగా ముస్లిములందరూ కులతత్వపువారేనని స్వసంఘలాభమునే కోరువారని, జాతీయస్వాతంత్ర్యముకు వ్యతిరేకులని, బ్రిటిషువారికి లోకమునకు చూపించెను; బ్రిటిషువారు నడుపు వార్తాపత్రికలును ఇట్లే ప్రకటించినవి.

మన దేశపు జాతీయ వాదులును జాతీయ పత్రికలును ఆయా సంఘముల ప్రతినిధులుగ జాతీయవాదుల గూడ బిలిపింప గోరిరి. మన దేశపు ముస్లిములందరూ కాంగ్రెసుకు వ్యతిరేకులని, వారిరక్షణకై బ్రిటిషువారే పాలించుట అవసరమని, సాంఘికవాదుల మాటల ననుసరించుచుండె కలదు. లండనులోని 'రౌండుటేబిలు' సభకు సర్కారువారు ముస్లిం జాతీయ వాదులలో డా॥ అన్సారీ, మౌలానా అబుల్‌కలాం వంటి విద్వాంసులగు మహాశయుల పిల్పియుండవలెను. ఆనాడు అట్టిసభలో పాల్గొనుట కిష్టము లేనివారు, కనుక అన్సారీ పేరును గాంధిగారు జాతీయపక్షపుముస్లింపత్రికలు, సంఘములు ఇరు ప్రభుత్వమును సూచించినను కోరినను, ప్రభుత్వము వారట్లు చేయలేదు. ఇట్లు జాతీ ముస్లిముల బహిష్కరించిన పిదప ముస్లిములందరూ భారతీయ జాతీయతకు వ్యతిరేకులు అని జిన్నా, ఘజ్నవి, అఘాఖాను

రుసు ప్రభృతుల ద్వారా దురభిప్రాయము వ్యాపించినది. హిందూముస్లిముల సాంఘికసమస్యలు ముందు పరిష్కారమగువరకు స్వపరిపాలన సమస్య నిర్ణయింపమని బ్రిటిషుప్రభుత్వం వారు ప్రచురించిరి. తుదకాసభ యిట్లు భగ్నమై, గాంధిగారి దేశముకు 1931 సాలాఖరుకు మరలివచ్చిరి. అప్పటికే సరిహద్దుప్రాంతపు కాంగ్రెసునాయకుడగు అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ వగయిరా కొందరు జాతీయపక్షీయులను సర్కారు వారు నిర్బంధించిరి. వెంటనే మరల ప్రభుత్వమునుండి ఆర్డినెన్సులు దౌర్జన్య చర్యలు, ప్రజానాయకులనుండి సత్యాగ్రహమును, జారీయైనవి. దేశమంతయు కల్లోలమున మునిగినది. అప్పుడు మరలమౌలానా అబుల్‌కలాంగారును సత్యాగ్రహ నియంతయై, అరెస్టు అయి సర్కారువల్ల జైలులో నిర్బంధింపబడిరి. ఇట్లాయన మరల సుమారు రెండేండ్లు ఖైదులో నుండిరి; ఇట్లు తరుచు జైళ్ళలోకి యాత్ర చేయుటవలన ఆయన జాతీయకృషికేగాక, శాస్త్రపరిశోధనకును ధార్మికసాధనకును నిరోధము కలిగినది.

మరల సత్యాగ్రహమారంభించిన 1932 ఆరంభం నుండి సర్కారువారు వేలకొలది జనులను లాఠీదెబ్బలపాలు, కొందరిని తుపాకిలపాలు, చేసిరి. వర్గవిరోధములు సాంఘిక విభేదములుహెచ్చింపజేసిరి. ఈసాంఘికనాయకులు రాజభక్తులైరి. ఈసత్యాగ్రహములో ప్రభుత్వము వారుద్దేశించిన ట్లే, హెచ్చుమంది ముస్లిములు వర్గరాలుకులతత్వపరులై, సత్యాగ్రహ

ముకు వ్యతిరేకులైరి: కాని, మౌలానాఆజాదు, అన్సారి, అబ్దుల్ గఫూరుఖాను మున్నగు ముస్లింనాయకుల ననుసరించి కొందరు సామాన్యముస్లిములును ఆసత్యాగ్రహములలో పాల్గొనిరి. ఇట్లే ఆదిహిందువులలోను జరిగినది. వారిని సవర్ణులు దూరముగ అస్పృశ్యులుగనెంచి బాధించుటవల్ల, కొందరు అజ్ఞులై జాతీయతకు వ్యతిరేకులై సర్కారుకు సహాయులైరి. ఎన్నికలలో ముస్లిములకు ప్రత్యేకనియోజకవర్గము లిచ్చినందున, హిందుముస్లిము సంఘముల మధ్యకలతలు హెచ్చినవి. ఇట్లే రాబోవు రాజ్యాంగములో హరిజనులకును ప్రత్యేకనియోజకవర్గము పెట్ట ప్రభుత్వము నిశ్చయించెను. ఇది హిందూసంఘమునందలిలో ఉద్రేక విభేదములు కల్గించును; ఈప్రమాదమును నిరోధించుటకు గాంధిమహాత్ముడప్పు డుపవాసమారంభించెను. అంతట ఆసంఘములమధ్య పూనాలో సమాఖ్య జరిగి, అప్పటినుండి హరిజనుల యుద్ధరణకు, వారియస్పృశ్యత నివారించుటకు, సవర్ణహిందూనాయకులందరు ప్రయత్నము చేసిరి. ఇట్టి విభేదాలవల్లను హరిజనసమస్య ప్రాముఖ్యమువల్లను, సత్యాగ్రహము 1934 నాటికి అంతరించినది.

1934 నవంబరులో కేంద్రశాసనసభ ఎన్నికలు జరిగెను. అప్పటిస్థితినిబట్టి కాంగ్రెసువారు ఎన్నికలలో పోటీచేసి, సభలలో పనికూడ సాగించుట అవసరమని డాక్టరు అన్సారిమున్నగు కొందరునాయకు లభిప్రాయపడిరి. శాసనసభాకార్య

మంతగా కార్యకారి కాదని మౌలానాఅజాదుగా రెంచిరి-కాని, ఆయనయు గాంధిమహాత్మునివలె కాంగ్రెసువారు శాసనసభ్యులగుటకంగీకరించెను. అప్పుడు జరిగిన కేంద్రసభ ఎన్నికలలో సామాన్యస్థానములకు కాంగ్రెసువారు పోటీచేయగా అందు చాలవరకు కాంగ్రెసువారుగెల్చిరి.

---

## 12. కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు

తరువాత 1935 సం|లో వచ్చిన కొత్తరాజ్యాంగ ప్రకారం, 1937 సం॥ ఆరంభమందు ఆయా ప్రాంతముల శాసనసభల కెన్నికలుజరిగెను. ఈయెన్నికలలో ప్రజాభిప్రాయం తెలియుటకై కాంగ్రెసువారును పాల్గొనవలెనని, 1936 ఏప్రిలులో మహాసభలో కాంగ్రెసు తీర్మానించినది. ఆప్రకారం దేశమంతటను కాంగ్రెసుసిద్ధాంతముల ప్రచారముసాగించి, తగు అభ్యర్థులను కాంగ్రెసుతరపున నిర్ణయించుటకు కాంగ్రెసుపార్లమెంటరీబోర్డు ఏర్పడినది. అందులో అబుల్ కలాం అజాదుగారు నొక ముఖ్యసభ్యులు. మహమ్మదీయులలో అన్నివర్గములవారికిని ఈయన గౌరవపాత్రుడు కనుక, ముస్లిములకు సంబంధించు ప్రత్యేకవిషయము లాయననిర్ణయప్రకారమే జరుపనిశ్చయింపబడినది. మౌలానాఅజాదుగారప్పుడు తీవ్రంగా

ప్రత్యేకకృషి చేసిరి. మహమ్మదీయులలో విద్యయు దూరదృష్టియు హిందువులకున్నంతయు లేదు. వారికాయా ప్రాంతపుభాషల జాతీయపత్రికలజదువు అలవాటును లేదు ముస్లిములలో వివిధపక్షము లేర్పడి కలతలు లేకుండుటకు ఒకే జాతీయపక్షమును తానునడిపింతునని జనాబు జిన్నాగారప్పుడు ప్రచురించిరి. ఆయన యిదివరలో కొంతకాలము కాంగ్రెసు ప్రముఖుడు; కాని 1920 నుండి వచ్చిన అసహాయోద్యమము కొప్పుకోలేదు. కోర్టులలో బారిష్టరుగ పనిచేయుచు, విశేషధనార్జన చేయుచుండెను; ఖద్దరుధరింపలేదు సుకుమారి, శాసనసభల బహిష్కారము నాయనకు గిట్టలేదు. కాని 1927 సం॥వరకు ఆయన సాంఘిక తత్వము కొప్పుకోక, జాతీయధోరణి నే చూపెను. అయితే, గాంధీయ కాంగ్రెసు ప్రాబల్యము హెచ్చి, తనప్రాబల్యము ప్రజలలోతగ్గినది. ఈస్థితిలో 1927 సం॥లో జిన్నాగారీ దేశమువిడచి ప్రీవీకౌంసిలులో ప్రాక్టీసుచేయ లండను దయచేసెను. అప్పట్లో ఏమిజరిగెనో! ఏడాదిలో మరల ఈదేశంచేరెను. 1929 సాలాఖరున కాంగ్రెసు పూర్ణస్వాతంత్ర్యం కోరగా, జిన్నాగారు ముస్లింలీగు కధ్యక్షులై 'డొమినియను' ప్రపత్తినిసాంఘికతత్వమునే లక్ష్యములుగానిర్ణయించెను. 1937 సం॥ ఎన్నికలలో ఆయనముస్లిం స్థానాలకు ముస్లింలీగుతరఫున అభ్యర్థుల నియమించెను. ఆయన తనపక్షము జాతీయ ధోరణిలోనుండునని చెప్పినమాటలు నమ్మి, ముస్లిములలో

కలతలు లేకుండుటకై, చాలా స్థలములలో కాంగ్రెసు వారభ్యర్థులబెట్టలేదు; కొద్దిస్థానములకు మాత్రము పెట్టిరి. ఆస్థానాలకై ఆజాదు తీవ్రప్రచారం చేసెను ఎన్నికలైనమీదట అన్ని ప్రాంతాలలోను హిందువుల స్థానాలలో చాలవరకు కాంగ్రెసువారే గెల్చిరి. హిందువులధిక సంఖ్యాకమున్న 6 రాష్ట్రముల అసెంబ్లీలలో కాంగ్రెసుకే 'మెజార్టీ' యేర్పడినది (అస్సాములో మాత్రము అడవిజనులు మున్నగువారి ప్రతినిధులుండినందున, అక్కడ దేనికీ మెజార్టీ లేదు.) వాటిలో కాంగ్రెసువారు మంత్రిత్వము వహింపు ప్రశ్న వచ్చినది. క్రొత్తఆక్టుప్రకారం రాష్ట్రాలలోను మంత్రులకు నిజమైన అధికారం లేకుండ గవర్నరుగారికి విశేషమైనపుష్కరావచ్చును అట్లు సాధారణముగా కల్పించుకోనని జూలయిలో సర్కారు మాటయిచ్చెను. కనుక 1937 జూలై నుండి హిందువులు హెచ్చుసంఖ్యగల 6 రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడినవి. 'కాంగ్రెసునాయకులా రాష్ట్రాలలో చాలసమస్యలు పరిష్కరింపవలసివచ్చినది. కాంగ్రెసు కార్యవర్గ సభ్యులగు ఆజాదుగారందుకు తోడ్పడిరి. ముస్లిములు నిష్ఠతో అవలంబించు మతధర్మములగూర్చి ప్రత్యేక సమస్యలేర్పడినవి ముస్లిములకుద్యోగములు, విద్య, సామాన్యభాష యేర్పాటు, అరబిలిపి అనేక కారణములవల్ల కల్గుసాంఘికసంఘర్షములు, ఇట్టివాటిచర్చలో మౌలానా ఆజాదుగారి సలహా కాంగ్రెసుపాలకవర్గముకు అమూల్యమయినది. ఈపాలన

పద్ధతిని సవ్యమార్గమునను ఆయారాష్ట్రములమధ్య విభేదము లేకుండను, సాగించుటకు 3 గ్గురు సభ్యుల పార్లమెంటుకమిటీని కాంగ్రెసుకార్యవర్గవారేర్పర్చిరి.

అందులో సభ్యులు, వారు శ్రీ వల్లభభాయి పటేలు, రాజేంద్రప్రసాదు, మౌలానా అబుల్ కలాంగారును. వారు ముగ్గురును ఆలోచించి కాంగ్రెసుపాలనకు రాష్ట్రీయప్రభుత్వములకు సంబంధించిన చాలముఖ్యసమస్యలను వెంటవెంటనే పరిష్కరించుచుండిరి. ఇందులో గొప్పపరిజ్ఞానము చాతుర్యమును కావలెను. తరువాత, వాయువ్యసరిహద్దురాష్ట్రంలోను అస్సాంలోనుగూడ కాంగ్రెసుమంత్రిత్వ మేర్పడి, అక్కడి ముఖ్యసమస్యల ఆజాదుగారే పరిష్కరించుచుండిరి. ఇందుకు తోడు, తక్కిన రాష్ట్రము లోను మౌలానా అజాదుగారికి చాలకార్యము తగిలినది. ముస్లిములు హెచ్చుగానున్న తక్కిన రాష్ట్రములలో కాంగ్రెసుమంత్రిత్వము లేదు. కాని, అక్కడ ముస్లిములేసునారుడు. హెచ్చుసంఖ్యాగ రాలేదు. అక్కడ మిశ్రితమంత్రివర్గము లేర్పడినవి. ఈలోగా ముస్లిము లీగు నియ తయుడు జిన్నాగారు జాతీయభావము నసలేవదలి, కేవలం అధికారప్రాప్తి సాంఘికస్వలాభమునేతను ఆదర్శముగ పెట్టుకొన్నారు. అందువల్ల అక్కడిపరిస్థితులు క్లిష్టముగ పరిణమించినవి. ఆజాదు స్వరాష్ట్రము బెంగాలులో హెచ్చుమంది ముస్లిములు. ముస్లిం ఆధిక్యరాష్ట్రాలలో అదేపెద్దది. 1937 ఎన్ని

కలో ముస్లింలీగుకన్న 'ప్రజాపక్షం' వారే హెచ్చుమందిజయించిరి. వారాఫ్రిలులో కాంగ్రెసుతో కలసి, బెంగాలులోమంత్రి ప్రభుత్వమేర్పర్చ సిద్ధమయిరి. కాని అప్పటిగవర్నర్లు హామీయివ్వలేదని, కాంగ్రెసు మంత్రిత్వము కొప్పుకోలేదు. ఈయదనలో బెంగాలు ప్రజాపక్షముతో లీగుపక్షము కలసి మంత్రివర్గమేర్పర్చెను. సింధులో కొంతకాలము లీగుపక్షమును కొంతకాలం ఆజాదుగారి సలహాపైన అల్లాభక్షుగారి నాయకత్వమున (కాంగ్రెసు తోడ్పాటుతో) జాతీయ ముస్లిములును మంత్రిత్వం వహించిరి. పంజాబులోను లీగుకు బదులు యూనియనిస్టుపక్ష మధికారముకు వచ్చెను.

కొందరు సాంఘికతత్వపువారు విభేదములు పెంచిరి. హింసాధోరణిచూపిరి; అందువల్ల, కేవలం సాంఘికతత్వపు సంఘసభ్యులు కాంగ్రెసులోనుండకూడదని ఆజాదు నెహ్రూ మున్నగు కాంగ్రెసు అధికారులు నిర్ణయించిరి. అంతట, ఇదివరలో కాంగ్రెసు ముస్లింలీగుల సభ్యులైన చౌదరీఖలీ ఖజ్జమాన్, హాజ్రత్ మోహాని వగైరాలు కాంగ్రెసునువిడచి, శాసనసభలలోను బయటను కాంగ్రెసుకు వ్యతిరేకప్రచార మారంభించిరి. ఈస్థితిలో మౌలానా ఆజదు చాలజాగ్రత్తతో చాతుర్యంతో వర్తించి, ఆయాప్రాంతములం దేర్పడిన సమస్యలనెంతో యుక్తితో పరిష్కరించిరి. అంతకుపూర్వం కాంగ్రెసులో ప్రముఖనాయకులైన ఆజదకు సహకారులైన డా॥ అన్సారీ,

హాకీంఅజ్మల్ ఖానుగారలు దురదృష్టమున మరణించినందున, ఆజాదేజాతీయ ముస్లిములందరి ముఖ్యనాయకుడై, హిందూ ముస్లింమైత్రికి ప్రత్యేకశ్రద్ధను బాధ్యతను వహించవలసివచ్చినది. ఈసాంఘికమైత్రి నెట్లైన చెడగొట్టి, మరలసాంఘికతత్వపు సమస్యలకే ప్రాముఖ్యంకలిగించివారిలో కాంగ్రెసుప్రాబల్యమును నశింపజేయుటకు బ్రిటిషు అధికారులు ప్రముఖులు లోలోనగోతులు త్రవ్వుచు ప్రయత్నించుచుండిరి.

---

# 13. యుద్ధారంభం.

ఈ పార్లమెంటరీబోర్డు సలహాప్రకారం కాంగ్రెసు రాష్ట్రాలలో అల్పసంఖ్యాకవర్గాలకు సౌకర్యము లిచ్చిరి, జనులలో జాతీయతనే వ్యాపింపజేసిరి. కొన్ని బ్రిటిషుపత్రికలకు కూటనీతిపరులకు యిది రుచించలేదు. అల్పసంఖ్యాసంఘముల కన్యాయముజరుగుచున్నదని అపవాదమారంభించి, కాంగ్రెసు వ్యతిరేకులకు ప్రోత్సాహమారంభించెను. ఈకేకను ముస్లింలీగువారందుకొన్నారు. ప్రత్యేకనియోజకపద్ధతి ప్రతినిధ్యము వలన శాసనసభలలోను బయటను సంఘర్షము హెచ్చినది. ఈలోగా కేంద్రప్రభుత్వాలో 1935 సం॥ చట్టంప్రకారం ఫెడరల్ (సమిష్టి) పద్ధతినిపెట్టి రాజాంగం మార్చవేసియుండెను.

అందుకు ప్రజాశక్తి బలపడి హిందూమహమ్మదీయులకు మైత్రి కావలసియుండెను. కాని, బ్రిటిషువారు కూటనీతితో కులతత్వపు ద్వేషంగల ముస్లిములీగుకు మద్దతునిచ్చిరి; ఇట్లే స్వదేశ సంస్థానములలో కొన్ని హిందూరాజ్యాలని కొన్ని ముస్లిం రాజ్యాలని విభేదములు పెట్టిరి. సంస్థాన ప్రజలకు నామరూపములు లేకుండ, అచ్చటి రాజుల నిరంకుశత్వము ప్రోత్సహించిరి. వారియండజూచుకొని రాజులు వీరి వీరి సంస్థాన రాజ్యాలలో ప్రజాయత్తత కొప్పుకోక ప్రజామండలులను తృణీకరించిరి. ఇట్లు అంతటను సంక్షుభము పొడచూపెను. హిందూ ముస్లిము సంఘములనైక్య స్నేహం మైక్యభావం కలిగించి, ముస్లింప్రముఖుల అనుమానములు పోగొట్టు ఉదారుడగు ముస్లింనాయకుడు జాతీయ మహోద్యమ సంధాయకుడు కావలె. 1937 సాలు తరువాత (1940 లో తత్కాలమును తప్ప) మరల కాంగ్రెసుకు ముస్లిం నాయకులు రాలేదు. మౌలానా ఆజాదు మంచి కార్యదక్షుడు, రాజనీతిజ్ఞుడు. ఆయనను రాష్ట్రపతిత్వమును రమ్మని గాంధి నెహ్రూ ప్రసాదుగారలు చాల సార్లు కోరినను ఆజాదుగారందు కొప్పుకోలేదు. తాను ప్రాముఖ్యమునకు వచ్చుట కిష్టపడని సౌమ్యుడు, వినమ్రుడు, సాత్విక భావుడు, రాజకీయ కోలాహలంలో చిక్కుకోక, ఆత్మసాధనకు లోకసంస్కృతిపరిశుద్ధికి సాంఘికమైత్రికి నే కృషి చేయ దలచెను. గాంధిమహాత్ముడు 1933 ఆఖరున తొందర చేసినను,

తనకు స్వస్థతిగా లేదని, పార్లమెంటరీ కమిటీభారములోనే తనశక్తి వినియుక్తం కావలె నని చెప్పి తప్పుకొనెను. అంతట శ్రీ డా॥ పట్టాభిగారికి శ్రీ సుభాసబోసుకు పోటీ జరిగినది. కొందరు కాంగ్రెసులో కుడిపక్షము వామపక్షము అని విభేదాలుపెట్టి, నాయకులపైన అసంతృప్తిగలవారిని చేరదీసిరి. ఆ సాలు యెన్నికలలో శ్రీ పట్టాభిగారికన్న శ్రీ సుభాసబోసుకే హెచ్చువోట్లు వచ్చుట కొన్ని ప్రత్యేక కారణములవల్ల జరిగినది. ఈ యెన్నికఫలితము తెలియగనే, గాంధిమహాత్ముడు యిది తనకే ఓటమి యనెను. శ్రీ సుభాసు సహచరులు 'ప్రజాభిప్రాయమప్పుడు గాంధి సిద్ధాంతమునకు వ్యతిరిక్తము, తమకనుకూలము' అని భ్రమించిరి. ఇది అసత్యమని దేశము గాంధిపక్షమునే అనుసరించుచున్నదని 1939 మార్చిలో జరిగిన కాంగ్రెసుమహాసభలోను, ఆ మే నెలలో అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభలోను తేలినది. సుభాసుగారు తృప్తికరమగు కార్యసభ కార్యక్రమం యేర్పరుచుకోలేక, అధ్యక్షతను వదలుకొనిరి. అప్పుడును మౌలానా ఆజాదుగారధ్యక్షతకు కోరబడిరి. కాని అస్వస్థతవల్ల ఆయన నిరాకరించిరి. కనుక శ్రీ రాజేంద్రబాబు అధ్యక్షులైనాడు.

అప్పటినుంచీ దేశములో క్రమంగా పరిస్థితులువిషమమయినవి. కాంగ్రెసుకు ముస్లిములీగుకు సమాఖ్యకై చేసిన ప్రయత్నములు జిన్నాగారిపట్టుదలవల్ల నిష్ఫలమైనవి. కేంద్రములో

'ఫెడరలు రాజ్యాంగము పెట్టుదుము' సర్కారు నటన జేసిరి. దేశీయరాజ్యములలో ప్రజాయత్త ప్రభుత్వము లేర్పర్చి, కేంద్రసభలలో సంస్థానములకిచ్చు స్థానములకు అక్కడి ప్రజాసభలెన్నుకొను ప్రతినిధులను సభ్యులజేయుట న్యాయము. కాని ఆ పథకములో బ్రిటిషు సర్కారుకు కీలుబొమ్మలగు సంస్థానరాజు లొప్పుకోలేదని సాకుతో బ్రిటిషు అధికారులును రాజీకి నిరాకరించిరి.

ఈచిక్కు స్థితిలో 1939 సెప్టెంబరులో రెండవ ప్రపంచమహాయుద్ధ మారంభించినది. ఇందును గూర్చి బ్రిటిషువారు తమ కాపులగు 'డొమినియను' రాజ్యములతో ముందుగా సంప్రతించిరి; ఐరిషు రాజ్యము తటస్థముగనున్నది; తక్కిన సామ్రాజ్యము జర్మనీతో యుద్ధమునకు పూనుకొన్నది.

ఈకాలపు యుద్ధములు దగుటవలన ప్రతిదేశపు ఆర్థికాది పరిస్థితులు తారుమారై పోవును కనుక, మన దేశపు ప్రజాప్రతినిధులగూడ ముందుగ సంప్రతించుట న్యాయము. కాని, మన దేశము బ్రిటిషువారి సంరక్షిత పాలనలో నున్నది. కనుక, వారు మన రాష్ట్రమంత్రులతో నైన సభలతో గూడ సంప్రతింపు లేకుండ, మన దేశమును గూడ తమ వైరపు యుద్ధమునకు దింపి, సేనలను ముందే విదేశాలకు పంపివేసి, మన రాజ్యపు ధనజనాదులను యుద్ధయజ్ఞమున హోమము చేయదొడగిరి. 'అదేమి' యని కొందరడుగగా, 'మేము పోలండు స్వాతంత్ర్యము నిలువబెట్టి,

హిట్లరుదౌర్జన్యమునుండి దానిని రక్షింపబోదుము; లోకక్షేమముకే ఈయుద్ధము' అనిరి. "అట్లైన, మాకునిష్టమే; జాతుల స్వాతంత్ర్యము మీసామ్రాజ్యములోను ఉండునా? మాదేశమిప్పుడు మీనిరంకుశపాలనలో కుళ్ళుమన్నది. తనకుమాలిన ధర్మము లేదుగదా! కనుక, ఈయుద్ధాంతమందైన మాదేశముకు స్వేచ్ఛనిత్తురా? ఆమాట దేశమునకు నిప్పుడు తేటపరచి, వీలైనమట్టుకు మాకిప్పుడధికార మిచ్చినచాలు, మాపూర్ణ శక్తి మీకు సాయము చేతుము" అని కాంగ్రెసు కార్యసంఘమువారనిరి. కాని బ్రిటిషుసర్కారు అందుకొప్పుకోలేదు. పోలండుకైతే తాముచూపు కరుణారసంలో కొంతమైనను దానికన్న చాలరెట్లు పెద్దదై బాధపడు తమవశములోని యీదేశముకుచూపుట లేదు; "బ్రిటిషువారు తమ సామ్రాజ్యబలముకే యీయుద్ధమారంభించి, మనల నందు కాహుతిచేయుచున్నారు; కనుక, అందు పాల్గొనకూడదు" అని కాంగ్రెసు నిర్ణయించెను; ఆప్రకారం కాంగ్రెసుమంత్రివర్గములు పరిపాలనను 1939 అక్టోబరులో వదలుకొన్నవి. దేశములో మరల బ్రిటిషు నిరంకుశత నిరాఘాటంగా సాగినది. చాలమంది జాతీయసేవకులు అరెస్టులై నిర్బంధశాలల పాలయినారు.

లోకమంతటను మరల భయంకరమగు హింసాతత్త్వము చెలరేగి డి. దీనిగాలి ఈ దేశమునకు వ్యాపించినది. అల్పసంఖ్యా సంఘాలను కూడదీసి కాంగ్రెసు వ్యతిరేకులుగ జేసి బుజ్జగించు

టకు ప్రభుత్వవర్గంలో పాతాళహోమము జరిగెను; జాతీయవాదు లీపక్షవ్యూహము నెట్లో ఛేదింపవలె. కాంగ్రెసువారు మంత్రిత్వంవదలగనే, జిన్నాగారు కొత్తపంథానారంభించిరి. అందువల్ల ముస్లిములకు మోక్షము గల్గినట్లు, దేశమంతటను ముస్లింలగువారిచేత మహోత్సవములు జరిగించిరి. గాంధి నెహ్రూగార్ల సందేశం (ఒకమూల సంప్రతింపులు సాగుచున్నను) జిన్నాగారు వినిపించుకోక దేశమంతట సాంఘిక ద్వేషం రేపిరి; ఈ ధోరణిని ప్రతిఘటించెనని ఆజాదుగారిని పడతిట్టి, దూషించిరి. ఆజాదుగారెంతో సౌమ్యతతో హిందూముస్లిం సఖ్యమును జాతీయ దృక్పథమును కాపాడుటకు కృషిచేయుచుండిరి.

---

## 14 రాష్ట్ర ప్రతిత్వము.

కాంగ్రెసువారు రాజ్యాంగపు మంత్రిత్వము వదలినారు. మరల జాతీయసమరమారంభించును. దేశము విషమస్థితిలో నున్నది. అప్పుడు కాంగ్రెసు అధ్యక్షస్థానము కభ్యర్థిగ ఆజాదుగారిని కాంగ్రెసు కార్యసమితివారు నియమించిరి. తుదకెట్లో అందుకాయన యంగీకరించిరి. 1923 డిశంబరులో కాకినాడ కాంగ్రెసుకు మహమ్మదాలీయు, 1927 లో మద్రాసుకాంగ్రెసుకు డాక్టరు అన్సారీయు, అధ్యక్షులైరి. మరల ముస్లిములు

అధ్యక్షులుకాలేదు. మరియు ఆయన ప్రజాసేవను బట్టిఆజాదు లోగడనే రాష్ట్రపతికావలసియుండెను. ఇప్పుడు ఆజాదుగారినేక కంఠముగానెన్నుకోదగియుండెను. కాని, ఎం. ఎన్. రాయిగా రాయనకెదురుగ పోటీచేసినారు; మహాలానాఆజాదు గాంధీ పక్షీయుడు. రాయిగారు ఇదివరలో విప్లవవాదులు, మొదట బాంబువిప్లవములో బాల్గొని, అంతట అమెరికా, జర్మనీ, రష్యా చైనా వగైరాలలో తిరిగి విప్లవములసాగించిన క్రాంతి వాది. ఉభయులును దేశముకు సంపూర్ణ స్వాతంత్ర్యము "ముఖమల్ ఆజాదీ', కావలెనను వారే. అయితే వారిధోరణి లోను నైతికాశయములలోను భేదమున్నది. ఆజాదుగారు అహింసావాది, వర్గసమన్వయము వాంఛి 'మైత్రి, నిర్మాణ కార్యక్రమము వృద్ధిచేసి, తద్వారా దేశాభ్యుదయం గల్పింప వలెనను; జాతీయతకు ఆస్తికత ప్రాముఖ్యమిచ్చును. కాని, రాయ్‌గారు పామరజనులకు కూలీలకు రాజకీయంగా తీవ్రోద్రే పనగల్గించి, సమ్మెలు, ప్రతిష్టంభములు సాగించి, ధనాఢ్యుల నిర్బంధముగ కూలదోసి వర్గసంఘర్షము ద్వారా క్రాంతిగల్పింప వలెనని, పుంజీపతుల దొలగింపవలెనని, బోధించెను; వామ పక్షీయుడైనను, కాంగ్రెసు సామ్యవాదపక్షముతో కలహించెను. సామ్రాజ్య విరోధనం మనే లోలోన జాతీయతను నిరసించెను. ఎట్లైననేమి, తుదకు ది 15-2-1940 తేదీని అన్ని రాష్ట్రములలో అధ్యక్షునదని కెన్నికజరిగి, అన్నిటిలోను

ఆజాదుగారికే హెచ్చువోట్లు వచ్చినవి. రాయిగారికి మొత్తం 187 వోట్లుమాత్రంరాగా, ఆజాదుగారికి 1853 వోట్లువచ్చినవి. పోటీమాత్రం చాలతీవ్రంగా ఉండినది.

ఇట్లు బహుజనసమ్మతితో మౌలానా ఆజాదుగారప్పుడు కాంగ్రెసుఅధ్యక్షులుగ ఎన్నకోబడిరి. (బోసుపక్షీయులీయెన్నికలో తటస్థముగనుందురని, శ్రీసుభాసబోసుగారప్రకటించిరి.)

ఈయెన్నికవల్ల కొన్నిఅంశాలు స్పష్టమయినవి. దేశము గాంధిగారి నాయకత్వమును అహింసాసిద్ధాంతమును. వర్గసమన్వయమును వరించవని, వర్గసంఘర్షమును హింసాతత్వమును యీ దేశముకు సరిపడదని,విశదమైనది. హిందువులు స్వసంఘాభిమానులేయని, ముస్లిములకన్యాయముచేతురనికొందరుముసిములు బ్రిటిషువారు ననుచుండిరి. అది నిజముకాదని, గుణసామర్థ్యములబట్టి మహమ్మదీయులను హిందువులాదరించి అధికారమిచ్చుట కభ్యంతరముండదనియు, వెల్లడియైనది. ఆఎన్నికకు వోటరులగు కాంగ్రెసు ప్రతినిధులలో హిందువులే ముస్లిములకన్న చాలరెట్లు హెచ్చుమంది. అయినను హిందువులగు రాయిగారికన్న నిష్పాయత మహమ్మదీయులగు మౌలానా ఆజాదుకే పదిరెట్లు హెచ్చువోట్లువచ్చుట గొప్పవిశేషము. అప్పటికి ఎం. ఎన్. రాయిగారు ప్రజ్ఞ వ్యక్తిత్వము ప్రచారశక్తియుగలవాడని పేరుండెను. ఆయనతో పోటీలో అజాదు

గారికిట్లు అఖండ జయముగల్గుటబట్టి, హిందూముస్లిం సంఘములమధ్య అసలులో మిత్రిత్వమేకలదని వ్యక్తము. నిర్మాణ కార్యక్రమము నాదరించి పోషించు అబుల్‌కలాముగారికి వచ్చినవోట్లనుబట్టి దేశముకు నిర్మాణ కార్యక్రమువసరమని ప్రతినిధులు గుర్తించిరనియు చెప్పవచ్చును. రాయిగారు కేవలం సాంఖ్యవాది, ఈశ్వరవిశ్వాసములేనివాడు, అజాదుగారు కేవలం ధార్మికుడు, ఆస్తికుడు, మహాభక్తుడు; జీవిత దృక్పథములోను వారిమధ్య భేదము హెచ్చినది.

---

# 15. రామగఢ్ కాంగ్రెస్.

1940 మార్చిలో జరిగిన జాతీయమహాసభ 53 వది. మన భారతదేశముకు గ్రామములే ప్రాణము; కనుక, గాంధిగారి సలహాప్రకారం కొన్ని యేండ్లనుండి, కాంగ్రెసు మహాసభను చిన్నగ్రామములలోనే జరుపసాగిరి.

మొదటి గ్రామకాంగ్రెసు 1936 సాలాఖరున మహారాష్ట్రప్రాంతపు ఫెయిజ్‌పురంలో జరిగినది. రెండవది 1938 ఫిబ్రివరిలో గుజరాతు ప్రాంతపు హరిపురయందు, మూడవది 1939 మార్చిలో మహాకోసలపు త్రిపురిలోను నెరవేరినది. 4 వ గ్రామకాంగ్రెసు రామగఢ్‌లో మౌలానా ఆజాదుగారి అధ్యక్షతను 1940 మార్చి 19, 20 తేదీలలో జరిగినది,

ఈ రామగఢ్ బీహారుతూర్పుభాగంలోని హాజారిబాగు జిల్లాలో ఛోటానాగపుర సంస్థానంలోనిది. దీని జమీందారు ఒక క్షత్రియయువకుడు. రామగఢు 17 వ శతాబ్దిలో ఆసంస్థానపు రాజధాని, గొప్పదుర్గము. కాని, తరువాత రాజధాని మారెను; ఇది గంగకు దక్షిణ ఉపనదియగు 'దామోదర'నదీ తీరమందున్నది. * ఈ ప్రాంతమంతయు కొండనేల; చుట్టుపట్ల గిరులు అడవులు, దగ్గరనే బొగ్గు అభ్రకము వగైరా గనులున్నవి. ఈజిల్లాలో నున్న ఖనిజసంపద అద్భుత మయినది. పారిశ్రామికాగ్రణియగు "టాటా" గారి వ్యాపార సంఘము గొప్ప లోహకర్మాగారమును దీనిసమీపంలోనున్న 'సాక్షి'లో గట్టినారు. ఆకుగ్రామ మిప్పుడాపరిశ్రమచే 2 లక్షలజనుల మహానగరమై "జంషెడ్పుర" మనబడుచున్నది. ఇంతటిలోహకర్మాగార మాసియాలోను బ్రిటిషుసామ్రాజ్యములోను యింకెక్కడను లేదు.

ఈ రామగఢు చుట్టు ప్రకృతిదేవి పుష్పగిరివ్రజముల నుంచినది. ఈప్రదేశము వృక్షాదులతో కలకలలాడుచుశోభిల్లుచుండును. ఇట్టి ప్రకృతిపరిస్థితులలో కాంగ్రెసునగరమునిర్మించి

---

* ఈ దామోదరనదికొండలనుండి క్రిందపడుచోట గొప్పజలపాతము కల్పర్చి, అక్కడ గొప్ప విద్యుచ్ఛక్తి పుట్టించుటకు కాలువల యేర్పాటుల ద్వారా ఆప్రాంతమంతను సాగుకుదచ్చి సస్యభరితం చేయుటకును, మన జాతీయప్రభుత్వంవారి సాలున ప్రారంభించినారు.

దానికి బీహారులో జాతీయముస్లిం నాయకుడై, కీర్తిశేషుడైన 'మఝరల్ హక్కు'గారికి స్మారకంగా "మఝర్ పుర" మని పేరుబెట్టిరి.

మామూలుప్రకారం ఆ కాంగ్రెసు కంగముగ గొప్ప స్వదేశీ ఖాదీప్రదర్శనముపెట్టినారు. ఇందు రకరకముల చక్కని ఖద్దరుబట్టలు చిత్రవిచిత్రముగు చేతి శిల్పపు వస్తువులు ప్రేక్షకుల రంజింపజేయుచు, భారతీయ ప్రజ్ఞకు, కళకు, ఆర్థికసంపన్నతకు నిదర్శనముగ నుండెను. ఈ ప్రదర్శనమును ఆ మార్చి 14వ తేదీని గాంధీమహాత్ముడు ప్రారంభించెను. "మన దేశము నకు గ్రామములే ప్రాణము. ఖద్దరు వగైరా గ్రామపరిశ్రమలు దేశమంతటను అభివృద్ధి పొందవలె, అప్పుడే దేశమునకు నిజమైన ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యములు లభించును; కనుక ప్రజాక్షేమపరులందరు గ్రామపరిశ్రమలను వృద్ధిచేయుటకు, వాటినే వాడుటకు కృషిచేయవలె. సాంఘికజీవితంలో ఖద్దరు వగైరా గ్రామపరిశ్రమలకే ప్రాముఖ్యముండవలె" అనిమృదు మధురవచనములతో ఆయన ఉద్బోధించినారు.

మరునాడు (19-3-40 తేదీని) ఉదయమునకు ఆజాదుగారితరనాయకులతో కలసి కలకత్తానుండి దయచేసిరి. ఆయనను అప్పటి రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాదుగారిని మయూర

రథములో నెక్కించిరి. పలురంగుల మనోజ్ఞపుష్పఫలాలు గల వృక్షములమధ్య సూర్యకాంతి ప్రసరించు చుండ ఉత్సవము జనుల కానందకరమయినది. నాయకులు, ప్రతినిధులు, వాలంటీర్లు, ప్రేక్షకులు, ఆప్రాంతపు ఆదిమజనులు, ఇట్టి వివిధ రీతుల స్త్రీపురుషులతో నాకటీరనగరము నిండిపోయినది; మౌలానా గారి అధ్యక్షత హిందూముస్లిము మైత్రికి స్వాతంత్ర్యసాధనకు శుభసూచకము; మొగలులకాలపు శిల్పకళ యౌన్నత్యమును దెల్పు గోపురముతో ముఖద్వారము, లోకోత్తర పాలకుడై, సర్వమాన్యుడై, అహింసాస్థాపకుడైన అశోకచక్రవర్తి కీర్తి స్తంభమును స్మరింపజేయు శిలాస్తంభము, కాంగ్రెసురంగము కలంకారమై, భారతీయ సంస్కృతికిని జాతీయాభివృద్ధికిని అహింసాధైర్యములే మూలాధారములని స్ఫురింపజేసెను; ముఖ ద్వారంవద్ద 30 అడుగుల యెత్తుగల ఆ శిలాస్తంభపు అగ్రమున 19-3-1940 తేది ఉదయమున మౌలానా అబుల్ కలాం గారు జాతీయ పతాకమును ప్రతిష్ఠించిరి. అప్పుడు నెహ్రు, పటేల్, పట్టాభిమున్నగు తక్కిన నాయకులు పదివేల జనము వచ్చియుండ వందేమాతరం గీతమును ఝండాగీతమును పాడిన మీదట, జాతీయధ్వజపు ప్రాముఖ్యము, దాని ఆదర్శచిహ్నమును గూర్చి, ఆజాదుగారు ఉపన్యసించిరి.

అంతట, మహాసభ సాయంకాలము కూడు వేళకుముందే ఆకాశము మేఘావృతమై ఉరుములు మెరుపులు ప్రత్యక్షమైనవి;

కుంభవృష్టివల్ల సభాస్థలి జలమయమైనది. సాయంసంధ్యలో విద్యుల్లతలు కీర్తించు వరుణదేవుడిట్లు అకాలవర్షముగ సభ్యులకు ప్రత్యక్షమగుట విచిత్రము. ఇక బ్రిటిషుప్రభుత్వముతో తీవ్ర సంఘర్షము రానున్నదని, అందుకు ప్రజాప్రతినిధులు సిద్ధంగా వలెనని, ఈశ్వరుడు సూచించెనన్నట్లు తోచెను.

ప్రతినిధుల యోగ్యత నీశ్వరుడిట్లు పరీక్షించెనని కొందరి యూహ. వర్షము వెలిసినపిమ్మట సభ నెట్లో సాగించిరి. వేగముగ తమ స్వాగతోపన్యాసము నిచ్చుచు "ఈప్రాంత మగు బీహారురాష్ట్రముఆరంభమందువిదేహరాజ్యము,తరువాత జరాసంధుని మగధరాజ్యమును ఇదే; బుద్ధమహావీరులవతరించి ఈప్రాంతమును పవిత్రము చేసిరి. ఈ ప్రాంతమందు పూర్వం ప్రజాస్వామ్యపు గణరాజ్యము లుండెను. తరువాత మౌర్య సామ్రాజ్యము వెలసెను. భౌతికసంపత్తులో నీప్రాంత మితర ప్రాంతములకన్న గొప్పది. ఆధునికంలో గాంధిమహాత్ము డీదేశంలో మొదటి సత్యాగ్రహము నిక్కడి చంపారణులోనే సాగించి, జయ మొందెను. కాంగ్రెసుకార్యక్రమము సాగించు టకు మేము సంసిద్ధులము. ప్రజాప్రతినిధులలో ఐకమత్యము, శ్రద్ధ, క్రమశిక్షణయుంటే, తమసంస్కృతిని రక్షించుకొంటే, అట్టివారి నెవరును జయింపలేరని పూర్వము బుద్ధదేవుడీప్రాంత ములో చేసిన ఉపదేశము నేటికిని వర్తించును" అని స్వాగత సమితికధ్యక్షులగు శ్రీ రాజేంద్రప్రసాదుగారు హెచ్చరించిరి.

అంతట అధ్యక్షుడగు మౌలానా ఆజాదుగారు హిందూస్థానిలో తమ అధ్యక్షవక్తృతను మహాసభలో సూక్ష్మముగా వినిపించిరి. యుద్ధారంభమునుండి బ్రిటిషువారికి కాంగ్రెసునకు జరిగిన చర్చను సాంఘికసమస్యను క్రోడీకరించి, మనదేశమునకు సంపూర్ణస్వరాజ్యమే కావలెనని, అందుకు నిర్మాణకార్యక్రమము అహింసాయుద్ధమునే సాధనములని, సాంఘిక కలహములవల్ల అన్నిసంఘములకును నష్టము కలుగుచున్నదని, ముస్లింసంస్కృతి వృద్ధికిని జాతీయతయే మార్గమని, చక్కని హేతువాదముతో నిరూపించిరి.*

ఆ యుపన్యాసము జనులందరిని, ముఖ్యముగ మహమ్మదీయులందరిని, దేశసేవకు ప్రేరేపించుచు, శ్రీ మౌలానాగారి కార్యదీక్షకు, ఉదారభావమునకు నిదర్శనమై యున్నది.

ఆ కాంగ్రెసుసమావేశంలో ఒకే ముఖ్యమైన తీర్మానము చేసినారు. 'భారతీయులకు సంపూర్ణస్వరాజ్యమే పరమావధి. ప్రస్తుతము యూరపులో జరుగు యుద్ధమునకు (1914లోని యుద్ధమువలె) తమసామ్రాజ్యమును బలపరచుకొనుటే బ్రిటిషు వారి ముఖ్యోద్దేశము. అహింసాపద్ధతిని పోరి స్వాతంత్ర్యమును సంపాదించుకొనుటకు భారతీయులు సిద్ధమై నిర్మాణకార్యక్రమము నింకను సాగించవలె. గాంధీమహాత్ముడు చూపు మార్గ

* ఆ యధ్యక్షోపన్యాసపు సారము దీనిపిమ్మట యథాతథముగ నీయబడినది.

ననుసరింపవలె' అని దీని సారాంశము. ఈ తీర్మానమును శ్రీ జవాహర్లాలు నెహ్రూగారు రుపపాదించగా శ్రీ కృపాలినీ గారు సమర్థించిరి. మరునాడుదయమున జండాచౌకు నెదుట యేబదివేల జనులయెదుట మహాసభజరిగి ప్రత్యర్థి సవరణలన్ని యు పోయి, అసలు తీర్మానము అత్యధికులగు ప్రతినిధులచే నంగీకరింపబడినది.

"ముందు భారతరాజ్యాంగము బ్రిటిషుసామ్రాజ్యంతో సంబంధములేకుండ, ఈ దేశపు ప్రజలందరు ఎన్నుకొను ప్రతినిధులందరి రాజ్యాంగ నిర్మాణపరిషత్తుద్వారానే, అల్పసంఖ్యలకు తగురక్షణ హక్కులతోసహా తయారయి, ఆప్రకారం అమలు జరుగవలె"ననిగూడ తీర్మానంలోచేర్చి ఆమోదించిరి. చుట్టుకొండలమధ్య జయధ్వనులు ప్రతిధ్వనించుచుంటే, పైన ఆకాశంలో కారుమబ్బులు నలుదిశలను వేగంగా వ్యాపించు చుకుంభవృష్టికి క్రిందికిదిగుచుండగా, 50 వేలమంది సంపూర్ణ సంతోషం తెలిపిరి.

అంతట గాంధిమహాత్ముడు క్రమశిక్షణకార్యదీక్షకలిగి, ఇంకను చురుకుగ నిర్మాణకార్యక్రమము సాగినపుడు, అట్లు దేశము త్వరలో తయారుకావలెను, ఆమీదనే సత్యాగ్రహము వీలగు"నని ప్రబోధించెను. పిమ్మట, అధ్యక్షులగు మౌలానా ఆజాదు గాంధిమహాత్ముని బోధలను జనులందరనుసరించవలెనని హెచ్చరికతో సభను పూర్తిచేసినారు.

# 16. అధ్యక్ష వక్తృత.

రామగఢు కాంగ్రెసులో 19-3-40 తేదీని మౌలానా ఆజాదుగారు అధ్యక్ష వక్తృతలో ముఖ్యసమస్యలగూర్చి యీక్రిందిరీతిని ప్రబోధించినారు.

1923 లో, ఈజాతీయమహాసభకు మీరు నన్నధ్యక్షునిగ జేసియుండిరి; ఈ 17 ఏండ్లలో ఎన్నియో అంచెలుదాటినాము. కష్టములేర్పడి ఒకప్పుడు నడక మందగించినను, సందేహించక ముందుకే పోవుచున్నాము.

1923 లో కంటె ఇప్పుడు మనగమ్యము దగ్గరనే కనబడుచున్నది. అయితే లక్ష్యము దగ్గరబడినకొలది పోరాటపు చిక్కులు హెచ్చుచున్నవి యుక్తమార్గముతప్పి తప్పుదారి బట్టితిమా, క్రొత్తచిక్కులలో బడుదుము. 1936 లో లక్నో కాంగ్రెసులోను దరిమిలాను అంతర్జాతీయస్థితినిగూర్చి గొప్ప తీర్మానముల జేసితిమి. ప్రపంచమందిపుడు అన్యోన్యసామీప్యము హెచ్చినది. ఒకప్రాంతపు భావతరంగములు వెంటనే లోకమంతటను వ్యాపించును. పరస్పరం పరిణామము కలుగుచుండును. కనుకనే ప్రజాతంత్రతను వ్యక్తిస్వేచ్ఛను విరోధించు 'ఫాసిజము'ను 'నాజీజము'ను మనతీర్మానాలలో ఖండించియున్నాము. ఈరెండుఉద్యమాలు ప్రమాదకరమై లోకక్షేమమును బాధించునని తోచియే, మనమట్లు తీర్మానించినాము.

అయితే, ఈ క్రొత్తయుద్ధమూలకమన్న (నిజంగా బ్రిటిషు సామ్రాజ్యపుతత్వమే లోకప్రజాతుల స్వాతంత్ర్యము కెక్కువ హానికరము; మరియు పైయున్నమా లెక్కచేసినట్లయితే, బ్రిటిషుసామ్రాజ్యతత్వము మననెత్తిపై కెక్కి మనపై పెత్తనం చలాయించుచున్నది. వారిమధ్య తగవులవల్లనే ఈయూరోపులో యుద్ధమువచ్చినది. అందులో బంధితులము సాయపడజాలము. మనకుముందు స్వేచ్ఛయేర్పడవలె; అప్పుడు కర్తవ్యాన్ని నిర్ణయించుకోగలము

'స్వాతంత్ర్యము మనజన్మహక్కు; దానినివారించిన బ్రిటిషుసామ్రాజ్యపు తత్వమింకను అట్లే వెలుగుచుండుట స్పష్టము. అట్టిసామ్రాజ్యతత్వముకు మనముసాయపడకూడదు. 1939 సం॥ సెప్టెంబరులో యుద్ధపుపిడుగు వచ్చిపడినది.

1935 లో ఒకరాజ్యాంగమును మనకంటగట్టినారు. అప్పుడుమనకెంతో యధికారమిచ్చివేసినట్లు బ్రిటిషువారు నటించినారు. కాంగ్రెసు చర్చించి అతప్పుడురాజ్యాంగమును నిరాకరించినది. కాని, రాష్ట్రములలో పాలన నొకమరతుపైన సాగించిచూచితిమి 11 లో 8 రాష్ట్రాలందు పాలనచేసి బ్రిటిషురాజ్యాంతో తోడ్పడినాము; మనము నాజీలపద్ధతిని ఖండించి యున్నాము.

అయినను బ్రిటిషువారు ప్రాతపద్ధతులు మానలేదు; డొమినియను లన్నిటితో ముందుగ సంప్రతించిరి; అక్కడే

ప్రజాసభలు తమయభిప్రాయము తెల్పినారు. క్రిక్కానున్న బిరిష్ప్రభుత్వము "ఈ యుద్ధంలో బ్రిటిషువారికి తోడ్పడము, అల్ స్టరుసమస్య పరిష్కరించినతప్ప తటస్థులగుదుము" అని నిశ్చయించినారు. అందుకు బ్రిటనువారు నోరెత్తలేదు. కాని, బ్రిటిషుసర్కారు మనరాష్ట్రప్రభుత్వములను సభలను అసలే పలకరించక, మనదేశప్రజ నీయుద్ధము లోకి దింపివేసినారు. మనకు డొమినియను స్వత్వంమాత్ర మిత్తుమన్నారు; కాని అదిమైనను వారికి తోచినప్పుడేనట !

1914 లో బాల్కనుప్రాంతంలో యుద్ధాగ్నిరవ కన్పడగనే, చిన్నజాతులహక్కుల రక్షింతమని బ్రిటిష ఫ్రెంచివారలు కేకలారంభించిరి. పిమ్మట విల్సను అధ్యక్షుండు పెట్టిన 14 నియమాలు, ప్రగల్భాలును మంటగలసినవి. ఇంగ్లండు ఫ్రాంసులు విజయముతో మదించెను; వారి స్వార్థధోరణి అసహ్యము, తత్ఫలంగా ఇటలీలో ఫాసిస్టుతత్వము జర్మనీలో నాజీతత్వము నేర్పడినవి. వీటి నియంతృపద్ధతీ పశుబలమును లోకశాంతికి భంగకరమైనవి. అంతట అక్కడిరాజ్యములలోకొన్ని నియంతృరాజ్యములకు, కొన్ని ప్రజాయత్తములకు తోడ్పడసాగినవి. బ్రిటిషుసామ్రాజ్యము గోడమీదపిల్లివలె నుండినది. వారిది పైకిప్రజాయత్తమే. కాని, తమకెప్పటికైనను సోవియటురష్యాయే ప్రబలప్రత్యర్థియని, దానికన్న నాజీఫాసిస్టుల రాజ్యము లే మేలని అప్పటి బ్రిటిషప్రభుత్వము వారెంచి, లోపాయికారిగ నియం

తృ రాజ్యములనే ప్రోత్సహించిరి. అంతటవరుసగా అబిసీనియా
యూరపుప్రజల స్వాతంత్ర్య మణుగంటినది. పిమ్మట నాజీ
జర్మనీ మరీ ప్రబలమై దానివల్ల బ్రిటిషుసామ్రాజ్యపు బలమునకు
భంగముకల్గే స్థితివచ్చినది. కనుకనే, ప్రజాస్వతంత్ర రక్షణకను
పేరుపెట్టి బ్రిటిషుప్రభుత్వమువారిప్పుడు యుద్ధమునకు దిగినారు.
ఈపశుబలపు పోటీప్రదర్శనము లోకకంటకమైనది; బ్రిటిషు
వారి నినాదాలను లోకులందరికి వినిపించినారు.

మనతో సంప్రదించకుండనే 3-9-1939 తేదీని బ్రిటిషు
వారు యుద్ధం ప్రకటించగా, 7-9-39 తేదీకే కాంగ్రెసు కార్య
సంఘంవారీ విషయం చర్చించి, స్థితిగతులన్ని నిదానముతో
ఆలోచించినారు; ఈయుద్ధము సాగించుటలో బ్రిటిషువారి
యుద్దేశమెట్టిదో తెలిసినప్పుడే అది మనకు లోకమునకు క్షేమ
కరమగునో కాదో తేలును. “యుద్ధమెప్పుడును వినాశకము,
ఘోరము. ప్రజాస్వాతంత్ర్యము లోకశాంతియు సిద్ధించుటకే
యీయుద్ధమనుట నిజమైతే, అవి మనకును వర్తించవలెగదా!
కనుక, ఆయుద్దేశముల వ్యక్తపర్చుమ”ని కాంగ్రెసుకార్యసం
ఘము 14-9-40 తేదీని కోరినది. ఆకోరిక న్యాయ్యము,
నిరాక్షేపణీయము. ఇది బాధపడు మానవజాతికంతకూ కావ
లసినసమస్య. 25 ఏండ్లక్రిందట ఇట్టి ఘోరయుద్ధముసాగి లోక
మంతా నరకకూపమైనది. ఇప్పుడంతకన్న ఘోరనరకము
తెచ్చు ప్రయత్నము జరుగుచున్నది. పెద్దకబుర్ల ప్రచారంవల్ల

భోటీలు లోనిడ సమ్మోహితులై భ్రమించిరి; కాని. ఫలిత మేమైనది? అంతయు స్వప్నమువలె, అబద్ధమైనది. మరల యిదే భయ మారంభించినది. వెనుకటి యనుభవమునుబట్టి యిప్పుడు జ్ఞానం వచ్చినట్లే?

కాంగ్రెసువారి యాప్రశ్నకు ది 17-10-1939 తేదీని వైస్రాయిగారిచ్చిన జవాబు అయోమయంగా ఉన్నది. తామే మీ నిర్ణయించక బ్రిటిషుప్రధానిగారిచ్చిన యుపన్యాసం మాత్రమని తెల్పినారు. దానినికూడా విమర్శించగా, అందులో యూరపుశాంతియు అంతర్జాతీయ సంబంధాల గొడవమా త్రమున్నవి. 'స్వాతంత్ర్యము ప్రజాయత్తత' ప్రశంసయే లేదు. మనదేశంవిషయమై, 1919 సం॥ 1935 సం॥పు చట్టములోను చెప్పినఉద్దేశాలే ఖాయపర్చినారట; అంతకన్న విశేషము లేదు.

కనుక ముందుచర్య మనము నిర్ణయించుకోక తప్ప లేదు. 'ఈయుద్ధములో సహాయంచేస్తే అది బ్రిటిషుసామ్రా జ్యమునే మరింత బలపర్చును. కాంగెసు సంస్థ సామ్రాజ్య తత్వమును నిరోధించవలె! కనుక, అందుకై, కాంగ్రెసుమం త్రులందరు రాజీనామాచేయవలె' అని కాంగ్రెసు కార్యస మితి తీర్మానించినది. మంత్రులరాజీనామాతరువాత గాంధిమహా త్మునికి వైస్రాయికీ సంభాషణలుజరిగి, వైస్రాయిగారు 5-2-40 తేదీని ప్రచురణచేసినారు. 'పరిస్థితులబట్టి వీలైనంతత్వరలో డొమినియను హక్కునిచ్చుట బ్రిటిషు సర్కారు సంకల్పమట,

రాజ్యాంగమును ఇక్కడి యెన్నిక ప్రతినిధులే నిర్ణయించుటకు తామొప్పుకోరట. అనగా మన దేశమునకు స్వయంనిర్ణయపు వాక్కు ఉన్నదని బ్రిటను ఒప్పుకోదట.

ప్రజాయత్తత, స్వాతంత్ర్యము' అని ఈనాలుగేండ్లు బ్రిటిషు ఫ్రెంచి రాజనీతిజ్ఞులరచులే కాని, క్రియలో అవిలేవు. స్వతంత్రత యూరపుకే, ఆసియా ఆఫ్రికాల జనులాప్రశంస దేకూడదట! ఈ బ్రిటిషుమంత్రుల భావాలు గత 200 ఏండ్ల నుండి యూరపురాజ్యాల మనోభావములవంటివే; 18 వ 19 వ శతాబ్దులలో చెప్పిన స్వాతంత్ర్య సూత్రములను యూరపియనుజాతులకు మాత్రమే వర్తింపజేసిరి, అందును క్రైస్తవజాతులకే; ఇప్పుడు ఈ 20 వ శతాబ్దిమధ్యనూ అంతే. లోకంలో స్వేచ్ఛా మానవత్వాను లుండవలెనను ప్రచురణ మాత్రం పోలేదు!

మన జాతీయ స్వత్వము గూర్చి బ్రిటిషు అధికారులు పొడుగున అవలంబించిన నీతి అట్టిదే. లోకవృత్తాంతములు శరవేగమున ప్రసరించుచున్నవి. మన దేశముగూర్చి బ్రిటిషు వారి సామ్రాజ్యతత్వపుధోరణి మారలేదని స్పష్టపడినది.

మనకు స్వయం నిర్ణయము కధికారమును బ్రిటిషువారు ఒప్పుకొందురా? అనేదే ఇప్పటి ముఖ్యప్రశ్న; ఇది లేకుంటే జాతీయతయే లేదు.

సామ్రాజ్యబలం నిమిత్తమే ప్రస్తుతపు యుద్ధమును; ఇందులో బ్రిటిషువారికి తోడ్పడితే అందువల్ల బలపడి, మన దేశంపైన ఆసామ్రాజ్యపు ఆధిపత్యము మన దాస్యపరిస్థితియు వృద్ధియగును. కనుక ఇక వారి దారి వేరు, మనదారి వేరు.

ఈయుద్ధంవల్ల 1937 లో మనమారంభించిన మంత్రిత్వపుసహకారము నిల్చిపోయి, మరల ఆసహకారమార్గము పట్టినాము: ఇక ముందుకే పోవలెను.

ఏజాతులును తమ వశమైన రాజ్యములను నిర్బంధంవల్లగాని వదలుకోరు. వ్యక్తులు నీతితో వర్తించినను, అధికారి రాజ్యములట్లు వర్తించుటలేదు యూరోపులో 'నాగరికు' లిప్పుడు మానవవ్యక్తిగముల వాక్యముల నిర్ణయముకు పశుబలముపైనే ఆధారపడుచున్నారు ఈపద్ధతి వ్యర్థము, హానికరము; శాంతి న్యాయముల ఆధారముతో క్రొత్తపద్ధతి కావలె; ఈ ధోరణి మానవుల ఆత్మశక్తిపైన ఆధారపడునది, అను ఈభావము వేగంగా బలపడుచున్నది.

ఇంతవరకు పాలకపాలిత సంబంధము గల్గిన బ్రిటిషువారు మనతో శాంతి న్యాయపద్ధతులతో నిప్పుడు క్రొత్తసంబంధ మేర్పర్చుకొన వీలుకలదు. బ్రిటిషువారందు కొప్పుకుంటే, మానవజాతి కుపకరించి మార్గదర్శకులగుదురు. కాని, అందుకు బ్రిటిషువారిలో హృదయపరిణామము కావలె. అది యింకను లేదు.

అయినను మానవస్వభావము సహజముగ మంచిదని గాంధిమహాత్ముని దృఢవిశ్వాసము. సిద్ధాంతభంగము లేని పద్ధతిని, అన్యోన్య సమాఖ్య సాగించుట కాయన సిద్ధముగ నున్నారు.

బ్రిటిషువారు శాంతిన్యాయముల స్థాపనకే యత్నించుచున్నారనే భావము నిజమైతే, చాల సంతోషమే. కాని, బ్రిటిషుసామ్రాజ్యతత్వపు శాంతిన్యాయవాదమనేది దొంగనాటకమని, భారతీయసమస్య అనేమచ్చురాయితో పరీక్షించగానే తేలినది.

ఈముఖ్యసమస్యగూర్చి మాత్రం మాటయిమ్మను కాంగ్రెసువారి కోరిక అన్ని సంఘములకు సమ్మతము. కొన్నిపక్షములు కాంగ్రెసుతో సమంగా ప్రగతిలేక, ప్రత్యక్షసంగరముకు వెనుదీయవచ్చు, కాని భారతీయులకు స్వాతంత్ర్యము జన్మహక్కు, అవసరము, అని అన్నిపక్షములు అంగీకరించినదే. అట్టి మార్గమువల్ల తమప్రత్యేకపుహక్కులకు భంగము కల్గుననేవారును స్వాతంత్ర్యసూత్రము నంగీకరించి గారుగదా.

ఇక సాంఘికసమస్య: ఈపరీక్షాసమయంలో కొన్నిరాజకీయాలేగాక, సాంఘికసమస్య నిజస్వభావముకు వెల్లడియైనది. ఈదేశపు రాజకీయసమస్య పరిష్కారముకు మైనారిటీ (=స్వల్పసంఘము) సమస్యయే అడ్డమువచ్చినదని ఇంగ్లండులోను ఈదేశమందును చాల చాలప్రచారము జరిగినది. 'విభజించి

పాలించుట. 150 ఏండ్లనుండి బ్రిటిషువారి పద్ధతియే. పరాధీన ులలో భేదములు పెంపొందించి, వారి దుర్బలత్వమును తమ లాభనిమిత్తం విదేశప్రభుత్వ ముపయోగించుదురు. మనలో విభేదము లున్నంతకాలమే విదేశప్రాబల్యము సాగును.

మనదేశములో సామ్రాజ్యతత్వమిప్పు డంత మొందిన దని, బ్రిటిషువారిప్పుడనుచున్నారు. కాని, ఈ 5 నెలల చరిత్రవల్ల సామ్రాజ్యతత్వము నిర్మూలమైనట్లు స్పష్టము. మనలో సాంఘికవిభేదపుసమస్యను బ్రిటిష రాజనీతిజ్ఞులు స్వలాభముకు ఉపయోగించుకొను అన్యాయము వారు మానలేదు.

సాంఘికసమస్య వెంటనే పరిష్కారం కావలెననియే కాంగ్రెసువారు చెప్పుచున్నారు. కాంగ్రెసు చరిత్రి అంతయు యిందుకు నిదర్శనము. కాంగ్రెసువారిందుకు రెండుసూత్రములు నిర్ణయించినారు.

1. ఈ దేశము కేర్పడు రాజ్యాంగములో 'అల్పసంఘము' లన్నిటికి హక్కులు భద్రముగ రక్షించుటకు హామీ ఇవ్వబడును

2. ఆ హక్కుల కెట్టి రక్షణ కావలెనో, ఆ యల్పసంఘములు నిర్ణయింతురు. అనగా వారి అంగీకారంతోనే ఆ నిర్ణయము జరుగును.

ఈ "మైనారిటీల' సమస్య" ఇతర దేశాల లోను ఉన్నది. ఇంతకన్న న్యాయమైన పరిష్కారసూత్రము మరియొక్క డన్నైన జరిగెనా? అందు లోపములుంటె సవరించవచ్చు. ఈ

19 ఏండ్లలోను కాంగ్రెసువారి ముఖ్య తీర్మానము లేవియు నాతో సంప్రదించకుండ జరుగలేదు. పైన చెప్పిన సూత్రములు కాంగ్రెసువారి కార్యక్రమములోనివే. దీని అగ్నిపరీక్షకెప్పుడును చలించక కాంగ్రెసు నిలువగలిగినది.

'కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లి (=రాజ్యాంగ పరిషత్తు)పద్ధతిలోను కాంగ్రెసువా రిట్టి నియమము లేర్పర్చినారు.

"మైనారిటి" సంఘసమస్యయే స్వాతంత్ర్య మిచ్చుటకడ్డ మైనదనుటకన్న బ్రిటిషుసర్కారు మా స్వాతంత్ర్యపుహక్కు నొప్పుకొని 'మైనారిటి' సమస్యను మాలో మేము పరిష్కరించుకొనుట కవకాశమిచ్చివేయుట న్యాయము, అవసరము.

ఇంతేకాని ముస్లిములు రాజకీయముగా ప్రత్యేకసంఘం వారనుటలో అర్థములేదు. హిందూదేశము ప్రజాయత్తమైతే తమహక్కులకు భంగము కలుగునను పొరపాటు వాదంవల్ల యెన్నియో అనుమానాలు హేత్వాభాసాలు జరిగి ముస్లిములు ఇతరులుకూడ భ్రమిస్తున్నారు.

ఈ దేశపు ముస్లిములు 90 కోట్లవరకున్నారు; హిందువులు వగైరాలకుండునట్టి జాతిభేదములు లేకుండ, మహమ్మదీయులలో సర్వజన భ్రాతృత్వము సమత్వమునుండి వారికేకీభావమున్నది. వారు మొత్తపు జనసంఖ్యలో ¼ వంతే అయినను చాల కోట్లజనులు బలీయులును, కనుక ఈ దేశము స్వతంత్రం ప్రజాయత్తం కాగానే తమహక్కులు రక్షించు

కోలేమని ముస్లిములు భావించకూడదు. వారు అన్నిప్రాంతాలలో హెచ్చుతగ్గులుగా నున్నారు. బెలుచిస్తానుసహా అయిదు రాష్ట్రాలలో ముస్లిములే హెచ్చుమంది; కనుక, ఏడింటిలో హిందువులు, ఐదింటిలో ముస్లిములు కేవలం అల్పసంఖ్యావారని బాధపడుటేల?

భారతదేశపు భావిరాజ్యాంగము ఫెడరేషను(=సమిష్టి ప్రభుత్వము); అది ప్రజాయుత్తముగా నుండును; ఆయారాష్ట్రముల కాంతరిక స్వేచ్ఛ యుండును. సమిష్టి కేంద్ర ప్రభుత్వముకు విదేశాంగశాఖ, దేశరక్షణ, సుంకములు, ఇట్టి అందరికీ అవసరమైన విషయములే ఉండును. అట్టి రాజ్యాంగంలో మెజారిటీ మైనారిటీ సంఘముల బాధయుండదు. ఈదదలచియు, గట్టుపైనేనిలిచి నీటిలోదిగుటకు జంకుటెందుకు ధైర్యముతో నీటిలోదిగవలెను; అప్పుడనుమానము లన్నియు మాయమగును.

(1888 నుండి) ముస్లిములు రాజకీయములలో చేరక, జాతీయులకు వ్యతిరేకులైయుండిరని గమనించి, నేను 1912 లోనే నిదానముతో విమర్శించితిని. భారతీయులందరము ఒకే పడవలోని ప్రయాణికులవంటివారము. ముస్లిములము జంకు భయము గల్గియుంటే, 3 వ పక్షమగు బ్రిటిషువారిదేశంలో మనరక్షణకని స్థిరంగా ఉండవలసినదే. మనమట్టి పిరికివారమైతే ఏవాగ్దానములు రక్షణలునిచ్చినను బాగుపడలేము.

మనము ధైర్యవిశ్వాసములతో కార్యరంగముకు దూకవలెను. ధీరసాహసులు కార్యపరులు నెప్పుడును చెడరు. జంకక జాతీయాదర్శము చేరవలసినదే. నా ప్రతినాళములలోను ఈ భావమున్నది. ఇస్లాము ధర్మము స్వాతంత్ర్యబోధకము; కనుక, ముస్లిములు దాస్యము కొప్పుకోక జాతీయస్వాతంత్ర్యము సంపాదించుటకు సిద్ధపడవలె. ఇస్లాంధర్మమును వదలువాడే పరాధీనముగనుండును.

1912 తరువాత కొందరు నాభావముకువచ్చిరి. నేను నాలుగేండ్లు జైలులోనుండి వచ్చుసరికి ముస్లిములు దాస్యపు గొలుసు త్రెంచెదలచినారు. తరువాత ఈ 20 ఏండ్లలో క్రొత్తభావతరంగములు వచ్చినవి. ముస్లిములెప్పుడును వెనుక బడకూడదు.

ఇటీవల జరిగిన ముఖ్యవృత్తాంతములలో నేను పాల్గొన్నాను. అన్నిసందర్భములు చక్కగా విమర్శించగా, 9 కోట్ల ముస్లిములును నేను 1912 లో చెప్పిన ఈ భావములనే అనుసరింపవలెనని, నాదృఢనిశ్చయము. జాతుల భావిస్థితిని ఉద్రేకముతోగాక, నిదానముగ ఆలోచించుడు.

ఇస్లామతపు 1300 ఏండ్ల చరిత్రయు, దానికళలు, వాఙ్మయము, సంస్కృతి, నాకు ప్రత్యేక సంపత్తులు. వాటినిరక్షించుటనావిధి. కాని, ముస్లిసంస్కృతికి భారతీయతకు సంఘర్షము లేదు, అనుకూల్యమే కలదు. నేను భారతజాతిలో నొక

భాగమును; ఈజాతీయ భవనము నేను లేకుండ అసంపూర్ణము; ఎన్నియో జాతులు, మతములు, నాగరికతలు కలియుట దీనిచారిత్రకవిశేషము. ఈచలువనేల యెందరికో యాశ్రయమైనది. చరిత్రకాలమునకు పూర్వమును తరువాతను ఎందరో వచ్చిరి. ఈఉర్వర అందరిని తనయొడిలో నాదరించి పోషించినది. రెండు సంస్కృతిప్రవాహములు గంగా యమునా సంగమమువలె కలసినవి. ఈమిశ్రణమే భారతీయసంస్కృతి. ఇందులో ముస్లిం సంస్కృతిలో ప్రజాయత్తత సర్వజనసమత్వము ముఖ్యములు.

ముస్లిమతము వేయేండ్లనుండి యీదేశమందున్నది. హిందువు తాను భారతీయుడననుకట్లే భారతీయులమను అభిమానంతోనే, ముస్లిములు స్వమత మనుసరింపవలెను. క్రైస్తవులును భారతీయులగనే క్రైస్తవమత మాచరింతురు.

ఈవేయేండ్లలో మనభాష కవితలు, వాఙ్మయము, సంస్కృతి, కళ, శిల్పం, వేషపద్ధతులు, ఆచారములు, వగైరాలన్నిటిలో సమిష్టికృషి ఫలితముకల్గినది. ఇప్పుడు మిశ్రిత సామాన్యభాష వాడుచున్నాము. ఆచారవ్యవహారాలలోను మిశ్రణమున్నది. ఇట్లొకేజాతి, సమిష్టినాగరికత యేర్పడినవి. ఇవిపోవు. వేయేండ్లక్రిందటి హిందూజీవితమును తవలెనని హిందువులు యత్నించినను వ్యర్థము. అట్లే ముస్లిములుమధ్య ఆసియా పారసీకముల పాతసంస్కృతి నిప్పుడు తేబోయినను

సాధ్యముకాదు. ఈ విషయమునందు పునరుక్తరణ మంచిదే; కాని సాంఘికవికాసమునందు కృషి ప్రగతిని చేరుదుము.

ఈ నూరేండ్లలో కృషియే ఏకజాతిని నిర్మించినది మనమందరమిప్పుడు అభేద్యమై ఏకమైన భారతజాతియైనాము.

ఒక తుదివాక్యము: ఐకమత్యము, క్రమశిక్షణ, గాంధిమహాత్ముని నాయకత్వమును సంపూర్ణవిశ్వాసము, ఈమూడిటివల్లనే మనయుద్యమ మింతవరకున్నతస్థితికి వచ్చినది; ముందును తద్వారానే మనకు జయముతో కార్యసాధనయగును.

---

## 17 సంఘర్షణ

ఏప్రిలులోనే ఆజాదుగారి సలహాప్రకారం స్వతంత్ర ముస్లిములు 7 [illegible] నారు శ్రీ అల్లాబక్షు (సింధుప్రధాని) అధ్యక్షతను ఢిల్లీలో సమావేశమై, ఆజాదు దృక్పథమామోదించిరి.

ఇట్లు కాంగ్రెసు మితవాదనాయకులతోపాటు రాష్ట్రపతి ఆజాదుగారంతట భారతీయులందరిలో స్వాతంత్ర్యోత్సాహం కల్గించుటకు తీవ్రప్రచారం సాగించెను; ఇకమరల బ్రిటిషు ప్రభుత్వంతో ఏదోవిధిగ అహింసాయుద్ధము తప్పదని యోచి, అందుకు తగినరీతిగా సాంఘికపక్షమును బలపరచుట కాయన చక్కని దీక్షవహించెను. అయితే బ్రిటిషు నాయకులు తమజిత్తుల నెక్కువయుక్తితో నుపయోగించిరి. ముస్లిములప్పు

సంఘవర్గమని భయపడుట అర్థరహితమగు పిరికిదనమని ఆజాదు చాలసార్లు నిరూపించెను. కనుక "ముస్లిములు ఒక ప్రత్యేకజాతి, లెక్కన భారతజాతిలో వారు చేరరు; ఇది మత భేదమేగాక జాతిభేదము"అనికొత్తనినాదమునువారురహస్యంగా అందించిరి. ముస్లిం ప్రాబల్యంగల ప్రాంతాలు ప్రత్యేకరాజ్యముగ నేర్పడవలెననియు ఆలోచించిరి. అంతట 1940 ఏప్రిలో అ॥ భా॥ ముస్లింలీగు సమావేశము లాహారులోజరిగినది. అందులో ముస్లిం ప్రాబల్యప్రాంతాలు విడిస్వతంత్రరాజ్యం కావలెనని జిన్నాగారి ఉద్బోధనప్రకారం తీర్మానించిరి. రాబోవు జాతీయయుద్ధంలో ముస్లిములు పాల్గొనవద్దని, ప్రస్తుతముకు బ్రిటిషుఆధిపత్యమే ఉండవలెననియు లీగునాయకులు విషప్రచారం సాగించిరి మౌలానా ఆజాదు ఎట్లో సాంఘికమైత్రికై లీగుతో సంప్రతింపుకు చాలసార్లు అప్పుడు యత్నించిరి. కాని, జిన్నాగారవకాశమీయలేదు, పైపెచ్చు, ఆజాదును దూషించిరి. బ్రిటిషుప్రభుత్వంతోను గౌరవయుతమైన రాజీకి రాష్ట్రపతియత్నించెను. కాని, వైస్రాయి లిన్లిత్గో ముస్లింలీగు కత్యంతప్రాముఖ్యమిచ్చి; వారిహక్కుల రక్షణ కావలెనని, వారిసమ్మతిలేని రాజ్యాంగ మమలు జరుపమని, అప్పుడైనను పూర్ణస్వాతంత్ర్యముకు బదులు డొమినియను రాజ్యాంగమే ప్రసాదింతుమని వెల్లడించిరి; ఆపరతులకు లోబడియే, కాంగ్రెసుఅధ్యక్షుడు తనతో మాట్లాడవలెనని

వైస్రాయికోరెను. “జేమరతుగపిలిస్తే వచ్చి మాట్లాడుదును, కాని ఇట్టిఅసంభవమగు నిరోధాలతో చర్చించుటవ్యర్థము’ అనిచెప్పి అప్పుడు ఆజాదుగారు వైస్రాయినిదర్శింప నిరాకరించి కాంగ్రెసుగౌరవంనిలిపిరి.

ఏసందర్భంలోను రక్తపాతపు యుద్ధంలో కాంగ్రెసు వారు సర్కారుకు యోధసహకారం చేయకూడదని గాంధిగారు వ్యక్తపర్చిరి. కాని, ఆవిషయంలో నెహ్రూ ఆజాదులిద్దరూ గాంధిగారి గండి భేదించి, బ్రిటిషువారు న్యాయమైన రాజీకివస్తే, యుద్ధంలోపూరాసహాయ మిత్తుమనిరి; కానిబ్రిటిషు వారు బిగిసిరి; కనుక కాంగ్రెసుకు ఇక తీవ్రమగు సమిష్టిసత్యాగ్రహముతప్పదని నెహ్రూ ఆజాదులు భావించిరి.

అయితే శత్రువు కష్టదశలోనున్నప్పుడు బాధించుటకు అహింసాతత్వ మొప్పుకోదు; కనుక, ప్రస్తుతం మృదువగు వ్యక్తి సత్యాగ్రహమే సాగించుటకు సర్వసేనాని గాంధిజీ నిశ్చయించిరి. “ఈహింసాయుద్ధంలో బ్రిటిషుఅధికారులకు తోడ్పడుటసవ్యంకాదు.హింసాపద్ధతిని హింసతో నెదుర్కొనుట అనుచితము” అని మాట్లాడుటె ఈసత్యాగ్రహము. అనగా యుద్ధముగూర్చి జనులకు వాక్స్వాతంత్ర్యమున్నదను బ్రిటిషు వారికిది సవాలు. దానిలోను, మహాత్మునిచే ముందుగఅందుకు నియమితులే వ్యక్తిగతంగా ఆమాట లుచ్చరించవలె. కాని, ఇంతటి మందసత్యాగ్రహంగూడ ప్రభుత్వము సహించలేదు.

అట్లు సామ్రాజ్యాంగనేలనిన ప్రజాప్రతినిధులందరిని ఉద్యోగుల రెస్టుచేసి జైలులోనుంచిరి. భారతీయులకు వాక్స్వాతంత్ర్యము కలదనుట వట్టిబూటకమని ఈయుద్ధంలో భారతీయ సహాయ మనేది సర్కారునిర్బంధంవల్లనే జరుగుచున్నదనికూడ ఈసత్యాగ్రహంవల్ల లోకముకు వెల్లడియైనది. మనఆత్మగౌరవమును రక్షణమైనది—1940 సాలాఖరులోగా రాష్ట్రపతి ఆజాదుగారును ఈగీతిగ సత్యాగ్రహం చేసినందుకు అరెస్టుఅయి, ఏడాది దండన ననుభవించిరి. అంతట 1941 సాలులో వేలకొలది సత్యాగ్రహులు ఖైదు నలంకరించిరి. లీగువారెంతవ్యతిరేకం చేసినను, అనేకులు ముస్లిములును సత్యాగ్రహంలో పాల్గొనిరి.

ఈలోగా యూరపులో బ్రిటిషువారికి యుద్ధప్రమాదములు తగ్గిపోయినవి. 1941 జూన్ 22 నుండి జర్మనుల అక్షౌహిణులు విమానదళాలు పశ్చిమరంగంవదలి, రష్యాపై యకాయకుగా విజృంభించిరి. దూరప్రాచ్యరంగంలోనో జపాను హఠాత్తుగా యుద్ధప్రకటనచేసి, డచ్చి బ్రిటిషువారల ఆధిపత్యంలోని జావా సుమిత్రా ములయా యిత్యాదుల నాక్రమించిరి, క్రమంగా బర్మా కెగబ్రాకిరి. అంతటితో బ్రిటిషుమంత్రివర్గమాందోళనలో బడినది. రష్యాను యుద్ధంలో బ్రిటిషుమిత్రులుగ తిప్పిన అసమానదూత క్రిప్సుమంత్రిని వారప్పుడీదేశమునకు రాయబారిగ బంపిరి. ఆజాదు నెహ్రూగారలిద్దరును యుక్తితో ఆ రాజీచర్చలు జరిగించిరి. ఒకప్పుడు క్రిప్సుగారు మనకు

నిజమగు అధికార మీయదలచిరని, ఉభయ క్షేమకరమగు రాజీ కుదరవచ్చునని, తోచినది. కాని, ఈలోగా చర్చిలు ప్రధానిగారు క్రిప్సుగారిని మందలించగా ఆ రాజీ చెడిపోయినది. ఈ చర్చలలో సందేశాలలో ఉత్తరప్రత్యుత్తరాలలో కాంగ్రెసుతరపున ఆజాదు ముఖ్యపాత్ర వహించి, చాలయుక్తితో కర్తవ్యం సాగించి, మన దేశీయుల ఆత్మగౌరవమును నిలబెట్టెను. యుద్ధాంతమందు ముస్లిం ప్రాబల్య ప్రాంతాలు విడిపోవుటకు స్వాతంత్ర్యమిచ్చినను సరే; ప్రస్తుతముకు భారత మంత్రివర్గమునకు ఆరాజ్యాంగంలోనే నిజమైన అధికారమిచ్చి యుద్ధనీతి నిర్ణయంలోను కొంత బాధ్యతనిస్తే, మంత్రిత్వమును కాంగ్రెసు వహించునని ఆయన నెహ్రూతో సంప్రదించి మాటయిచ్చెను, అందుకును ప్రభుత్వమొప్పుకోనందున రాష్ట్రపతి ఆజాదు (కాంగ్రెసుతరపు) బ్రిటిషుసూచనల నిరాకరించె, క్రిప్సుగారు కుయుక్తితో మాట తప్పినవిధమును అన లేఖలందు వివరంగా విశదపర్చెను.

క్రిప్సుగారింగ్లండు చేరగనే పరిస్థితులు విషమించినవి జపానువల్ల తమ సామ్రాజ్యము కాపత్తు గల్గు పరిస్థితిలోను బ్రిటిషువారు తమంతట స్వరాజ్య మిచ్చుటలేదు; పైపెచ్చు, మలయా బర్మాలలో తాము చూపిన ఉత్తరకుమారప్రజ్ఞలను అసహాయ శూరతను (జపానీయులీ దేశంలో దిగితే) ఇక్కడను చూపునట్లుండిరి. మన తీరప్రాంతాలలో జపానుయోధులు

డిగితే ఉద్యోగు లక్కడి ప్రాంతమును ధగ్ధధర (Scorched earth)గజేసి దాటిపోవుటకుమార్గంసిద్ధపర్చుకొనిరట; కొందరు గవర్నర్ల ప్రలాపాలు హాస్యాస్పదంగాఉండి, అందువల్లనే ప్రజలలో భయోత్పాత మేర్పడుచుండెను. కనుకనే యీ యుద్ధకాలంలో కాంగ్రెసువారు కేంద్రంలో పాలనాధికారంకోరుట సర్వదా ప్రజాక్షేమము కవసరమని వ్యక్తమయినది. ఈలోగా బియ్యం చమురు మున్నగు నిత్యావశ్యకములకు కరువేర్పడినది; బ్రిటిషువారు సమర్థించుకోలేక అమెరికన సేనలుగూడఇక్కడ దింపిరి; కొందరు ప్రముఖాధికారుల ధ్యానం దొడ్డిదారినేయుండినది. ఈలోగా ప్రజలపయిన జారీచేసిన నిర్బంధాలకు మితిలేదు. బ్రిటిషు అమెరికనుసేన లిక్కడనుంచుట, ఈ దేశమును యుద్ధపుతయారీ స్థానముగ జేయుటవలననే, జపాను జర్మనీల దృష్టి అప్పుడీవైపునకు తిరిగినదని గాంధీమహాత్ము డన్నిసందర్భాలాలోచించి,"క్విటిండియా" (=బ్రిటిషువారుమర్యాదగ వెంటనే ఈ దేశమును విడచిపోవలె. వారిక్కడ పాలించుట కవకాశం పోయినది) అని స్పష్టంగా హరిజనపత్రికలో ప్రచార మారంభించెను. అది విద్యుత్తరంగాలవలె దేశమంతట అద్భుత వేగములో వ్యాపించి జనామోదమందినది. కాంగ్రెసు కార్యసమితిలోను గాంధీగారిట్టి తీర్మానంపెట్టి బ్రిటిషువారు వెంటనే "హుకూమతు" ఒప్పగించనియెడల, అంతట తీవ్రసత్యాగ్రహము సాగింతుననెను. గాంధిజీ సారథ్యమందుకోగానే, నలు

దిశలను ఉద్రేకమతిశయించినది. నెహ్రూ ఆజాదుగారలకు 'ఈహింసాప్రాబల్యమధ్యమందు) జనులు గాంధీయపద్ధతిసత్యాగ్రహముకు సిద్ధంగా లేరేమో'యని కొంత వ్యాకులత కలిగినది. కాని బ్రిటిషువారు మూర్ఖతవహించిరిగనుక వేరుమార్గం లేదని నిశ్చయించిరి. తుదకు 8-8-1942 తేదీని బొంబాయిలో అ। భా। కాంగ్రెసు సమితివారు సుప్రసిద్ధమగు 'క్విటిండియా' తీర్మానంచేసిరి. గాంధిగారింకను వైస్రాయితో రాజీప్రయత్నాలు చేతునని, అదివ్యర్థమైపోతేనే సత్యాగ్రహం నిర్ణయింతునని వెల్లడించెను. కాని అవినీతితో బ్రిటిషుప్రభుత్వము ముందే ప్రజోద్యమమును సీదాగా అణచ నిశ్చయించుకొనిరి. 9-8-42 ఉదయమునుకే గాంధిగారొక చోటికి కాంగ్రెసు కార్యసమితి వారొకచోటికి తక్కిన సభ్యులందరు మరియితర స్థలాలకును హఠాత్తుగ తీసుకొనిపోబడి, ఎట్టి విచారణయు లేకుండ నిర్బంధితులయిరి.

కాంగ్రెసు ఉద్దేశించిన యీఆఖరు అహింసాయుద్ధము చాలక్లిష్టమని ఆజాదుకు తక్కినవాయకులకును తెలియును. లోకమంతట అల్లుకొన్న హింసాదావానలము భౌతికంగా, మానసికంగా, నైతికంగాగూడ, జనులందరిని పీడించి వికృతపరచుచుండెను. దానిమంటలు మనదేశముకు వ్యాపించునట్లుండెను. జనులు అన్నవస్త్రములకాతురులైయుండిరి; భారతీయులమనసులో ఆందోళనయు, హృదయంలో బ్రిటిషువారిపైన

ద్వేషమును చాల రేగినది. ఈస్థితిలో హింసాధోరణి రాకుండ తగుకట్టుదిట్టములతోనే తప్పనిసరైతేనే ఆఖరుయుద్ధమును ఆదర్శరీతిగ గాంధిమహాత్ముని సూచనలప్రకారమే సాగవలె నని కాంగ్రెసునాయకు లుద్దేశించిరి: సాధ్యమయితే ప్రభుత్వంతో రాజీకుదిర్చి, ప్రపంచయుద్ధంలో సహకరించి, లోక క్షేమమునకు ప్రజాశాంతికి తోడ్పడదలచిరి. కాని, దైవ మన్యథా తలచెను; బ్రిటిషుసామ్రాజ్యపు క్రౌర్యంవల్ల అసత్యాగ్రహము నారంభించుముందే నాయకులందరు జైలులోబడిరి. ఇట్టి అంత్యదశలోగూడ సామ్రాజ్యతత్వము దుష్టంగావర్తించి నందుకు జనులలో ఆవేశము హెచ్చినది. పోలీసుమిలటరీవారు ముందుగనే జాతీయోద్యమము నణచివేయుటకని లాఠీప్రయోగము, తుపాకులకాల్పులు, అంతేటా జనులపైన చెప్పరాని దౌర్జన్యప్రయోగములను సాగించిరి. క్లిష్టస్థితిలో దేశరక్షణ కవసరమైన నౌకానిర్మాణం, విమానోత్పత్తి, రైల్వేయింజనుబళ్ళఉత్పత్తి,యుద్ధావశ్యకమగు పరిశ్రమోత్పత్తి తదేకదీక్షతో ఇంగ్లండు, కెనడా, ఆస్ట్రేలియావంటి దేశాలలో సాగుచుండెను. పక్షవిభేదాలుమాని ప్రజాసహకార మర్థించి, సర్వపక్షయుతమై ప్రజాబలంకల్గిన జాతీయప్రభుత్వము నేర్పర్చిరి. మనదేశంలోమాత్రం బ్రిటిషుఅధికారుల ప్రవృత్తి వ్యత్యస్తమయినది. దేశంలోరక్షణకు తగుసౌకర్యాలు, ప్రజోత్సాహం కల్గించలేదు; సరికదా; తమపరాక్రమములను ప్రజలపైనే

ప్రయోగించిరి. ఈ అశక్త దుర్గసత్వం, సహకార నిరాకరణం ప్రజాక్షేమమునుగూర్చి నిగ్రహశక్తినుజూచి జనులు సర్కారుధోరణి సేవగించుకొనిరి. ఇతర దేశాలలో యుద్ధప్రమాదాలవల్ల కొలది మంది హతులైరి మన దేశంలోనో, అంతకుపదిరెట్లు జనులు తిండిలేక ఆధివ్యాధులవల్లనూడి దుర్మరణముకు పాలైరి. రెండేండ్లు దేశమంతయు కల్లోలభరితమయినది. ఉద్రిక్తులు కొందరుజనులు రైలు, తంతి, సర్కారుభవనములు ఇత్యాదులు ధ్వంసంచేసిరి. కొందరు రహస్యవిప్లవం లేవదీసిరి. కొన్ని జిల్లాలలో 'ప్రతిప్రభుత్వ' మేర్పడినది. ఆజాదు ఫార్వర్క్ష్యపి పలంగా చాలమంది ముస్లిములను సత్యాగ్రహంచేసిరి. సుభాసు బోసుగారప్పటికే దేశమునుండి తప్పించుకొని యూరపునకు, అటనుండి మలయప్రాంతమునకు చేరి అచట, ఆజాద్ హింద్ ఫౌ కూమకును స్థాపించెను. బ్రిటిషువారు మలయా బర్మాలలో నిరాధారంగావిడచిన భారతీయసైనికులు సహజంగా ఈస్వతంత్రభారతసేనలో చేరిరి ఈ 'ఆజాద్ హింద్ ఫౌజు' జపానీయుల సాయంతో భారతదేశంవైపు విజృంభింపవొడగె. వీరి 'ఢిల్లీ చలో' 'జయహింద్' నినాదాలుపిన్నట దేశంలో వ్యాపించెను. లక్షమందిపైగా భారతీయులప్పటికి బ్రిటిషుప్రభుత్వపు జైళ్ళలోనుండిరి. నెహ్రూ ఆజాదువంటి ఫాసిస్టు నాజీద్వేషులగు ప్రజాతంత్రవాదులకు గాంధిమహాత్మునంతటి ఆదర్శ శాంతిపరునికిగూడ జైలులోనే బ్రిటిషుప్రభుత్వము స్థానమిచ్చు

టతో, ఈ దేశంలో వారి ప్రభుత్వము కంత్యదశవచ్చెనని తేలినది. ఇట్లు దేశమంతట ఆందోళన చెలరేగినను, మనవారువిదేశీయులను చంపలేదు. కాని, ఇక విలాయితీసర్కారు కిక్కడ తావు లేదను దృఢనిశ్చయము జనులలో శాంతంగానే యేర్పడినది.

## ఆఖరు జైలునివాసము.

రాష్ట్రపతి ఆజాదు తోటి కాంగ్రెసు కార్యసభ్యులతో బాటు మధ్యరాష్ట్రపు అహమ్మదునగరపు కోటలో ఖైదు చేయబడిరి వీరికి బయటిప్రజలతో యెట్టి సంపర్కంలేకుండ జనసంభాషణకు వీలులేకుండ ప్రభుత్వంవారెన్నియో నిర్బంధముల బెట్టిరి. కాని, ఆజాదు చారిత్రప్రసిద్ధిగల ఆ దుర్గంలో నిగ్రహంతో తన సహచరుల సహవాసంతో కాలం గడపెను. అప్పుడు బ్రిటిషు అధికారులు కాంగ్రెసుసంస్థపైన జేసిన అపవాదముల నాయన తీవ్రంగా ఖండించుచు, ప్రభుత్వముకు వ్రాసెను. ఫలించేసహకారం చేయుటకు కాంగ్రెసు ఎప్పుడూ సిద్ధమే. కాని, నిజమైనఅధికారము లేనే కాంగ్రెసు ప్రభుత్వ బాధ్యత వహించినందుకు జనులలో ఉత్సాహమేర్పడి ప్రయోజన ముండును. వ్యర్థమంత్రిత్వం వహించుట వదపి వ్యామోహము. అది కాంగ్రెసు నాయకుల కెప్పుడూ లేదు. మరియు 'కాంగ్రెసు జపానీయులదాడికి తోడ్పడ దలచెనను బ్రిటిషు

ఆరోపణ కేవలము అసత్యము: జనాను దుర్వృత్తిని బ్రిటిషువా
రాపాదించినట్లుడును కాంగ్రెసు ఖండించినది. దేశపు దుస్థితికి
ప్రభుత్వమే బాధ్యులు' అని ఆయన సహేతుకంగా నిరూపిం
చెను. ఆకోటలోను ఆజాదుగారు ఆధ్యాత్మికకృషిని, ధార్మిక
చర్చను, సాహిత్య నిర్మాణమును సాగించు చుండెను దేశపు
యిటీవలి పరిస్థితిని, సాంఘికసమస్యలను, రాజకీయ నైతికపరి
ణామమునుగూర్చి అక్కడ ఆజాదుగారు 'గుబ్బారేఖాతిర్'
అను పేర విపులమగు అమూల్యగ్రంధమును ఉర్దులో వ్రాసి
నారు. ఇది పాండిత్యం, రాజనీతి, లోకానుభవముతో నిండి,
ఉదారభావములు దెల్పునది.

ఈసారి జైలులో ఆజాదు తక్కిన నాయకులతో కలసి
వసించుట చాల తృప్తికరమయినది. రోజూ ఆయన నెహ్రూ
ప్రసాదు వల్లభిమున్నగు మేధావులతో సాహిత్యచారిత్రకాది
విషయాలగోష్ఠిచేయుచు వారినానందభరితుల జేయుచుండెను.
వారి పరస్పరప్రేమ గౌరవము లింకను చాల హెచ్చినవి.
ఆజాదు యితరులతో నిత్యగోష్ఠివల్ల ప్రాచీనసంస్థల పూర్వ
పు ఆధ్యాత్మికత ముస్లిం ధార్మికప్రవృత్తి వగైరాల గూర్చి
యెన్నియో గొప్పవిషయములు తనకు తెలిసెనని, అట్టి విద్వ
త్సంగంద్వారా యెన్నియో అమూల్యవిషయములు గ్రహిం
చుట మహాదృష్టమని నెహ్రూగారు ప్రశంసించి యున్నారు.
సంభాషణలలో రంజకంగా సంస్కృతి విజ్ఞానవిషయాలగూర్చి

ప్రసంగచర్చలు సాగించుచు, వారప్పుడా నిర్బంధంలో ఉపయుక్తంగా చర్చలతో రచనలతో కాలంగడపిరి. దేశంలోని దుస్థితి కార్చి సహజంగా వారప్పుడు అపార మనోవ్యధపాలై దినదినం మారు యుద్ధాది పరిస్థితుల నాతురతతో గమనించి చర్చించుచుండిరి. తన అర్థాంగి అస్వస్థతకాలెర్పా ఆజాదున కెక్కువ వ్యాకులత కల్గించినది.

---

## విడుదల.

1944 సం॥లో గాంధీమహాత్ముని వ్యాధి కారణమున జైలునుండి విడుదలచేసిరి. బ్రిటిషు అధికారు లాయనతో రహస్యంగా రాజీబేరములారంభించిరి. సేనాని వేవెలుగారు క్రొత్త వైస్రాయి. ఈలోగా మహాయుద్ధము మిత్రమండలికి విజయముఖము పట్టినది. జపానుకు తూర్పున అమెరికనుల దాడివల్ల ప్రమాదము నానాటికి హెచ్చి, జపానీయులు మనవైపు దండయాత్ర మానుకొని, ఆత్మరక్షణకై వెనుకకు మరలిరి; కాని, ఈదేశంలో అశాంతి నానాటికి మితిమీరినది. ఫ్రెంచి డచ్చి బ్రిటిషువారి శూరత్వంవట్టిదని గోచరించినది. ఈదేశంలో జాతీయప్రభుత్వ మేర్పర్చి ప్రజల సుహృద్భావం సంపాదిస్తేనే, జావా బర్మా మలయాలలో ప్రజానాయకుల సానుభూతిగల్గి, పునర్విజయమునకు పాశ్చాత్యుల కవకాశ ముండునని తేలినది.

ఈరాజ్యాలను మరల వశపర్చుకొని ప్రజాసద్భావం సంపా
దించు బాధ్యతను అమెరికనులు తమపై బెట్టుకొనక, యూరపుకు
వదలి, వెంటనే భారతదేశమునకు స్వాతంత్ర్యమిచ్చుట అంతర్జా
తీయంగాను అత్యవశ్యకమని బ్రిటిషువారి కొత్తిడిచేసిరి.
ఆర్థికంగాను భారతీయుల నణచియుంచుట భవితమునకే ముప్పు
అనియు బ్రిటిషుప్రముఖులు గ్రహించిరి. కనుక రాజీబేరాలు
దేశాయిగారి ద్వారా రహస్యంగా సాగించిరి. ఈస్థితిలో 1944
లో బేగం ఆజాదుకు (ఆజాదుగారి సతీమణికి) జబ్బుహెచ్చి,
ఆందోళన మేర్పడెను. ఆమెకు ప్రమాదస్థితి గల్గెనని తెలిపి,
ఆజాదుగారామెను కలకత్తాలో చూచుటకు సర్కారు
అనుజ్ఞనుకోరిరి. ప్రభుత్వోద్యోగులు నిర్దయులై, ఆ అర్జీ
మంజూరుచేయక, కాలయాపనచేసిరి. ఇంతలో ఆమె కాల
ధర్మమొందెను. తనపై ప్రాణములు పెట్టుకొన్న అర్ధాంగి
మరణవార్త వినవలెవచ్చె, ఆజాదుగారెంతయు ఖిన్నులైరి;
అంత్యదశలో ఆమెప్రక్కనుండు యోగమును లేనందు కెంతయు
దుఃఖించిరి; కాని, ధీరోదాత్తులు గనుక ధైర్యంవహించి,
మరల దేశసేవపైనే దృష్టినుంచిరి.

ఈస్థితిలో 1945 మార్చిలో కాంగ్రెసు కార్యసమితి
సభ్యులు అహమ్మదునగరమునుండి విడదీయబడి మెనాటికి
విడుదలయిరి. ఆయన కలకత్తాలో తనశూన్యగృహమును
చేరుకొనెను. వెంటనే రాజ్యాంగపు సంప్రతింపులకని వైస్రాయి
నుండి కబురువచ్చెను.

# రాజీ సంప్రతింపులు.

అంతట గాంధిమహాత్మునితో సంప్రతించి, అధ్యక్షుడు ఆజాదు కాంగ్రెసుకార్యసమితి సమావేశంజరిపెను. వైస్రాయి యీ సంప్రతింపులలో మొదట ఆజాదుగారి కాహ్వాన మంపలేదు. అంతట కాంగ్రెసులో తాను సభ్యుడుకానని, రాష్ట్రపతి ఆజాదే కాంగ్రెసుకు ప్రతినిధియనియు, మహాత్ముడు వ్యక్తపర్చగా, ఆజాదునుపిల్చిరి. అప్పుడు ఢిల్లీ సిమ్లాలలోజరిగిన సంప్రతింపులలో జిన్నాగారిపట్టుదలవల్ల కేంద్రప్రభుత్వంలో ముస్లింమంత్రుల ప్రాతినిధ్యంగూర్చి తగువువచ్చి పరిష్కారము చెడినది. తక్కిన భావిరాజ్యాంగముగూర్చిసమ్మతి యేర్పడెను. "వీలైనంతత్వరలో ప్రాంతీయ శాసనసభలన్నిటి ఎన్నికలు జరుగవలె. దేశపు జనసంఖ్యలో 10 లక్షలకొకరుచొప్పున ప్రజాప్రతినిధులను ఈకొత్త శాసనసభ్యులు జనాభానుబట్టి ఆయారాష్ట్రాలనుండి ఎన్నుకొందురు. ముస్లిములకు ముస్లిం ప్రతినిధులుందురు. ఇట్లు మతాలవారిగ రాష్ట్రశాసనసభ్యు లెన్నుకొను కొత్తప్రతినిధులందరును, సంస్థానప్రతినిధులును కలసి ఒకరాజ్యాంగపరిషత్తుగ నేర్పడుదురు. ఈపరిషత్తువారు ఈదేశముకు కొత్తరాజ్యాంగం తయారుచేతురు. అయితే అందులో ముస్లిములుమున్నగు అల్పవర్గాల హక్కులు రక్షింపవలె. అవసరిగాఉండే ఇంగ్లండులో ఈదేశముకు తగువ్యాపార

సంధికూడ కుదరవలె. అట్లు జరిగెనని తృప్తియైతే, బ్రిటిషు పార్లమెంటువారు ఆక్రొత్త రాజ్యాంగమును మంజూరుచేసి, ఆప్రకారం అమలుజరుపుదురట. అయితే, ఈక్రొత్తరాజ్యాంగములో కేంద్రప్రభుత్వంక్రింద 1 విదేశాంగశాఖ 2 దేశరక్షణ 3 రాకపోకల శాఖమాత్రమే ఉండవలె. మిగతాశాఖలన్నిటి పాలన ప్రాంతీయ (రాష్ట్ర) ప్రభుత్వాలకే ఉండును.

వెంటనే కేంద్రంలో బాధ్యతాధికారంగల జాతీయ మంత్రిమండలి కావలె," (దీనిని కొద్దిమార్పులతో 1946లో బ్రిటిషుమంత్రిత్రయమును ఆమోదించినారు.)

ఈకేంద్రమంత్రి మండలిలో హిందువులు 5, ముస్లిములు 5 మరికొందరుపార్సీసిక్కు-వగైరా మైనార్టివారునుందురు. ఈపథకముకు రాజీనామాజరిగినది. అయితే ఈ 5 ముస్లిం మంత్రులు (తానుసియమించు) లీగుపక్షీయులే ఉండవలెనని జిన్నాగారిపట్టు. అందుకు కాంగ్రెసు ఒప్పుకుంటే, జాతీయ స్వాతంత్ర్యముస్లిముల కన్యాయముజరుగును. మరియు లీగేముస్లిములకు ప్రతినిధిసంస్థ అను జిన్నావాదము దృఢపడును. ముస్లిములలో చాలమంది లీగేతరులున్నారని, శాసనసభలలో కాంగ్రెసు అహరారు, మోమిను, షియాసభ ఇత్యాదులలో ముస్లిముల సంఖ్యాబట్టు స్పష్టము, కనుక ఒకరినైన లీగేతర ముస్లిమును నియమించవలెనని వైస్రాయి ఒప్పుకొనెను. అందుకు జిన్నాగారిఆగ్రహంతో ఆసభభగ్నమయినది. మరల

శాసనసభల యెన్నికలుజరిగితే, ముస్లింస్థానాలన్నిటిని లీగువారే గెల్తురని, కనుక లీగే ముస్లింప్రతినిధియని ధృవపడునని, జనాబ్ జిన్నా వాదించి, వెంటనే శాసనసభలన్నిటికి ఎన్నికలు కావలెనని పట్టుపట్టెను. ఎన్నికద్వారా ప్రజాభావము వ్యక్తమగుట భావ్యమే,కనుక అందుకు కాంగ్రెసు వెంటనే సమ్మతించెను. కాని వెంటనే పాతవోటరులిస్టుతో జరిగితే జాతీయ ముస్లిములకెంతో అన్యాయంజరుగును. "లీగువారు ధనసంపత్తు అధికారప్రస్తోమతూ కలవారు. విలాయతి నిరంకుశప్రభుత్వము కీయుద్ధంలో సహకరించి, వారిసాయింతో ఉద్యోగం పలుకుబడి గల్గి, దేశమంతట శాఖోపశాఖలుగా వ్యాప్తిపొందనారు-జాతీయ ముస్లిములో! సర్కారుకోపముకు గురయి జైళ్ళలోబడినారు. వారిసంస్థలు చాలవరకు అణచబడినవి. అప్పటికి వారికి ఎన్నికల సాగించుటకు అర్థబలం అంగబలంకూడ లేదు. పునర్నిర్మాణముకు ముస్లిం ప్రజలలో శాంతిగా యథాస్థితి బోధింటకున్ను, వ్యవధికావలె. మరియు అప్పటి వోటర్లలిస్టు చాల లోపభూయిష్టము- జతీయ ముస్లిములపేరు లెన్నియో పోయినవి. లీగువారు అర్హతలేనివారును చేర్పబడిరి. కనుక మరల తయారుకావలె. ఈయెన్నిక దేశపు భవిష్యత్తుకు చాలప్రధానము, నిజమే. కనుకనే, సరియైనలిస్టుతో తగు అవకాశమిచ్చి న్యాయంగా సాగించవలె. ఏడాదియైన వ్యవధి కావలె" అని వెంటనే దూరదృష్టిగల మౌలానా ఆజాదు

నిరూపించెను; లీగేతర ముస్లిం ప్రముఖులంతట ఆయన వాదనను బలపర్చిరి. కాని. కాంగ్రెసుసంస్థ వారప్పుడు నిదానం దూరదృష్టి చూపక, మూలనంవహించి, వెంటనే ఎన్నికలు సాగుట కొప్పుకొనిరి. ఇదికనిపెట్టి సర్కారు 1945 అక్టోబరులో నే కేంద్రసభకు, 1946 ఆరంభంలో రాష్ట్రసభలకును, తొందరగ ఎన్నికలు జరిగించివేసిరి.

ఆయెన్నికలలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో పటేలు, ప్రసాదు, ఆజాదుగారలే సభ్యులు. వారు చాల శ్రద్ధతో నిరంతరం కృషిచేసి, ఎన్నికకార్యం సాగించిరి; ముస్లిమేతరస్థానాలు చాలవరకు కాంగ్రెసుపక్షంవారికే లభించి, 1937 లో కన్న ఇప్పుడెక్కువ బలమేర్పడినది. ఇక ముస్లింస్థానాలలో దాదాపు అన్ని ముస్లింస్థానాలు లీగువారికే వచ్చెను. కేంద్రమునకు జనాభాలో నూటికొక్కరికే వోటున్న. వారు తమామూ ధనికవర్గంవారే. వాయువ్యరాష్ట్రంలో ఢిల్లీవంటి సంయుక్తస్థానాలలో కాంగ్రెసు ముస్లిములుగెల్చిరి. రాష్ట్రాల ఎన్నికల్లో సరిహద్దులో ముస్లింస్థానాలలోను కాంగ్రెసుకు మెజార్టీవచ్చినది అస్సాం, సింధు, బీహారు సంయుక్త రాష్ట్రాలలోను కొన్నిముస్లింస్థానాలు జాతీయ ముస్లిముల కందినవి. కాని, బెంగాలు పంజాబుల ముస్లిములలో తక్కిన మద్రాసు బొంబాయి, మధ్య, ఒరిస్సాలలో లీగుకే పూరాజయముగల్గి, జాతీయువాదులందరికి ఆశాభంగము

కల్గినది. దీనికనేక కారణాలు. లీగునాతావేశమును సాంఘిక ద్వేష పరతను ప్రేరించెను. అది మౌల్వీబృందమునకు మసీదు వగైరాల అధికారులకు ప్రీతి. వారు వోట్లను వారివారిని లీగుకు వోటిస్తేనే కబరిస్తాను(=మృతిచెందినవారి దేహాంఖననం చేయు గోరిస్థలం) అమ్నవమాజ్ (మసీదులలో సమిష్టిప్రార్థన) దావత్ ఖానా(=శుభాశుభాదులలో పంక్తిభోజనం), వీటిలో స్థానమిస్తుమని, వ్యతిరేకులకు సాంఘిక బహిష్కారమనిరి. ముస్లిముల సాంఘికజీవనంలో ఈమూడునుముఖ్యములు. ముస్లింప్రజలలో చాలమంది అజ్ఞానులు మతాచారపరులు; సహజంగా వారందరు తమకు లాభించుననుకొని, ఈ మౌల్వీలుకోరినట్లు లీగు పక్షముకే వోట్లనిచ్చిరి ఇందుకు వ్యతిరేకంగా ప్రచారంచేయుటకు ఆజాదుపక్షమునకు అవకాశమీయలేదు. అప్పటి లీగు జయమునకు జిన్నాగారియుక్తి ఉపయోగించినది

ఆజాదుగారూహించిన ఇవేగాక, మరికొన్ని కారణాలు తోడైనవి. జిన్నాగారు లీగుకు యంత. కాంగ్రెసువారుస్వాతంత్ర్యమును ఎన్నికసమస్యగ చెప్పిరి; "ముస్లిమేతర స్థానాలను కాంగ్రెసు గెల్చును; స్వాతంత్ర్య మొట్లునుకలుగనున్నది. కనుక ముస్లిములు తమ హక్కులరక్షణకే వోటునీయవలె. ముస్లిములకు ప్రత్యేక రాజ్యముంటే, ముస్లిముల కన్నిరక్షణలుకల్గును, అందుమట్టి బెంగాలు అస్సామునును. పంజాబువగైరా వాయవ్యప్రాంతమంతయు ముస్లింపాలనలోనే యుండును. ఆప్రాబల్యంవల్ల

హిందుస్తానులోని ముస్లిములకు, నిజాంరాజ్యపు ముస్లిములకు చాలబలము హక్కులు నేర్పడును; కాంగ్రెసునాయకులతోను అటు బ్రిటిషు ముస్లింరాజ్యాలతోను బేరమాడి, లాభం పొందవచ్చు; కనుక, ముస్లిం స్వాతంత్ర్యమిచ్చు పాకిస్తానునిమిత్తం లీగుకే ముస్లిములందరూ వోటు వేయవలె." అని లీగునియంత ఆశపెట్టగా, ఈ ప్రాంతాల ముస్లిములు నమ్మి లీగుకే వోటు నిచ్చిరి. ఇదిగాక, బెంగాలు పంజాబులు పాకిస్తానుకు కీలకములు. ఈ రెంటిలో ఆంగ్లోద్యోగులు స్వయంగాను ముస్లిం ఉద్యోగులను ప్రోత్సహించియు, ఎన్నికలలో (తటస్థులగుటకు బదులు) పక్షపాతంతో లీగుకు చాలమద్దతు చేయించిరి. పాకిస్తానుసాధిస్తే అది (హిందుస్తానువలెగాక) బ్రిటిషుసామ్రాజ్యంలోనే యుండునని లీగునాయకులనిరి; మరియు బ్రిటిషు సాయంతోనే పాకిస్తాను నేర్పర్చుకొంటే, పిమ్మటను బ్రిటిషు సాయమవసరమై, పాకిస్తానుపాలకులు బ్రిటిషువారి ఆశ్రయం కోరుదురుగదా! ఈయలుసుకనిపెట్టి, లీగుపక్షీయులు బెంగాలు పంజాబుల ఎన్నికలలో నాజీలవలె దౌర్జన్యమును, ధనవ్యయము సాగించిరి. (దేశంలో నబాబులు ముస్లిం జమీందార్లు పుంజిపతులు లీగు పక్షీయులే) ఈదారుణ దౌర్జన్యాలవల్ల, జాతీయముస్లిముల ప్రచారకులు, తుదకు అభ్యర్థులుగూడ బాధింపబడి, అక్కడ సంచరింపనే లేక, ప్రాణభయముకుపాలై, ఎన్నికకార్యాలు చేసుకోలేకపోయిరి. ఆతరుణంలో (ఉక్లిష్టతను

గమనించక) కాంగ్రెసును ఆముస్లింస్థానాలకు తగుకృషి నేదీ చేయలేదు. అహరార్ మోమిను ముస్లిసంస్థలకుసమన్వయం చేయు జాతీయ ముస్లింసంస్థయు ఏర్పడిపనిచేయ వ్యవధిలేదు. పైపెచ్చు, బెంగాలు పంజాబుల బీదలలో బాగాపలుకుబడిగల్గి అప్పటికి బలీయులైన కమ్యూనిస్టుపక్షంవారు పాకిస్తానువాదం సమర్థించుటేగాక, లీగుపక్షీయుల ప్రవృత్తినిహర్షించి, వారి నెన్నికలలో బలపర్చిరి. ఈ యన్నికారణాలవల్ల, లీగుకు అపూర్వమగుజయమా యెన్నికలలో లభించి, అనర్థంకల్గించినవి.

ఈదౌర్జన్యాలగూర్చి జాతీయముస్లిములెంత మొరబెట్టి నను బ్రిటిషుఉద్యోగులును వినిపించుకోక, లీగుకు తోడ్పడిరి, కంచెయే చేను మేసిన, కలదెదిక్కు !

---

## 21. తాత్కాలిక ప్రభుత్వం.

అంతట 1946 వేసవిలో బ్రిటిషు మంత్రిత్రయము విచ్చేసి, మరల రాజ్యాంగచర్చలు సాగించిరి; ఎన్నికలో లీగు జయంగమనించి, కేంద్రమంత్రివర్గంలో ముస్లింస్థానాలయిదును లీగువారికిచ్చునట్లు కాంగ్రెసునొప్పించిరి. హిందువులకనికాక కాంగ్రెసుపక్షముకు 6 స్థానాలు (అందులో ఒకడు హరిజనుడు కావలె) తక్కిన. అల్పవర్గాలకు మూడు, అని తేల్చిరి.

మరియు అస్సాం బెంగాలులకు పంజాబు మున్నగు వాయవ్యభాగాలకు సంయుక్తపాలనకు వర్గీకరణం నూదించిరి; ఇది సందిగ్ధతకు అస్సాం, వాయవ్యాలవంటి రాష్ట్రాల భీతికి కారణమయినది. మరియు, కాంగ్రెసువారు ఆరుస్థానాలలో 1 హరిజను 1 ముస్లిము 4 సవర్ణహిందువులను నిల్పజూచిరి. వెంటనే జనాబ్ జిన్నా 'కాంగ్రెసువట్టి హిందూసంస్థ' ఆమంత్రులలో ముస్లిములుండకూడదు.' అని పట్టుపట్టెను. కాంగ్రెసు 'లీగు'వలె ఒక మతపుసంస్థ కాదు. అందులో వేల కొలది ముస్లిం క్రైస్తవాది సభ్యులున్నారు. కాంగ్రెసు హిందూ మంత్రులనేయుంచుట సబబుకాదు. వారునొకముస్లిమును పెట్టు కొంటే మొత్తం ముస్లింమంత్రులసంఖ్య ప్రాతినిథ్యము హెచ్చునేకాని తగ్గదు. కాని,అందుకుజిన్నాగారుసహించలేదు; జాతీయముస్లిములమీద ఆయనకంతకోపము. అంతట మంత్రి త్రయము తలవంచుకొని ఇంగ్లండుకుపోయిరి.

ఈవిధము ఆదౌత్యమునుభగ్నంకాగా,బ్రిటిషువారిధోరణిచే జిన్నాగారి కింకను ఆధిక్యమేర్పడెను. ఇక బ్రిటిషుకుతంత్ర ముకు మితిలేదని అమెరికనులును పరిహాసించిరి. నెహూ్రు అజాదు మున్నగు జాతీయనాయకులిక మరల సత్యాగ్రహం తలపెట్టజొచ్చిరి. అంతట బ్రిటిషుమంత్రివర్గము బుద్ధి తెచ్చుకొని కాంగ్రెసు తరపున నాయకుడుగ నెహ్రూను కేంద్ర మంత్రివర్గము జూలైలో నేర్పరచుకట్లు నియమించిరి. అంతకు

కలియుటకు జిన్నాగారసలే ఒప్పుకోలేదు. కనుక, నెహ్రూ ముస్లింమంత్రులుగ అప్పటికి 'జాతీయ స్వతంత్ర ముస్లిములనే పెట్టవలసి వచ్చెను. ఆజాదుగారింకను మంత్రివర్గంలో చేరక, బయటనే సేవచేయదలచిరి, లీగువారంతట జాతీయవాదుల పైన ద్వేషాయుద్ధం సాగించిరి. కేంద్రప్రభుత్వము పరస్పరమైత్రితో జాతీయమగు ఒకే రాజనీతితో జరుగుచుండెను. వీరి చర్చ వైస్రాయి అడ్డుదగులుటకు మంత్రులు సందీయలేదు. ఇంతలో వరకుండిన ప్రతిగామి ప్రాబల్యము క్షీణించెను. ముస్లింలీగును బ్రిటిషుఅధికారులును కలసి జాతీయవాదుల నడ్డుకోవలెనని (జిన్నాగారి ఆక్రోశంమీద) వవెలుగారు మరల లీగుకు మద్దతుచేసిరి. స్వతంత్ర ముస్లిములస్థానే 'లీగు' సభ్యులనే నియమిస్తే వారు జాతీయవాదులతో సహకారంచేసి మంత్రివర్గంలో మెజార్టీ అభిప్రాయ ప్రకారమే నడతురని వారి అధ్యక్షుడు జిన్నా తనకు మాట యిచ్చెనని లీగు ప్రతినిధులిక రాజ్యాంగ పరిషత్తులోను కలసి పనిచేయుదురని, యిక రాజ్యాంగ నిర్మాణకార్యమును నిరాటంకంగా జరిగిపోవునని, కనుక లీగు మంత్రుల నియామకము కొప్పుకొమ్మని ప్రధానమంత్రిని వైస్రాయి కోరెను. అంతట వైస్రాయిమాట నమ్మి ఆజాదు, ప్రధాని నెహ్రూకూడ మార్పుకు సమ్మతించిరి. ఇట్లు స్వతంత్ర ముస్లిములస్థానే లియాకత్ ఆలీ మున్నగు ఐదుగురు లీగుప్రముఖులు కేంద్ర మంత్రివర్గంలో చేర్చబడిరి.

ఈ క్రొత్త మంత్రులు రాగానే స్థితి మారినది. వీరు మిగతా మంత్రులతో కలసిరాక, లోలోపల వైషమ్యము అర్థము దగులుటకు తోడ్పడి, ముఖ్య రాజకార్యాలను ప్రతిఘటించిరి; మరియు రాజ్యాంగపరిషత్తులో లీగుసభ్యులుచేరను లేదు. పైగా తాము కాంగ్రెసుమంత్రులతో సహకరించుటకు ఈ రాజ్యాంగపరిషత్తులో చేరుటకును సమ్మతించలేదని, తమకు పాకిస్తానే కావలెననియు జిన్నాగారంతట ప్రచురించిరి. ఏ వెలను జిన్నాగారును "మరీకు" అయి కూటనీతిద్వారా కృత్రిమంచేసినట్లు స్పష్టమయినది. ఈలోగా కేంద్రప్రభుత్వపాలన స్తంభించినది. ఉద్యోగివర్గంలోను ముస్లిములు తెల్లవారుగూడ లీగు మంత్రులు చెప్పినట్లే నడచుచు, జాతీయమంత్రులపట్ల మాంద్యం చూపిరి. ఈద్రోహస్థితి నెహ్రూ ఆజాదులకు చాల సంతాపం కలిగించినది. దేశంలో ఆహారభద్రతాది సమస్య లెన్నియో తక్షణ పరిష్కారం కావలసి యుండెను. ఈలోగానే 16-8-46 నుండి ముస్లింలీగువారు ప్రభుత్వంమీద డైరెక్టు ఆక్షను (ప్రత్యక్షచర్య) జరిగింతురని జిన్నాగారి అధ్యక్షతను తీర్మానించిరి. క్రియలో ఈ 'ప్రత్యక్షచర్య' ప్రభుత్వంమీద కాదు; హిందూ సిక్కులమీదనే (కలకత్తా నగరయిరాలలో జరిగెను.) బెంగాలు లీగుప్రభుత్వము దీనికి మద్దతు. ఇట్లు వేలకొలది హిందువులను ముస్లింగుండాలు చంపి ఆస్తులు ధ్వంసంచేయగా, ఆమతస్థులు తిరుగబడి ముస్లిములను చంపిరి. ఇట్లు సాంఘిక ద్వేషాలను ఫురి

కొల్పుతూ లీగు ఉర్దూపత్రికలు విషప్రచారం చేయుచుంటే అందుకు మింగతా పత్రికలు కొన్ని ప్రతిప్రచారం చేసెను. ద్వేషాగ్నిచే ప్రజలు శాంతి స్తిమితములు తప్పి ఆందోళనపాలైరి. లీగుమంత్రులు అధికారం వహించిన మీదటను, లీగువారి దుష్ట ప్రచారం మాననందుకు ఆజాదు చాల చింతించెను.

ఈ స్థితిలో 1946 సాలాఖరున ఢిల్లీసమీపపు మీరటులో కాంగ్రెసు వార్షికసభ జరిగి, లక్షలకొలది అన్నిమతాల వారు చేరిరి. లీగుసాంఘిక విషప్రచారంవల్ల ఉభయసంఘాలకు ధన ప్రాణమానములు నష్టమగుచున్నవని, వాటిని తప్పించి, సాంఘికమైత్రి జాతీయభావమునే వ్యాపింపజేయుటకు గాంధీ మహాత్మునికి తోడుగ ఆజాదుగారప్పుడు తదేక దీక్షతో జనులలో పనిచేసిరి.

ముస్లిములలో లీగువారి అసత్యప్రచార మెదుర్కొని జాతీయముస్లిములలో సంఘటన గలిగించుటకు, హిందూముస్లిముల మధ్య మైత్రి నిమిత్తం, తన యావచ్ఛక్తి వినియోగించుటకై ఆజాదుగారు 1946 సాలు ఆరంభంనుండి రాజకీయ విశ్రాంతికోరి, కాంగ్రెసు అధ్యక్షపదవిని వదలుకొనిరి. అప్పటికి దాదాపు ఆరేండ్లు ఆయన రాష్ట్రపతిగ నుండెను. ఇంత దీర్ఘకాల మింకెవరును అధ్యక్షులు కాలేదు; పరిగదా, అది కాంగ్రెసుకు దేశమునకును చాల క్లిష్టసమయముంగాను ఉండెను. ఆయన ఆరోగ్యమును చెడుచుండెను. కనుక తత్కాలమూ

కాయనస్థానే నెహ్రూగా రెన్నుకొనబడి, ఆ సాలాఖరు వరకు అధ్యక్షబాధ్యతను నిర్వహించిరి. ఆ డిసెంబరులో మీరటు కాంగ్రెసులో సాంఘికసమస్యగూర్చి మరల కాంగ్రెసుధోరణి వ్యక్తంచేయుటలోను ఆజాదుగారు చాలతోడ్పడిరి. మతమును బట్టి యే ప్రత్యేకజాతియను సిద్ధాంతము ఖండింపబడినది. కాని, ఏసంఘము సంస్కృతికిని హక్కులకును భావిస్వతంత్ర ప్రభుత్వ మెట్టి భంగమును కల్గించదని, రాష్ట్రములకు నిర్బంధ ముండదనియు, సాంఘిక కలహములుపోయి అందరు మైత్రితో నుండు కాంగ్రెసు ఆశయమనియు వ్యక్తంచేయబడినది.

అప్పుడు మీరటు సమీపం లోనే 'గఢ్ ముక్తేశ్వర్' అను తీర్థస్థలంవద్ద మరల హిందూముస్లిం కలహములు దొమ్మి జరిగెను. ఆప్రాంతంలో శాంతిస్థాపనకు అప్పుడు ఆజాదు చాల కృషిచేసెను. భారతరాజ్యాంగపరిషత్తుకాయన సరిహద్దురాష్ట్ర మునుండి సభ్యుడుగ (ముస్లింశాసనసభ్యులవల్ల) ఎన్నుకొనబడి, ఆ పరిషత్తులో పనిచేయు చున్నాడు. లీగు ప్రతినిధులా పరిషత్తులో పనిచేయ నిరాకరించిరి. "మాకు పాకిస్తానే కావలె, దేశవిభజన తప్పదు" అని జిన్నాగారు వ్యక్తపర్చిరి. వారు పాల్గొనని రాజ్యాంగమును తాము మంజూరు చేయమని బ్రిటిషు ప్రధాని తెల్పి, వానికి మద్దతు చేసెను.

అప్పటి రాష్ట్రశాసనసభ ఎన్నికలలో వాయవ్యరాష్ట్ర అస్సాములలోను బీహారు సంయుక్తరాష్ట్ర సింధులలోను జాతీ

యముస్లిములు గెల్చుటకు మౌలానా ఆజాదు చేసినసేవ అపారము. ఈ యెన్నికలలో బ్రిటిషువారు సర్కారు ఉద్యోగులు కమ్యూనిస్టుపార్టీవారును లీగుకు అక్రమ సహాయం చేయక, శాంతంగా స్వేచ్ఛతో ఎన్నికలుజరిగియుంటే, తప్పక బెంగాలు పంజాబు సింధులలోను చాలమంది ముస్లిములు ఆజాదు పక్షీయులు జయించియుందురు. హిందూస్థానంతో కలసి బెంగాలు సింధు పంజాబులలోను కాంగ్రెసు కనుకూలమగు జాతీయ ప్రభుత్వమేర్పడి, రాజ్యాంగ పరిషత్తులోను జాతీయముస్లిములు హెచ్చుగ నుండియుందురు; అప్పుడు పాకిస్తాను నిర్మాణము, విభజనవలని ఘోరబాధలును లేకుండపోయేవి. సింధులో లీగు ప్రభుత్వ మేర్పడుటకు (పిమ్మట పంజాబులో యూనియనిస్టు ప్రభుత్వం పోయి, నిరంకుశరాజ్య మేర్పడుటకును) అక్కడి బ్రిటిషు గవర్నరులు లీగు పక్షపాతం వహించుట లీగువారి జులుమును కారణమయినవి.

---

## 22. విభజన ప్రాప్తి.

ఇట్లు బ్రిటీషుపక్షమును వారికప్పుడుతోడ్పడిన కమ్యూనిస్టులును సాంఘికతత్వంగల లీగుకు తోడగుట కాంగ్రెసుపై ద్వేషమునకేకాదు; పాకిస్తాను ప్రత్యేకరాజ్యంగా యేర్పడితే దాని ప్రత్యేక రాజ్యాంగంతో బ్రిటీషుసామ్రాజ్యంలోనే

మేముందుమని జిన్నాముస్లిం లీగునాయకులు రహస్యంగా బ్రిటిషువారికి మాటయిచ్చిరట. కేవల స్వశక్తితో వృద్ధియగుటకు పాకిస్తాను భౌతికస్థితినిబట్టి అవకాశాలునుతక్కువ. అక్కడపరిశ్రమలును ఆంగ్ల భారతీయ సహాయములతోనే వృద్ధిచేసుకోవలె; కాంగ్రెసుతోను, హిందూసంస్థలతోను వికటించి ఆంగ్లజాతి సాయముతోనే జిన్నాపక్షీయు లధికారముకు ప్రాబల్యముకురాదలచినట్లు వారి దరిమిలావర్తనవల్లను విదితమగు నది. ఇందువల్ల లీగుప్రముఖుల శాధిపత్యముగల్గుటే గాని, హిందుస్తానులో పాకిస్తానులోకూడమామూలు ప్రజకు నష్టము కల్గుననియెన్నిసారులో మౌలానాఆజాద్ ఆయన సహచరులును నిరూపించుచుముస్లిములనుహెచ్చరించిరి; కాని,లీగునాయకులు ముస్లింప్రజలలో హిందువులపై ద్వేషమును భీతిని జ్వలింపజేసి, తుదకు కృతకృత్యులైరి. ఇట్లు వారికి తోడ్పడినందుకు కమ్యూనిష్టులకు మాత్రం లాభమేమీ రాలేదు. ఏవెలజిన్నాల కుతంత్రముకు బ్రిటిషుప్రభుత్వం తోడ్పడితే, తామిక పాలన భారం వదులుకొని మరల సత్యాగ్రహముకే సిద్ధపడవలెనని మీరటు కాంగ్రెసునాటికే నెహ్రూ ఆజాదు మున్నగు నాయకులు భావించిరి. దీనిని గమనించి బ్రిటిషుప్రభుత్వమప్పుడు క్రొత్తయెత్తు యెత్తినది. లోగడ ప్రచురించిన ప్రణాళిక లీగుపక్షు మొప్పుకోనందున 20-2-47 తేదీని బ్రిటిషుప్రధాని రద్దుచేసి క్రొత్తదారిబట్టెరి.

"మేము 30-6-1948 నాటికి దేశం వదలి పోదుము. అయినా ముస్లిం బాహుళ్య రాష్ట్రాలను మాత్రం మానాటికక్కడ పాలకులగువారి కొప్పగింతుము" అని వారు ప్రచురించిరి. అంతట ఇక్కడ లీగర్లకు బ్రిటిషుఉద్యోగులకు మరింత ఆవేశము కలిగినది. పంజాబు సింధు వాయువ్య రాష్ట్రాలలో దౌర్జన్యం ద్వారా హిందువులనణచి జబర్దస్తీతో తామె అక్కడ(బెంగాలులోవలె) ప్రభుత్వాధికారంలో ఉంటే, తాము కోరిన పాకిస్తాను సునాయాసంగా లభించును. అందుచే లీగు నాయకులకు (బ్రిటిషువారికి కూడ) కొత్త కళలోబడును. బీహారులోని ముస్లిములహత్యకు "బదలా దేనా" అనిచెప్పివారు వేలకొలదిహిందూసిక్కుల చంపి, కోట్లకొలది రూపాయల ఆస్తుల ధ్వంసంచేసిరి; స్త్రీల చెరబట్టిరి; గవర్నర్లు వైస్రాయికూడ యీ దారుణచర్యల నణచలేరు; కేంద్రప్రభుత్వము కెట్టి అధికారమీయరైరి. ఈదుస్థితిని ఢిల్లీలో 1947 ఏప్రిల్‌లో కాంగ్రెసు కార్యసమితి పరిశీలించెను. ఇక ఈదేశంవిడుచుటతప్పనందున బ్రిటిషువారుపాకిస్తాను ఏర్పాటుచేసి, అంతలోకి దొడ్డిదారిపెట్టుకొనియే వారీదేశం త్వరలో వదలి పాలనభారం మానుకోదలచిరని స్పష్టమయినది. బ్రిటిషు వారీ దేశంలో పాదుకొని యున్నంతవరకు వ్యాపారాది ప్రతిష్ఠతోను ముస్లిముల విడదీసి మైత్రి లేకుండ జేతురు. కనుక విభాగపద్ధతినే 'క్విటిండియా' అమలు కొప్పుకోవలె. (లేకుంటే మరల సత్యాగ్రహమే శరణ్యము). అయితే అప్పటి విపరీత

విధ్వంసము తగ్గుటకై వెంటనే విభజన కంగీకరించి, హిందూ జాతీయప్రాబల్యం గల తూర్పు పంజాబును (అట్లే పశ్చిమ బెంగాలును) హిందుస్తానులో చేర్పించుమని గట్టిగా సిక్కులూ (అనేక హిందువులును) కాంగ్రెసు కార్యసమితిని కోరిరి; ఈ విభజన జాతీయతకు ముస్లిములకుకూడ హానికరమే. కాని, ఆస్థితిలో ఆ పద్ధతినైన యిష్టంగా బ్రిటిషువారు వదలి పోవుట, "ఆజాద్ హుకూమత్" ఏర్పడుట, గుడ్డిలో మెల్లయని కార్య సమితివారు నిశ్చయించి, అట్లు వైస్రాయితో తెల్పిరి. సరిహద్దు రాష్ట్రంలో సింధురాష్ట్రంలోగూడ ప్రజాభిప్రాయం తెలుసు కోవలెనని కోరిరి. అందుకు కొన్నిఅతుకుపద్ధతులతో క్రొత్త వైస్రాయి ఒక ప్రణాళిక తయారుచేసి 2-6-47 తేదీని ప్రచు రించిరి. ఆప్రకారం దేశవిభజనకు నిర్ధారణమైనది; అక్కడి ముస్లిం శాసనసభ్యులు దాదాపు అందరూ పాకిస్తానునే కోరిరి. కనుక తూర్పుపంజాబు పశ్చిమబెంగాలు విడదీసి భారతసమా ఖ్యలో కలిపిరి. వాయువ్యరాష్ట్రంలో జనుల ఓటింగు పెట్టినను అందులో లీగర్ల దౌర్జన్యపు దుశ్చర్యలకు జంకి జాతీయవా దులు పాల్గొనలేదు. కనుక ఆప్రాంతమంతయు విధిలేక పాకి స్తానులో చేరినది వెంటనే విభజన కార్యాలు తొందరగజరిగి, 15-8-47 నుండి రెండుచోట్లను డొమినియను ప్రభుత్వ మమ లుకు వచ్చినది. తాము కోరినంత కాకున్నను శ్రమత్యాగంలే కుండ పాకిస్తాను లభించినందుకు జిన్నాగారు సంతోషించిరి.

---

# 23. స్వతంత్ర ప్రభుత్వము.

తమకోరిక ఫలించినందుకు లీగువారికైనన శాంతంగా అక్కడి అల్పసంఖ్యా వర్గాలమన్నింతురని, సహృత్ ప్రభుత్వముఁజాదు ఆశించిరి. కాని, క్రియలో దౌర్జన్యములు మరింత హెచ్చినవి. గుండాలు యథేచ్ఛగా హత్యలు దోపిడి, స్త్రీల మానభంగమును సాగించిరి. పాకిస్తాను ప్రభుత్వము శాంతినసలే స్థాపింపలేక పోయెను. అక్కడి హిందువులు సిక్కులు చాలవరకు ఆస్తిపరులు; ముస్లిము లనేకులు చాలబీదలు.

పాకిస్తానేర్పడగనే అక్కడిముస్లిములకు సర్వస్వత్వములు గల్గి పేదలకు భూతలస్వర్గమువచ్చునను లీగు పక్షీయుల ప్రచారంనమ్మి అజ్ఞానులగు ముస్లింగుండాలు చెలరేగిరి; ఈవార్తలు విని తూర్పుపంజాబు ఢిల్లి వగైరాలలో ముస్లిములను హిందూ సిక్కులు నల్లేబాధించిరి. మొత్తం 45 లక్షలపైగా హిందూ సిక్కులు తమఆస్తులగోల్పోయి ఖిన్నులై పాకిస్తానువిడచి పంజాబు ఢిల్లీ వగైరలు ఉద్రేకముతో చేరిరి. 40 లక్షల ముస్లిములిటునుండివదలి పాకిస్తానుకు చేరుకొనిరి. ఈపరిస్థితిలో మతమూర్ఖత సాంఘిక దౌర్జన్యాలు మరీపెరిగినవి. సాంఘిక మైత్రికి జాతీయతకునే జీవితమంతను అర్పించుకొన్న ఆజాదు గారిస్థితి యెంతదుర్భరమయ్యెనో మనమూహించుకోవచ్చు.

పాకిస్తానులో మిగిలిపోయిన హిందూసిక్కులు కొద్ది మంది; వారిలో అనేకులు కూలిపాకీపని వగైరాలుచేయు మహార్ మెహతర్ మున్నగు హరిజనులు; హిందూస్తాను లోనో, 'హిజ్రత్' పోయినవారికన్న పదిరెట్లు ముస్లిము లీదేశమే తమ 'వతన్'గా భావించుకొని ఉండిపోయినారు. క్రమముగా ఈసాంఘిక క్రోధం ఉద్రేకం ఢిల్లీసంయుక్తరాష్ట్రములలో వ్యాపించెను. పాకిస్తానునుండి వచ్చిన లక్షలకొలది హిందూసిక్కులు నిలువనీడలేక రాజధాని ఢిల్లీ చేరిరి; ఆనగరంలోను చుట్టుపట్లను కొన్నిలక్షల ముస్లిములున్నారు. అక్కడి సంఘర్ష బాధలు వర్ణనాతీతములు.

## 24. విద్యా మంత్రిత్వము.

15-8-47 నుండి రెండు రాజ్యాలుగ విడిపోగనే లియాకతాలీ వగైరాలు పాకిస్తాను చేరిరి. కొత్తమంత్రిత్వంలో జాతీయ ముస్లిములుండక తప్పదుగదా. వారిలో సర్వోత్కృష్టుడు, కాంగ్రెసునాయకుడు నిర్వాహచతురుడు అగు మౌలానా ఆజాదుకిక కేంద్రప్రభుత్వంలో చేరుటతప్పలేదు ఆజాదుగారికి విద్యాశాఖనిచ్చుట సర్వోచితముగ నున్నది. ఆయన బాల్యమందే జ్ఞానియై, అరబ్బీ ఉర్దూలలో ప్రకాండపండితుడై, వీటిలోవాఙ్మయవృద్ధి చేయుటేగాక, అప్పటినుండి నిరంతరం

సారస్వతారాధన చేయుచున్నాడు. ఆయన ఆంగ్లంలోనుకృషి చేసి బంగాలీ సంస్కృతంవగైరాలలో సాహిత్య మభ్యసించెను. ఇంగ్లీషులోను ఆయనలేఖలు చాలపటువు భావగర్భితములు గనుండును. జనులఅజ్ఞానము ఇప్పటి భారతదుస్థితికి ముఖ్య కారణము. నిరక్షరతపోతే చాలబాధలుపోవునని ఆయన దృఢవిశ్వాసము. మహావిద్వాంసుడైనను ఆజాదు అహంకారి కాదు. ఆయన దేశమందలి వైజ్ఞానికులను, భాషాపండితులను విద్వాంసులను సాహిత్యకులను సమావేశపర్చి. ఆయాసభలలో ప్రజావిద్య, విశ్వవిద్యాలయవిద్య, విజ్ఞానవిద్య,వయోజనవిద్య, సామాన్య భాషాసమస్య ఇట్టి కార్యక్రమం చర్చించి, తనభావములు వారికి తెలిపి సంప్రదించి నిర్ధారించిన ప్రకారమే ప్రభుత్వపు జాతీయవిద్యావిధానం నిర్ణయించి, ఆప్రకారం విద్యాపద్ధతులకు పునాదులువేసి, సాగించుచున్నారు. ఆయన ధార్మికవిద్వాంసుడే అయిననుమతమూర్ఖతకూడదని గుర్తించెను; ప్రత్యేకమొక మతపుభావములకే ప్రచారమీయకూడదు. ఇంతటివరకు సర్కారుసహాయంతోనే, ముస్లిం మద్రసాలో హిందువులమీద, అట్లే హిందూపాఠశాలలో ముస్లిముల మీద ద్వేషంకల్గించు పాతపద్ధతి అమలులోనుండెను. వాటి నాయన తొలగించి, ఔదార్యం సహనశీలత, మైత్రికల్గించు చున్నాడు. విద్యార్థులే భావిపౌరులు; కనుక వారిలో నిట్టి ఔదార్యంకల్గించుట చాలమంచిది. త్వరలో ప్రత్యేకసాంఘిక

ధోరణిగల విద్యాసంస్థల నసలే తొలగించుటకును కృషిజరుగుచున్నది. జాతీయపాఠ్యపుస్తకాలను నిర్మించినారు.

ఇప్పటి పాఠ్యక్రమంలో చాలవరకు తార్కికధోరణియే యున్నది. నీతిపరత్వం ధార్మికతయు బోధింపగలరు.

మన దేశములో వివిధ భాషలున్నవిగదా! ఆంగ్లముకు బదులు హిందుస్తానీయే మనకు జాతీయభాష కావలెనని కాంగ్రెసు చాల యేండ్లక్రిందటనే నిర్ణయించెను. 15-8-47 నుండి కేంద్రవిద్యాశాఖమంత్రిగ ఆయన భారతదేశ మంతటికి హిందీ-హిందుస్తానీ జాతీయభాషగనుండునని విశదపర్చినాడు. అట్లుభారతరాజ్యాంగంలో నిబంధనగ యిప్పటి రాజ్యాంగనిర్మాణపరిషత్తును నిర్ణయించుచున్నది. అయన హిందుస్తానికి గాఢాభిమాని. అయితే ప్రభుత్వభాషగ ఇంగ్లీషుస్థానమునొక్కసారి హఠాత్తుగ తొలగించుట చాలబాధకరం; మరియు, ఆంగ్లములోను మహాత్మ్యమున్నది. కనుక, అయిదేండ్లవరకు ఇంగ్లీషే కేంద్రప్రభుత్వభాషగ నుండునట. రాష్ట్రాలలోను ప్రాంతీయభాషయే అక్కడి ప్రభుత్వభాషయైనను, ప్రాంతభాషతో పాటు 5 ఏండ్లవరకు ఇంగ్లీషుకూడ సర్కారు వాడుచుండుననియు ఆయన ఏర్పర్చినాడు. అయితే, ఈలోగా విద్యావంతులందరు చురుకుగ హిందీభాష నభ్యసించి, దానిని మున్ముందు వాడుట కలవర్చుకోవలె. అదె జాతీయైక్యముకు ముఖ్యసాధనము. మన భారతజాతి సత్వరాభివృద్ధి బొందుటకు, గ్రామా-

లలో జనులందరికి వెంటనే ప్రారంభవిద్య నేర్పవలె. ఇప్పుడు నూటికి సుమారు పదిమంది మాత్రమే అక్షరజ్ఞానం కలవారు అట్లుగాక, నిర్బంధంగా అందరికీ పదేండ్లలోగా(వీలైతే 5 వండ్ల లోనే) ఆరంభవిద్యను నేర్పించుటకు, ఆయన గొప్ప ప్రణాళి కను తయారు చేయుచున్నారు. ఇందుకు ఉత్సాహులగు చాల మంది ఉపాధ్యాయులు, మన రాష్ట్రాలలో గట్టి కార్యదీక్షయు, కావలె. మరియు, ఇది ద్రవ్యసాధ్యము. మన రాజ్యాంగప్రకా రము విద్యాశాఖను ప్రాంతప్రభుత్వమే నిర్వహించును. కాని వారు చురుకుగ కార్యకారిగ యీపని వెంటనే సాగించుటకై ప్రాంతప్రభుత్వాలన్నియు నిర్బంధారంభవిద్య జనులందరికీ నేర్పించుటకై పుష్కలంగా కేంద్రప్రభుత్వము ద్రవ్యసహాయం చేయునట్లు ఆజాదు ఈ ప్లాలును ఖరారు చేసినారు. ఆహార, రక్షణ పరిశ్రమాదు లావశ్యకములే. కాని విద్యయు చాలముఖ్యము, తక్కినవాటికి చాల సహకారియు; కనుక 'బేసిక్' విద్యావిధాన ప్రకారం అందరికీ విద్యనేర్పుటకై తన ప్రణాళికను వెంటనే ఢిల్లీ ప్రాంతంలో స్వయంగానే అమలుజరిపించుట కాయన ఆరంభించినాడు. ఇందువల్ల లక్షలకొలది విద్యావంతులకు ఉపాధ్యాయవృత్తియు యేర్పడి, నిర్వ్యాపారతయు తగ్గును. బ్రిటిషుపాలనలో విద్యావిధానంలో యెన్నియో పాడుసంప్ర దాయా లేర్పడినవి. వాటినిమార్చి ఉపాధ్యాయులలో విద్యార్థు లలోగూడ జాతీయ దృక్పథం, దేశభక్తి, సాంఘిక మైత్రి

నిర్మాణాత్మకమగు కార్యోత్సాహం కలిగించునట్లు విధానము కూర్చుచున్నాడు. ఈ క్రొత్తవిధానమును సాలుకు 24 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వేగంలో అమలుచేయనున్నారు

విదేశాలలోనే లభించునట్టి ఉన్నతసాంకేతిక విద్యాలయాల నీదేశములో బొంబాయి కలకతావగైరాలలో స్థాపింపజేసి దేశంలో పరిశ్రమలు వేగవృద్ధికిని ఆయన తోడ్పడదలచినారు. అంతేగాక, మన సంస్కృతి వృద్ధియగుటకై సంగీతం, వాస్తువిద్య, నాట్యకళ ఇత్యాదులకును ప్రత్యేకకళాశాలల స్థాపించుచున్నారు మరియు, భారతీయ తత్వశాస్త్రముగూర్చి సమగ్రమగు మహాగ్రంథం వ్రాయించి ప్రచురించుటకు ఆయన మన శ్రీ రాధాకృష్ణగారి అధ్యక్షతనొక ప్రత్యేక సమితిని గూడ స్థాపించుచున్నారు. కాశీ హిందూవిశ్వవిద్యాలయం లోను, అలిఘరు విశ్వవిద్యాలయం లోను పాదుకొనియున్న సాంప్రికతత్వమను తొలగించి, వారి ప్రత్యేక (సంస్కృతివృద్ధికి లోటులేకుండనే) విశాల జాతీయదృక్పధము సంతరించుకల్పించుట కాయన కృషి నారంభించినారు. ఈ కేంద్రవిశ్వవిద్యాలయాలతోబాటు మన ప్రాంతీయ విశ్వవిద్యాలయాలకును ఇక కేంద్రప్రభుత్వము తగు ద్రవ్యసహాయం చేయునట్లును ఆయన నిర్ణయించినారు. ఇట్లే స్త్రీల కళాశాలలలో మనదేశ సంప్రదాయము కనుకూలములగునట్లు గృహ విజ్ఞాన బోధనను కళాశిల్పములందు తగు పరిజ్ఞానమును యిప్పింపదలచినారు

ఇప్పుడు మన అంతర్జాతీయ సంబంధము హెచ్చుచు, ఇంగ్లండు ప్రాబల్యము తగ్గును. కనుక, ఇక కొందరు విదేశసంపర్కాల నిమిత్తం ఇంగ్లీషేగాక, ఫ్రెంచి, రష్యను, చీనీ, జపాను, అరబ్బీ, వగయిరా ముఖ్యభాషలీ దేశంలోనే నేర్చు సౌకర్యముకై ప్రత్యేక కళాశాలలనుగూడ స్థాపింతురట.

అన్నిదేశాలతోను మనలోకొందరు ఆర్థిక, వ్యాపార, సంస్కృతి, సాహిత్య, రాజకీయాది సంబంధాలలో వ్యవహరించుట కిందువల్ల సౌకర్యాలేర్పడును.

ఈవిజ్ఞానయుగంలో భారతక్షేమముకై వైజ్ఞానికబోధనను, శాస్త్రీయపరిశోధనలను బాగాసాగించి, ఉన్నతవిజ్ఞానమునకై ఇప్పటివలె మనవిద్యార్థులు విదేశాలపైన ఆధారపడకుండ, వారికిక్కడనే సమగ్రవిజ్ఞానాభివృద్ధి కవకాశమిచ్చు కళాశాలలను,పరిశోధనాలయాలను స్థాపింపవలెననియు ఆయన సంకల్పించినాడు. ప్రజలలో నిరక్షరతను బోగొట్టి వీలైనంతత్వరలో అందరిని విద్యావంతులజేయు కార్యక్రమంలో వారికి తగినవృత్తి విద్యనుగూడ వర్ధాబేసికు విద్యాపద్ధతిని బోధించదగుననియు ఆయన భావము.

తన ప్రత్యేకశాఖయగు విద్యావిషయమే కాక రాజ్యపు యితర విషయములలోను ఆజాదుగారు కేంద్రప్రభుత్వంలో అమూల్యమగు సేవచేయుచున్నాడు ప్రస్తుతం పాకిస్తానుకు మన రాజ్యముకు ఏర్పడినవిభేదాలు మనదేశంలోనే హిందూ,

ముస్లిములమధ్య కల్గుచున్న సాంఘికసమస్యలు పరిష్కరించి, జాతీయ కార్యక్రమం నిర్ణయించి, అమలుజరిపించుటకు ఆయన కేంద్రప్రభుత్వంలో చాలసహకారిగ నున్నారు. మన కేంద్ర ప్రభుత్వంలో 15 శాఖలకు వేర్వేరుమంత్రులున్నను, వారందరు కేంద్రంలో సమిష్టిగాఆలోచించు, సమిష్టిబాధ్యతతో వ్యవహరింతురు.

---

## 25. ఆజాదుతత్వము వ్యక్తిత్వము.

అబుల్ కలాంగారు కొంచమెరుపు ఎత్తుకల్గి తుర్కీటోపి లేక గాంధీటోపీ ఉత్తరీయంకూడ ధరించును. ఆయన తరతరములనుండి గౌరవపాత్రులైన ధార్మికులైన మౌలానా వంశమువాడు; ఆయనవంశంలో కొందరు పూర్వీకులు ముస్లిం చక్రవర్తుల గురువులు శ్రేష్ఠానవిద్వాంసులునై ఇజ్జత్, నేకియత్, అనగా గౌరవజీవితమునకు సత్యభరితమగు న్యాయశీలతకు ప్రసిద్ధులు; ఇవియు ఇంక చాలసద్గుణములును ఆజాదులోను గలవు.

ఆయన ఆకారంలో కొంతసుందరుడు గంభీరరూపుడై రాజఠీవితో దర్జాకల్గియుండును. ఆయన గాంభీర్యమును విద్వత్తునుతగినట్లు హృదయమును కరుణాభరితమై నవనీతంవలె నుండును. మెక్కాలోపుట్టి ముస్లిం ధర్మశాస్త్రములన్నిటిని పూర్తిగ మధనచేసిన మౌలానాయైనను చాలవినమ్రుడు నిరా

డంబరుడు సౌమ్యుడుగనుండును; ఆంగ్లంలోగూడ పరిజ్ఞానముున్నను, ఇంగ్లీషు తెలియనివానివలె కనబడును. తనశిష్యులు ముస్లింలీగును ప్రభుత్వమును తనకెన్నియో ఆకర్షణలు పెట్టినను, ఆయనయెన్నడూ గౌరవపదవులకు ఉద్యోగాలకు, ద్రవ్యార్జనకుగూడ ఎప్పుడూ యత్నించలేదు. ఒకరికింద సేవచేయుట కిష్టంలేక, బాల్యంనుండి స్వతంత్ర పత్రిక సంపాదకుడుగనుండి స్వతంత్రజీవనమేగడిపెను. సాధారణంగా ప్రాచ్య విద్యావంతులు సంప్రదాయాచారపరులై సాంఘికంగా సంకుచిత బుద్ధిగల్గి తాము విశేషజ్ఞులైనట్లు చరింతురు. ఆజాదు ధార్మికశాస్త్ర పారంగతుడు ముస్లిం మతాచారమందు పరమ ప్రమాణమని గణ్యతగాంచియు, ఉదారభావుడై గోవధాదులకులోబడక, అన్యమతస్థులకు బాధకల్గనీయక, సర్వమతాదరం గల్గియుండును.

తాను అఖిలభారతపు ఇమాముగ గౌరవింపబడియు కలకత్తాఢిల్లీలలో చిరకాలమాకృత్యముల జేసియు, 8 ఏండ్లక్రిందట రాజకీయకారణాలవల్లకొందరులీగర్లు అభ్యంతరంచెప్పిరని విని, వెంటనే ఇమాంపదవిని నిస్సంకోచంగా త్యజించెను. గాంధి ఉద్యమమునకు 8 ఏండ్ల పూర్వంనుండియు స్వసంఘోద్ధరణము జాతీయసేవతో సమన్వయించి, అకుంఠితమగు దేశభక్తితో భారతజాతి నారాధించినాడు. జాతీయతలో ఆయన అచంచలుడై ఎందరో ముస్లిములనుహిందువులు నిరసించినను,

మితుని లేమన్నను, జాతీయప్రవృత్తి నెప్పుడూ మానలేదు. 1923-24లలో 1935-37లలో 1940-41, 45-46లలో చాల సార్లు అ|భా| సాంఘికైక్యసభలను, జాతీయముస్లిం మహాసభలను చేకూర్చి, సామరస్యం కల్గించెను. తరుచు ఆయననే వారు అధ్యక్షునిగ నెన్నుకొనుచుండిరి. తనమండలింపువినక పాకిస్తానుకు ఓటిచ్చి తనను నిరసించిన లీగు ముస్లిములలో అనేకులు పిమ్మట వ్యగ్రులై కోరగా వెంటనే వారినాదరించి, లక్నో సమావేశంలో కొలది నెలలకిందట సర్వపక్షముస్లింసభ కధ్యక్షత వహించి, సాంఘికైక్యం కల్గించుటకు దారిచూపెను. ఆయన పాండిత్యమును ధార్మిక విద్వత్కృషిని గమనించి ఢిల్లీ విశ్వవిద్యాలయం వారాయనకు 7-3-1948 తేదిని కాన్వకేషనులో డాక్టరాప్ లెటర్స్ (=సాహిత్య పారంగతుడు) అని బిరుదమిచ్చినారు.

---

## 26. ఆజాదు, జిన్నా.

మన అఖండ భారతము హిందూప్రధానమే; కాని, మహాదేశము, కనుక ఇక్కడనున్నంత (9 కోట్ల) ముస్లిములు మరే యితర దేశంలోను లేరు.

వీరిలో ఎక్కువ ప్రతిభావంతులు జిన్నా ఆజాదు గారలు. ఇద్దరూ గంభీరులు. రాజనీతిపరులు కుశాగ్రబుద్ధులు,

నిపుణనాయకులు, ముస్లిం మతాభిమానులు. కానియీయిద్దరి స్వరూపస్వభావములలో భేదములే అధికమగుట విచిత్రము. ఆజాదుగారికి తగిన దేహపుష్టి, గంభీరముఖం, సౌమ్య నేత్రాలుగల్గి, సాత్వికతత్వముల్కుచు, స్నేహప్రేమపాత్రుడుగ నుండును; జిన్నాగారు సన్నగ, పల్చగ, తీవ్రభావంగల్గి, తీక్ష్ణ నేత్రుడై, రాజసుడై, భయగౌరవ పాత్రుడుగనుండును.

ఆజాదుజీవితము బాల్యమునుండి యొకేరీతిగ గడచినది. ఆయన మొదటినుండి మహాయోధుడు, 14 ఏండ్లవయస్సు నుండి యిప్పటివరకు లోకక్షేమపరమైనస్వతంత్రభావాలుకల్గి, తోటి సంకుచితభావులతో నొకవైపున, బలీయులగు బ్రిటిషు వారితో ఉద్యోగివర్గంతో ఒకవైపునను,అధమం 45 ఏండ్లుఅవి చ్ఛిన్నంగా స్వాతంత్ర్యయుద్ధం సాగించినాడు. ఇప్పటికిని. యే యూరపియనును ఆయన లక్ష్యపెట్టడు. ఆయన ప్రాచ్యసంస్కృతికి మూర్తి. పూర్వప్రసిద్ధమగు మాన్య ముస్లివంశీయుడు;

జిన్నాగారు పార్సీసంబంధి, మరియు, ఇటీవలహిందూ కుటుంబం నుండి ముస్లింమతముకు మారినవారిసంతతి. మాతృ భాష గుజరాతి,కౌమారయౌవనమధ్య దశయంతయుఆంగ్లంతో గడచినది. ఇంగ్లండులోబారిష్టరుఅయి, కోర్టులలోవకీలువృత్తి లోధనమార్జించుచు, పాశ్చాత్యవేషభాషలందు మోజుగల్గియుం డును. జడ్జీలనొప్పించి పార్టీలకేసుల గెల్పించుట పరమా శయంగాపెట్టుకొని, నబాబులుమున్నగు శ్రీమంతుల సలహా

దారుగ వారికి తనకు లాభమార్గం చూచుకొనుచు, పాశ్చిక త్వముకలవడి, ధనాఢ్యతతోబాటు, సాంఘికప్రాముఖ్యంసంపాదించుకొన్నారు. హైదరాబాదు, భోపాలు ఇత్యాదుల నరేశు లాయనకు పరమాప్తులయిరి. ఆయన ముస్లిములలో గూడ సామాన్యజనులతో గ్రామాలలో కలసిమెలసి వారికష్ట సుఖములనుభవింపలేదు. మరియు ఆయనయెప్పుడును నిజమైన ఆధ్యాత్మిక వాతావరణంలో మిళితుడు కాలేదు.

ఆజాదుగారో, వేషభాషలలో తత్వంలోగూడ ప్రాచ్యుడని వెంటనే తెలియును. ఆయనకు దవ్యాపేక్ష పదవీవాంఛయు లేవు. జిన్నాగారి దేహము, మహాభవనము, మిల్లుబట్టలతో విదేశవస్తువులతో నుండును. ఆజాదు శుద్ధ ఖాదీధారి. ఆయన గృహమును స్వదేశవస్తువు లలంకరించును; లాయరుయుక్తులను జిన్నాగారు రాజకీయాలలోబెట్టి తన పక్షపు ప్రాముఖ్యమును లాభమును సాధించును. ఆజాదుగారు ప్రజా క్షేమమునే సాధింపబూనును; అందుకు న్యాయసత్యధార్మిక మార్గములే అవలంబించును.

జిన్నాగారు నొకప్పుడు జాతీయవాదియే;ఇందుకు 1914 సం॥లో గాంధిగారీ దేశముకు మరలివచ్చినప్పుడాయనకఖండ స్వాగతమిట, తాను, 1919 వరకు కాంగ్రెసుసమావేశములలో పాల్గొనుటయు, ఆయనపేరబొంబాయి పురమందిరము 'జిన్నా హాలు' అనబడుటయు నిదర్శనము; 1920 నుండి క్రమంగా

సాంఘికపక్షీయుడై, తరీత్యా పేరు ఆధిక్యము సంపాదించెను. ఆజాదు పొడుగునను అకుంఠిత జాతీయవాదియై అచంచలుడై యున్నాడు; గొప్ప ధార్మికవంశంలో జనించి; బాల్యంనుండి మతనిష్ఠతో నుండుచునే దీనోద్ధరణకు ప్రజాస్వాతంత్ర్యమునకు దీక్షవహించెను. శ్రీ జిన్నానలె కాక, ఆయన సాంఘిక ద్వేషం పోగొట్టి, జాతీయవాదిగనే, ప్రజాసేవకు తన యావచ్ఛక్తుల వినియోగించినారు. జిన్నాగా రధికారవాంఛ లేనట్లుచెప్పినను గూఢయుక్తియుతుడై ఆయన ఔరంగజేబు ననుసరించును జాతీయతనుండి క్రమంగా మితవాదియై, పిమ్మట సాంఘికవాదియైనాడు. అ॥ భా॥ ముస్లింలీగు కాయనయే చాలయేండ్లనుండి అవిచ్ఛిన్నపు అధ్యక్షుడు; ఇదిగాక దేశస్వాతంత్ర్య మేర్పడగనే పాకిస్తాను గవర్నరు జనరలు అక్కడి రాజ్యాంగపరిషత్తు కధ్యక్షుడునై యింకను వివిధాధికారాలు సంపాదించెను. తక్కిన లీగుప్రముఖులు ఆయనచే నియుక్తులై పైకివచ్చినవారే: ఆజాదు అట్లుగాక అక్బరు ఉదారతననుసరించును; కుల్ హింద్ ఇస్లాం పదవినిగూడ బుద్ధిపూర్వకంగా వదలెను. ముస్లింలీగులో కొంతకాలం సభ్యుడై, దాని లక్ష్యమును బ్రిటిషు రాజభక్తి నుండి యుక్తస్వరాజ్యమునకు (1913 సం॥లో) మార్పించెను; దానికి కాంగ్రెసునకు సఖ్యంకలిగింప జూచెను; ఆ లీగు కేవలం దాంఘికతత్వమునకు మారినమీదట దాని నాయన వదిలెను.

జిన్నాగారు మహాభోగి; ఆయన ఐశ్వర్యమందోలలాడు చుండును. గాంధి ఆజాదు యిత్యాదుల త్యాగదీక్షాశక్తులవల్ల స్వాతంత్ర్యము లభించెను. దానినుండి ఫలమును జిన్నాగారు గుంజుకొన్నారు. ఆజాదు బాల్యమునుండియు బ్రిటిషు పాలకులతో (అహింసాయుద్ధంతోనే) హోరాహోరిగ పోరి, ఖాన్ సోదరులు, అసఫాలీ, ఉలేమాసంఘం షెర్వానీ, హుమాయూన్ కబీర్, డా॥ సయ్యదు మహమ్మదు; రఫీఅహమ్మద్ ఖిద్వైవంటి ముస్లిముల నెందరినో గాఢ జాతీయవాదులుగ జేసి, గాంధియుగమునకు ముందునుండియు, జాతీయ యుద్ధములో పాల్గొని, అష్టకష్టములకు లోనయ్యెను. జిన్నాగారి దూషణల కాయన మౌనమే వహించెను; జిన్నాగారు తాను ముస్లింమతరక్షకుడనన్నను, వేషభాషలలో ఆంగ్లధోరణినేఅనుసరించెను. ఆజాదుశుద్ధముస్లింస్వరూపుడు.అరబ్బీ పారసీ ఉర్దూలలో విద్వాంసుడై కురానుకు భాష్యకారుడుగ, ముస్లిం రాజ్యాలన్నిటిలో ఖ్యాతిగాంచినాడు. ఉర్దూలో 14 యేండ్లకే గొప్ప "శాయర్" అయి, ఉర్దూలో గొప్ప జాతీయ సాహిత్యం నిర్మించెను. ఆజాదు స్వభాషాప్రేమ అపారము. ఆయన ఉర్దూ రచనలేగాక వాక్పటిమ, చారిత్ర సాహిత్యములనుండి ఉదాహరణలు, హేతువాదములు, అద్భుతమై, శ్రోతలను ముగ్ధులుగ జేయును. ఆజాదు సౌమ్యుడైనను ఆకర్షకుడు; ఆయనతో కొంతసంభాషించగనే ఆయనయందు గౌరవము కలుగును. లీగు

కాంగ్రెసులకు మైత్రి గలిగించుటకును జిన్నాగారితో మాట్లా డుటకు నెన్నిమారులో ఆజాదు ప్రయత్నించెను. కాని జిన్నాగారు రెండుచేతలనో జంకి ఆయనతో కలియుటయే లేదు.

ఆజాదు ధార్మికత చాల గాఢమయినది. ఆయన పరమ భక్తుడు; అరబ్బీ, పారసీ, ఉర్దూల శాస్త్రవిజ్ఞానం సాహిత్యాల గ్రోలినమీదట హిందీ సంస్కృత బంగాళీలలో హిందూమత గ్రంథములను సాహిత్యమును గూడ జదివి, ఆపండితులతో స్నేహభావంతో చర్చించుచు జ్ఞానంసంపాదించి, హిందూమతా దులపైనను ఆదరం కలిగియున్నాడు.

భారతరాజ్యవుముస్లింసాయంతో నే పాకిస్తానను సంపా దించితద్వారా యిక్కడిముస్లిములందరికి మహోపకారంకలిగిం చుదునని జాతిద్వయసిద్ధాంతమను లేపి జయమొందినక్వాదే ఆజం జిన్నాగారు ఢిల్లీ వెళ్ళి పాకిస్తాను సింహాసన మధిష్టించిన మీదట మరల భారతరాజ్యంవైపు, ఇక్కడిముస్లిములవైపును, దృష్టి మరల్పలేదు. పాకిస్తాను నిర్మాణంవల్ల హిందూ ముస్లి ములమధ్య ద్వేషమే హెచ్చి, ఇక్కడి ముస్లిములు కష్టాలపా లగుదురని జనాబ్ జిన్నావంటి మహామేధావికి తెలియదను కొందుమా? "పాకిస్తాను ఫక్తు ముస్లిం రాజ్యమే, ముస్లింజాతి వేరు, హిందూజాతివేరు" అని ఖండితంగా నిర్దేశించి, పైగా ఆయన ఇది హిందూస్థానం" అని యేబత్తివచించెను. అందువల్లా ఈ హిందూరాజ్యంలో ముస్లిములు విదేశీయులు అనుభావమే

ర్పడి హిందూమహాసభ వాదముకు బలముకల్గినది. తానిట్లు చెప్పిన జాతిద్వయసిద్ధాంతపు దయ్యమే యిప్పుడు ప్రజలందరికి బాధకరమయి, దీనిని నణచు గాంధిమహాత్ముని ప్రతీకారహత్యకు దారితీసినది. ఆజాదు ఈక్లిష్టపరిస్థితిలో ఢిల్లీలో హాహాకారం చేయు ముస్లింమధ్యనేయుండిసాంఘికశాంతికై ప్రాణమునొడ్డు గాంధిమహాత్మునికితోడై, ఆయనఅంత్యోపవాసమందు (1948 జనవరి 12-18) ను అయనసహచరుడై, గాంధిగారి ఘోరమరణమున కపార దుఃఖితుడై, నెహ్రూపటేలులతో సహజాతీయ సేవలో పాల్గొని, హిందూముస్లిముసఖ్యముకు జీవితమర్పించుచున్నాడు. జిన్నాగారు కరాచీలో యిటీవలచేసిన లీగుసమావేశంలోను హిందూస్థానముస్లిముల కేదారియు చూపలేదు.

ఆజాదు ముస్లిము లందరిని సమీకరించుచున్నాడు. భారతప్రభుత్వమంత్రిగ, కాంగ్రెసునాయకుడుగ, జాతీయముస్లిముల కగ్రణిగ, తనయావచ్ఛక్తితో హిందూముస్లిం సఖ్యం హెచ్చించి, ముస్లింసంఘముకు భారతజాతి మానవత్వముకు కూడ విశేషసేవ జేయుచున్నాడు. దీనిగుర్తించి, భారతీయ ముస్లింప్రముఖులుకొందరు లీగర్లుసహా లక్నోనగరంలో ఆయన అధ్యక్షతను ఇటీవల 1948 ఫిబ్రవరిలో సమావేశమయి తమ సమస్యలన్నిటిని పూర్తిగచర్చించి, ఆమహాసభలో ఏకకంఠంగా ఆయన యేతమనాయకుడని సంపూర్ణవిశ్వాసం ప్రకటించినారు. ఆయన ఇటీవలనే సంయుక్తరాష్ట్రంనుండి పోటీలేకుండ

రాజ్యాంగపరిషత్తు సభ్యునిగ ఎన్నుకోబడెను. ఇకముందు ఆయనకోరినట్లు భారతరాజ్యాంగంలో సమిష్టి నియోజకవర్గములే ఉండును; కనుక హిందూముస్లిముల మైత్రిబలపడును. భారతరాజ్యము హిందూరాజ్యాం కాదు. అది మతపక్షరహితము అని స్థిరపడితేనే, నెహ్రూప్రముఖులన్నట్లు గాంధిమహాత్ముని ఆత్మార్పణ ఫలించును. అప్పుడే ముస్లిం ప్రాబల్యంగల కాశ్మీరమును భారతరాజ్యంలోనే చేర స్థిరంగా నిశ్చయింతురు.

---

## 27 జాతీయ సేవ

1908 సం॥ నుండియు మౌలానా ఆజాదు జాతీయరంగంలో కృషిచేయుచు, 1912 నుండి ప్రముఖపాత్రవహించి, విలాయతీ సర్కారుతో డీకొనవచ్చెను; అయితే తనకృషి మాతృభాష ఉర్దూద్వారానే ఉత్తర హిందూస్థానంలో సాగించెను. పిమ్మట 1920 నుండి ఆయన గాంధిగారి అసహాకారోద్యమముకు పూరా సహాయమిచ్చి, దానినిఖిలాఫత్తు ఉద్యమంతో మేళవించి జైలుయాత్ర సాగించుచు, యువకులలో ముఖ్యంగా ముస్లిములలో జాతీయోత్సాహం కల్గించినారు. తన 35 వ యేటనే (1923 సెప్టెంబరులో) ఢిల్లీలో అ॥ భా. కాంగ్రెసుసభ కధ్యక్షుడై, అప్పటినుండి మనదేశపు ముఖ్యనాయకులలో నొకరుగ ప్రజాసేవ చేయుచున్నారు.

1928 లో సాంఘికైక్య మేర్పర్చుచేగాక, 1924 లో హిందూముస్లిం మైత్రీనిమిత్తం గాంధిగా రుపవసించినప్పుడు, ఆయన చాలశ్రమపడెను. అప్పటినుండి ప్రతిముఖ్య తరుణంలో ఆయన నిర్మాణ కార్యక్రమపు ముఖ్యాంశాలన్నిటిని సాగించుటకు మహాత్మునికెంతో సహాయపడుచు వచ్చినారు. ప్రఖర ధార్మికులైనను జాతీయ దృక్పథంనుండి అణుమాత్రమును చలింపకుండుటలో హిందువులలో గాంధిమహాత్ముడును, ముస్లిములలో ఆజాదును ఆదర్శవర్తనులైనారు.

ఆయన స్వదేశీ ప్రచారముకు, జనుల సంస్కృతి సమన్వయముకును చాల కృషిచేసినారు. బీదల కష్టముల ఆయన మరువడనుట కొకయుదాహరణ చాలును. 1938 సం॥ కాంగ్రెసు ప్రభుత్వ సమయమందు ఇక్కడివలె బిహారులోను జమీందార్లకు రయితులకు తీవ్రసంఘర్ష మేర్పడినది. అక్కడి రయితుల బాధలు వర్ణనాతీతముగ నుండెను. అక్కడి ప్రధాన మంత్రి శ్రీకృష్ణసింహ స్వయంగా జమీందారు. అప్పు డాజాదుగారు ఆరాష్ట్రంలో స్వయంగా గ్రామలలో తిరిగి రైతులబాధలు మాన్పి, వారి కార్థిక క్షేమంకల్గించు ప్రణాళికను తయారుచేసి, దానిని శ్రీకృష్ణసింహగారిచే నొప్పించి శాసనంగాచేయించి, అమలుకు తెప్పించెను. ఈరీతిగ (మన రాష్ట్రంలోవలె చర్చతో నిల్చిపోక) బిహారులో మొదటి కాంగ్రెసు ప్రభుత్వపు కాలమందే ఆజాదు దీక్షాయుక్తులవల్ల,

జమీన్ రయితులకు మహోపకారము జరిగినది. ఇట్లే, ఆయా సమస్యలలో కొంతమైనను వెంటనే బీదప్రజల కష్టముల బోగొట్టుట కాదయూఖువు కంకణం కట్టుకొనెను. ఇటీవల, 1947 ఆగస్టునుండి ఢిల్లీలోయేర్పడిన విప్లవపరిస్థితిలో హిందూముస్లిం సంఖ్యతను మరల స్థాపించుటకాయన ఉభయులలో చాల ప్రచారంచేసి, గాంధిమహాత్ముని కపారసహాయంచేసెను. 1947 ఆసియామహాసభలోను ఐక్యకృషిచేసెను.

1948 సం॥ జనవరి 12 నుండి 18 వ తేదీవరకు గాంధి మహాత్ముడు సాగించిన మహోపవాసంలో ఆజాదు గాంధిగారి శయ్యప్రక్కనుండి కొన్ని షరతులాయనవల్ల తేల్చెను; అంతట ఆషరతులన్నిటిని హిందూముస్లిం నాయకులందరు వంగీకరింపతోడ్పడి, గాంధిగారిఉపవాసమెట్లో మాన్పించెను. కాని, ఈలోగా దైవమన్యధాతలచెను; గాంధిమహాత్ముని ఘోరహత్యకాయన నిర్విణ్ణుడాయెను; సోదరునివలె ఆయన ఉత్తరక్రియులలో పాల్గొనెను. అప్పటినుండి గాంధిగారాత్మార్పణ జేసిన జీవితాశయమగు సాంఘికమైత్రికాయన ద్విగుణోత్సాహంతో నిప్పుడు కృషిచేయుచున్నాడు. పాకిస్తానునుండి వచ్చిన హిందూసిక్కు-శరణార్థులనోదార్చి, వారికష్టము లిఃడి ముస్లిములకుబోధించి, ఉభయకక్షులకు సామరస్యం చేయుచున్నాడు. హిందూముస్లిములు భారతరాజ్యంలో సాంఘికతత్వాం వదలి జాతీయప్రవృత్తిలోనుంటే, పంజాబు ఢిల్లీమున్నగు ప్రాంతాలలో మన

కేంద్రపాలన సుకరంగా జరిగి, దేశమంతట పూర్వపుజాతీయ తత్వమున్వృద్ధియగును. అందువల్ల కాశ్మీరీలకును తాము భారత రాజ్యంలోనే చేరుట క్షేమకరమని నిర్ణయమేర్పడి, కాశ్మీరీల వోట్లు ('ప్లెబిసైటు'సమయంలో) మనభారతరాజ్యంలోనే స్థిరంగా చేరునట్లువచ్చును. మరియు,క్రమంగా ఈసౌహార్ద్రపు ప్రభావము పాకిస్తానులోను ప్రజాసామాన్యంలో వ్యాపించి, కొలది కాలంలోనే ఈరెండు రాజ్యాలలో మరల సంయోగమేర్పడవచ్చు. మతము వ్యక్తిగతం; రాజకీయము సార్వజనికం.

హిందూముస్లిం మైత్రి గాఢమయితే, హిందువులలోను సవర్ణహరిజనుల మన్యభేదాలును తొలగును ఔదార్యమేర్పడును. వీటిలో పరస్పరసంబంధమున్నది. కనుక, ఈవిభేదాల తొలగించుటే ఆ మనపరమాశయము.

## 28 ధార్మిక సేవ.

ఆజాదుగారు మెక్కాలో పుట్టి, అల్ అజహారులో స్నాతకుడై, కలకత్తా ఆనువంశికపు ఇమాంఅయి, ఖురానుకు భాష్యకారుడై ముస్లింజగత్తు కాధ్యాత్మిక సందేహాలుతీర్చుట కధికారియైనారు. ఆయన ప్రతిరోజును సకాలంలో దైవప్రార్థన చేయుచు, ధార్మికగ్రంథములందు కృషిచేసి, స్వయంగా చాల ప్రామాణికమగు మతగ్రంథముల రచించెను. ముస్లిమువారి

ర్వసంప్రదాయముగూర్చి క్లిష్టసమస్యలనుగూడ ఆయన అవలీలగ పరిష్కరించును.

అంతటితో చాలించక ఆయన హిందూ బౌద్ధ క్రైస్తవ మతాల ప్రమాణ గ్రంథాలనుగూడ స్వయంగా అభ్యసించి అందలి సారమును గ్రహించినను, ఇట్లు విశేషాభ్యాసంచేసి వాట్లెక్కడను తెలుపడు. నిండుకుండ తొణకదుగదా !

లోకంలో ధర్మము లెన్నియున్నను నిజమైన ధార్మికత ఒకటే. అన్నిమతములలో ఆస్తిక్యము, భక్తి, దయాసత్య శౌచపరత, విశ్వప్రేమ, సదాచార నిష్ఠయు ముఖ్యలక్షణము లని ఆయన యువకదశలో గ్రహించి, సరసుడై, సర్వమతసము డైనాడు. కనుక, గోవధ, మసీదులయెదుట వాద్యములు ఇట్టి హిందూముస్లిం కలహకారణాలు నిజంగా మతసంబంధికములు కావని తెల్పెను. బక్రీదులోగూడ మేకవంటిదేదో శుచియగు జంతువును యాగం ఇమ్మనియే ముస్లింశాస్త్రములు చెప్పినవి. ప్రార్థన, ఉపవాసం, మద్యనిషేధం, చౌర్య జారత్వాది నిరసన, విజ్ఞానపరత, సమత్వబుద్ధి, ఇట్టివి హిందూముస్లిం మతముల రెంటిలోను విహితములే.

హిందూముస్లిం మతముల రెంటికిని చాలవ్యత్యాసము విరోధమునున్నవనుట వట్టిభ్రమయని ఆయన నిరూపించెను. మహమ్మదు ఆయనశిష్యులు ఖడ్గంతోనే ముస్లింమతంవ్యాపింప చేసిరనుటయు తప్పే. 'ఇస్లాం' అంటే 'శాంతి'అని అర్థము-

హిందూముస్లింమతాలు రెంటికీ చాల సామీప్యమున్నది. కనుక ఉభయమతస్తులు సోదరులుగ మెలగుటకు మతప్రతి బంధమేమున్నదూ లేదు. ఒక్కొక్క ప్రవక్త ఆయాదేశపు స్థితిని బట్టి ఒక్కొక ధర్మాచరణకు ప్రాముఖ్యమిచ్చుట సహజము. అది వ్యత్యాస సూచకంకాదు. ముస్లిములనుండి హిందువులు వీరినుండివారును చేర్చుకోదగిన ధార్మికవిశేషాలుకలవు హిందువులలో తాత్త్వికచర్చలకు ప్రాముఖ్యముంటే, ముస్లిములలో ప్రార్థనకెక్కువ ప్రాముఖ్యము. హిందువులలో యోగాభ్యాసముకు వ్యక్తిసాధనను ఆదరముంటే ముస్లిములకు సమిష్టి ప్రార్థన ప్రీతికరము. హిందువులు రామకృష్ణశంకరాది బహురూపములతో దేవునికీర్తిస్తే ముస్లిములు అల్లాఅని రూపరహితుడగు ఏకేశ్వరు నారాధింతురు. ఎవ్వరైనను దేవుడొకడే గదా! 'ఈశ్వరఅల్లా తేరేనామ్'. హిందువులలో వర్ణముల కులశాఖలు భిన్నాచారాలు అవతారపూజలు, తార్కిక చర్చలు వైచిత్రికిచలనముకు కారణమైనవి. కాని వాటివల్ల హిందూసంఘంలో విభేదములు నేర్పడినవి. ముస్లిములు ఏకేశ్వరభావనదీక్షవల్ల అవతారముల నొప్పుకోరు. ప్రవక్తలంటేఅభ్యంతరంలేదు ముస్లిములలోసాంఘికాస్పృశ్యతలేదు. ఇస్లాంలో సాంఘికంగా అందరూ సమానులే; సర్వసోదరభావము కెక్కువ ప్రాముఖ్యమున్నది. కాని, హిందూముస్లిముల చిరకాల సంపర్కంవల్ల కొన్ని హిందూఆచారాలు,

ముస్లిములఆచారాలు పరస్పరం వ్యాపించుట సహజమే. ఇటీవల ముస్లిములలోను చాల శాఖలేర్పడినవి. కనుక, ఈ రెండు సంఘాలలో దురాచారములు తొలగుట శుభయములు తోడ్పడవలసినదే. నీతిధర్మము రెంటి లోనుఒకరీతివే.

ముస్లిముల ధార్మికసమస్యలగూర్చి నిర్ణయించ దగిన వారు 'ఉలేమా' లను మతవిద్వాంసులు. వారి అఖిలభారత సంస్థ 'జమయత్-ఉల్-ఉలేమాహింద్'. ఈ ధార్మికసమితి వారు ముస్లిం సంస్కృతి మతాచారములు రక్షించి పెంపొందించుటకు సమావేశాలు చేసి చర్చింతురు. ధార్మికసమస్యలలో ఈజిప్టు తుర్కీవంటి విదేశముస్లిం ప్రముఖులవల్లను తత్వనిర్ణాయకుడని ఆమోదింపబడి ఇమాముగనుండిన ఆజాదు గారి ధార్మికజాతీయభావనలను ఈ జమయతువారును మంజూరుచేసి ఆప్రకారం గత 27 సం॥లనుండి ముస్లిములలో ఉదారజాతీయప్రవృత్తికి తోడ్పడినారు. మౌలానా ఆజాదు గారు ఈసంస్థకు మార్గదర్శకులు. 1948 సం॥రం ఫిబ్రివరిలో లక్నోలో జరిగిన సమావేశంలో వీరును పాల్గొన్నారు. 18-3-1948 తేదీని ఈ జమయతుల్ ఉలేమావారి మహాసభ ఢిల్లీలో జరిగినది. అందులో ఆజాదుగారు ముస్లిములకు భారతజాతీయతకు క్షేమకరమగు పద్ధతి సూచించినారు. అప్రకారం ఒక ప్రత్యేకమతసంస్థ లేవియు విడిరాజకీయకార్యక్రమం పెట్టుకొనుట ముస్లిములకు హానికరమనీ, కనుక ఇక

జమయతుల్ ఉలేమావారును ప్రత్యేక రాజకీయసంబంధం మాని, ముస్లిముల ధార్మికసాంఘికసంస్కృతివృద్ధినిమిత్తమే దీక్షతో కృషిచేయవలెనని (మౌలానా అహమ్మద్ మదానీ గారి అధ్యక్షతను) తీర్మానాలు చేసినారు.

---

# రాజకీయ దృక్పథం.

ఆజాదు బాల్యమునుండి స్వాతంత్ర్యయోధుడై, భారతీయుల స్వరాజ్యయుద్ధంలో పూర్తిగపాల్గొని, ఆజీవితాశయము ఫలించినదని తృప్తిపొందెను. కాని, ఈ 8 ఏండ్లనుండి జాతిద్వయ సిద్ధాంతముబట్టి పాకిస్తాను సాధించుటకని జరిగిన సాంఘిక ద్వేషప్రచారమునకు, పాకిస్తానుఏర్పాటునకుఆయనయెంతయు దుఃఖించుటసహజము.

ముస్లిం ఆధిక్యపు ప్రాంతాలకు రాష్ట్రీయ స్వాతంత్ర్యముండుటమంచిదే. కాని, మతసిద్ధాంతప్రకారమే రాజ్యం (theocratic state) సాగించుట అనర్థకము. ఈజిప్టు, టర్కీ, ఇరాను, మున్నగు ముస్లింరాజ్యాలలోను అట్లులేదు. ఏరాజ్యంలోను పాలకవర్గము మతపక్షపాతం వహించుట హానికరమని, భారతచరిత్ర, యూరపు ముస్లిములమధ్య యుగయుద్ధాలు, యూరపులో కాతలిక ప్రొటస్టెంటుయుద్ధాలును తెల్పుచున్నవి. మరియు ఈవిజ్ఞానయుగంలో శ్వేత

జాతులవారు ముస్లింరాజ్యాలను, భారతజాతినిగూడ (రాజకీయంగా తప్పితే) ఆర్థికంగానైన తమవశంలో నుంచుకొన విశ్వప్రియత్నం చేయుచున్నారు. మనపడమట ఈజిప్టు మొదలు ఆఫ్గనిస్తానువరకును తూర్పున ఇండోనీషియా వగైరాలును ముస్లింరాజ్యాలు; ఇవి తమస్వాతంత్ర్యమును శ్వేతజాతుల ధాటి నుండి కాపాడుకొన నెంతో శ్రమపడుచు, అందుకు భారత రాజ్యపు సహాయ మపేక్షించుచున్నవి భారతప్రధానియు ఈ ముస్లింరాజ్యాల స్వాతంత్ర్యరక్షణకు సానుభూతి చూపుచున్నాడు. మనభారతరాజ్యము ఆసియాజాతుల నాయకత్వం వహించి వాటి(ముఖ్యంగా ముస్లింరాజ్యాల) ఘనతను నిల్పుటకెంతయు తగియున్నది. అయితే విభాగంవల పాకిస్తాను హిందుస్తానుగూడ దుర్బలమయినవి. పాకిస్తాను ముస్లింరాజ్యమన్నందున, భౌతికంగానే గాక నైతికంగా చాలహాని కల్గినది. అక్కడి జననాశంతోబాటు వ్యాపారాదులు చెడినవి. పాకిస్తాను ఇతరసహాయం లేక వృద్ధికాలేదు;ఆంగ్లఅమెరికనులు గద్దలవలె కనిపెట్టుకొని, ఆర్థికంగాను (సిమ్మెట రాజకీయంగాను) తమప్రాభవము నక్కడ స్థాపింపజూతురు. కాశ్మీర హైదరాబాదు సమస్యలును పాకిస్తానుసిద్ధాంత ప్రచారంవల్ల క్లిష్టస్థితిలోబడినవి. 'ఇప్పటికిని భారతరాజ్యంలో 4 కోట్ల ముస్లిములున్నారు. ఇది హిందూరాజ్య మనుభావము స్థిరపడితే, ఈ 4 కోట్లముస్లిములు విజాతీయులనిపించుకొని, బాధపొందుదురు. కనుక వారిక్షేమంనిమిత్తం భారతరాజ్యక్షేమం నిమిత్తం

ప్రపంచమంతటికి క్షేమం నిమిత్తంకూడ, పాకిస్తాను హిం
స్తానులు సమన్వయపడి, జరిగినపొరబాటు దిద్దుకొని మరల
ష్టియగు ఒకే కేంద్రరాజ్య మేర్పర్చుకోదగును; అప్పుడు
ల్లు ముస్లింజనసంఖ్యగల అఖండహిందూస్తాను, తాను
మై, ఆసియారాజ్యాలకును నాయకమణి కాగలదు. శ్వేత
రాజ్యాలప్పుడు మననుఆసియాలోనిముస్లింరాజ్యాలనుఅణ
చు లేవు. మనదేశీయులందరు నిజమైన స్వాతంత్ర్యసుఖా
భవించగలరు' అని ఆజాదుగారి భావన. 1948 మార్చి
4 తేదీలందాయననిర్మాణకార్యసభలో మంచిసలహాలిచ్చిరి.
మ్మదు అరేబియాలో వ్యాపించియుండినమూఢమరాచార
ను మాన్పి అప్పటి అజ్ఞానులలో పరిశుద్ధాస్తిక మతమును
ంపజేయుటకు పూర్వపు ప్రవక్తల బోధల సందేశమును
లోకానుభవమును ఉపయోగించి ధర్మబోధ సర్వాంగా
ంటలో మూర్తిపూజానిషేధం, రోజా అనుసార్లు
న, ప్రార్థనవేళలందు రోజుకొకసారియైన మసీదులోకలసి
ి పరస్పరం భ్రాతృభావమును చూపుట, అప్పుడు పరిశుద్ధం
ళ్బంగా ఉంచుట, త్రాగుడుమానుట, దరిద్యదురాశలేకుండు
చిహ్నంగా వడ్డీమానుట, పురుషులతోబాటు స్త్రీలకు
హక్కులనిచ్చుట, ఏప్రవక్తనుగాని (తననుకూడ) ఈశ్వరు
ంచక ఏకేశ్వరునందే అనన్యభక్తితో నుండుట, ఇట్టి
కరమగు సంప్రదాయము లేర్పర్చెను. అట్టి వాటిని హిం
తస్థులునాదరింపవలె, అట్టివి హిందూమతంలోను కలవు.
మత్తులలోని వైదిక పరిశుద్ధమతమట్టిదే; దానిని ప్రచారం

చేయుటకు బుద్ధుడు, రామానందుడు, రామమోహనుడు, దయానందుడు మున్నగు హిందూసంస్కర్తలు తమజీవిత మర్పించి సంస్కర్తలయినారు. ముస్లిమతంలోను హిందూ ధర్మపు వేదాంతపరిజ్ఞానం భూతదయ, ప్రేమతత్వం వగైరా లకు ప్రాముఖ్యమిచ్చి సూఫీలు ఇత్యాదులు శోభగల్గించినారు. అక్బరు,దారా, నానకు, మున్నగు మహాపురుషులు కొందరీ రెండుమతాలకు వీటిఆచారాలకు పరస్పరం సమన్వయం కల్గించి చూచిరి. అక్బరుకృషి కొంతఫలించినది. పిమ్మట జహాంగీరు, షాజహానులకు అంతప్రజ్ఞలేకపోయెను. పిమ్మట అగ్రజుడు ఉదార ధార్మికుడునగు దారాహతుడై, తమ్ముడు ఔరంగజేబు ద్వేషద్రోహ మిత్రభేదాలతో సంపాదించిన పాదుషా అధికారమునాయవగుణములతోనే సాగించుట చే, దేశంలో కలహాలు యుద్ధాలు ద్వేషాలుపెరిగి, పిమ్మట మొగలుసామ్రాజ్యము ఛిన్నభిన్నమై తరువాత భారతజాతి తన ఘనతనన్నివిధముల గోల్పోయి పతితమై పరాధీనమైనది, ఇట్లుఆజాదుగారు కౌమారమందే కనిపెట్టి, మరల యీరెండు మతాలవారిలో అసలుపరిశుద్ధి వ్యాపించి, సోదరభావమేర్పడి తేనే, అన్నివిధముల మరల భారతజాతి పూర్వౌన్నత్యముకు రాగలదనియు గ్రహించెను. ఈధార్మిక సమన్వయంతో సాంఘికమైత్రి [illegible] రాజకీయంగాను భారతజాతి ఐక్యంతో వృద్ధియగును.

ITY OF HY

---

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

T
Cl. No. 92 Acc. No. 29260
Sh25M

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

**UNIVERSITY OF HYDERABAD, LIBRARY**

T Acc. No. 29260

Call No. 92 Sh 25M

Author శ్రీశైలం. కా

Title మౌలానా ఆజాద్ చరిత్రము

**UNIVERSITY OF HYDERABAD**

**LIBRARY**

**HYDERABAD (A. P.)**

1. Books / Journals should be returned on the due date.
2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**